# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,154 | పేజీలు -12 | గురువారం - 02 - ఏప్రిల్ - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జిలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు.. నిర్దోషిగా తేల్చడాన్ని సవాలు చేసిన ఈడీ

### కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ

- నిర్దోషిగా ప్రకటించడాన్ని సవాలు చేస్తూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) హైకోర్టును ఆశ్రయించింది
- ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం కేజ్రీవాల్‌కు నోటీసులు జారీ
- జస్టిస్ స్వర్ణకాంత శర్మ నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ



ఢిల్లీ: ఢిల్లీ ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ఈడీ జారీ చేసిన సమన్లకు ఆయన మిగతా..2లో



## హైదరాబాద్‌లో 'హైడ్రా' కొరడా..

- రూ.100 కోట్ల ప్రభుత్వ భూమికి విముక్తి
- భారీ భద్రత నడుమ ఈ కూల్చివేత ప్రక్రియను పూర్తిచేశారు
- హుడా (హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) ఆమోదించిన 188 ఎకరాల లేఅవుట్‌లో 6,500 చదరపు గజాల స్థలాన్ని ఆటస్థలం కోసం
- ఐదు జీ+3 భవనాలతో పాటు మరో రెండు చిన్న నిర్మాణాలను కూడా హైడ్రా బృందాలు నేలమట్టం చేశాయి
- చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములను కాపాడేందుకు 2024లో తెలంగాణ ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు

# ప్రధాని మోదీ, కేరళ సీఎం విజయన్‌కు తేడా ఏమీ లేదు

### బీజేపీ ఓటు బ్యాంకు విజయన్‌కు బదిలీ అయ్యేలా మోదీ ప్రయత్నిస్తున్నారు

- ★ కేరళలో ప్రచారంలో రేవంత్ రెడ్డి
- ★ కేరళ ప్రజలు చాలా తెలివైనవారని, విద్యావంతులను, మతతత్వ శక్తులను అస్సలు అనుమతించరు
- ★ బీజేపీ లాంటి పార్టీలు అధికారంలోకి రాకుండా కేరళ ప్రజలు లక్ష్మణ రేఖ గీశారు
- ★ కేరళకు భవిష్యత్తు లేకుండా చేయాలని మోదీ, పినరయి విజయన్ చూస్తున్నారు
- ★ కేరళలో పినరయి విజయన్ సమయం అయిపోయిందని, యూడీఎఫ్ సమయం వచ్చింది
- ★ ఎన్నికల తర్వాత ఇక్కడ పాలించేది కాంగ్రెస్ పార్టీయేనని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది తమ పార్టీయే



హైదరాబాద్: కేరళలో బీజేపీ ఓటు బ్యాంకు సీఎం పినరయి విజయన్‌కు బదిలీ అయ్యేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన కేరళ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తిరువనంతపురంలోని ఎస్ఎం లాక్ జంక్షన్ నుంచి ముట్టతార వరకు రోడ్ షోలో పాల్గొని ప్రసంగించారు. ప్రధాని మోదీ, కేరళ సీఎం విజయన్‌కు తేడా ఏమీ లేదని ఆయన విమర్శించారు. కేరళ ప్రజలు చాలా తెలివైనవారని, విద్యావంతులను, మిగతా..2లో

## భారత్ మార్కెట్‌పై అమెరికా పెత్తనం చెల్లదు: రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్



భారత్, రష్యా మధ్య చమురు వాణిజ్యం విషయంలో అమెరికా అనవసరంగా ఒత్తిడి తెస్తోంది



## అమరావతి చట్టబద్ధత బిల్లుకు తెలంగాణ బీజేపీ మద్దతు: కిషన్ రెడ్డి

- అమరావతి చట్టబద్ధతపై లోక్ సభలో చర్చ
- సుదీర్ఘ పోరాటం తర్వాత తెలంగాణ ఏర్పడింది
- కేంద్రంలోని కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ సాధించాం
- తెలంగాణ ఉద్యమంలో 1969లో కాంగ్రెస్ పార్టీ 369 మంది ఉద్యమకారులను కాల్చి చంపింది
- జై తెలంగాణ అన్నందుకు విద్యార్థులను కాల్చి చంపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది

హైదరాబాద్: అమరావతి చట్టబద్ధత బిల్లుకు తెలంగాణ బీజేపీ మద్దతు తెలుపుతోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

### అమరావతిపై చంద్రబాబుది డ్రామా..

# ఇదే మా ప్లాన్ బీ

- అమరావతి.. అవినీతి రాజధాని 'ప్లాన్ బి' పేరుతో 'మావిగన్' అనే కొత్త ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు
- మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు నగరాలను కలుపుతూ ఈ రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేయవచ్చు
- అమరావతిలో కేవలం రోడ్లు, కరెంట్, డ్రైనేజీ వంటి కనీస వసతులకే ఎకరానికి రూ.2 కోట్లు ఖర్చవుతుంది
- ఈ లెక్కన 50,000 ఎకరాలకు రూ.1 లక్ష కోట్లు, లక్ష ఎకరాలకు రూ.2 లక్షల కోట్లు అవసరమవుతాయి
- చంద్రబాబు తన గత, ప్రస్తుత పాలనలో కలిపి ఏడేళ్లలో కేవలం రూ.8,000 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు



అమరావతి: అమరావతి రాజధాని నిర్మాణంపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అమరావతిని రూ.2 లక్షల కోట్ల భారీ ఆర్థిక కుంభకోణంగా అభివర్ణించిన మిగతా..2లో

### వచ్చే మూడేళ్లలో మహిళా సంఘాలకు

# రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు

- ఎన్ని సవాళ్లు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి చూపుతుంది
- 290 కోట్ల ప్రయాణాలతో మహిళలు ఆదా చేసుకున్న మొత్తం రూ.10 వేల కోట్లు
- వచ్చే మూడేళ్లలో మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చే దిశగా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది
- ఈ లక్ష్య సాధనలో సంవత్సరానికి రూ.20 వేల కోట్లు ఇచ్చే దిశలో ఇప్పటికే రూ.57 వేల కోట్లను అందజేసినట్లు వెల్లడి



హైదరాబాద్: ప్రజలకిచ్చిన హామీలన్నింటినీ ఎన్ని సవాళ్లు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి చూపుతుందని, దానికి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకమే నిదర్శనమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు మిగతా..2లో

### హత్య బెదిరింపుల మధ్య జనంలోకి

## ఇరాన్ అధ్యక్షుడు.. అమెరికాకు హెచ్చరిక



హత్యాయత్నాల ముప్పు పొంచి ఉన్నప్పటికీ, కనీస భద్రతా ఏర్పాట్లు కూడా లేకుండా వారు జనంలోకి ప్రజల మధ్యకు రావడం ద్వారా వారి నుంచి స్ఫూర్తి పొందడానికి, ఈ ఐక్యతను ఆస్వాదించడానికి వచ్చా

### మేం రాజకీయాలు చేయడం లేదు...

## మేం కోరేది ఒక్కటే: పురందేశ్వరి




- ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతి శాశ్వతంగా నిలవాలి
- అమరావతి అనేది కేవలం రాజధాని కాదని, అదొక విశ్వాసం, త్యాగం, సామాజిక ఒప్పందం
- ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి ఇదొక పరీక్ష
- 29,000 మంది రైతులు స్వచ్ఛందంగా 34,000 ఎకరాల భూమిని ఇచ్చారు
- పధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాల్సిన

# ఒకే ఒక రాజధాని... అమరావతికి ఇక తిరుగులేదు

### అమరావతి ఇక అజేయం.. అజరామరం“

- ★ స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది ఒక కీలక మైలురాయి.
- ★ ఇది ఆంధ్రుల ఆత్మగౌరవానికి, ప్రజల ఆకాంక్షలకు లభించిన గౌరవం
- ★ ఈ చారిత్రాత్మక పరిణామంతో రాజధాని భవిష్యత్తుపై నెలకొన్న సందిగ్ధతకు శాశ్వతంగా తెరపడిందని స్పష్టం
- ★ గత ప్రభుత్వ పాలనలో ఎదురైన చీకట్లు తొలగిపోయాయి



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. మిగతా..2లో



## అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్ సభ ఆమోదం...

- నేడు రాజ్యసభ ముందుకు బిల్లు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ 'ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం సవరణ బిల్లు-2026'ను సభలో ప్రవేశపెట్టారు
- తెలుగుదేశం, బీజేపీ, జనసేన, కాంగ్రెస్ పార్టీలు బిల్లుకు మద్దతు పలకగా, వైసీపీ ఎంపీలు చర్చ మధ్యలో సభ నుంచి వాకౌట్
- ఈ చట్ట సవరణతో రాష్ట్రానికి అమరావతి ఏకైక రాజధానిగా చట్టపరమైన భద్రత
- “అమరావతి రైతుల కన్నీళ్ల మీద ఈ చట్టం నిర్మాణమైంది. ఇది ఆంధ్ర ప్రజల కలల రాజధాని“

## భారతీయ రైల్వే కీలక నిర్ణయం.. టికెట్ రిఫండ్ నిబంధనల్లో మార్పులు



రైలు బయలుదేరడానికి 8 గంటలలోపు కన్ఫర్మ్ టికెట్‌ను రద్దు చేసుకుంటే ప్రయాణికులకు ఎలాంటి రిఫండ్ లభించదు.

# భారత్ మార్కెట్‌పై అమెరికా పెత్తనం చెల్లదు

## రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్

ఢిల్లీ: భారత్, రష్యా మధ్య చమురు వాణిజ్యం విషయంలో అమెరికా అనవసరంగా ఒత్తిడి తెస్తోందని, ఈ చర్యలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని భారత్‌లో రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ స్పష్టం చేశారు. భారత్ ఎల్లప్పుడూ తన స్వతంత్ర విదేశాంగ విధానాన్నే అనుసరిస్తోందని, బయటి శక్తుల ఒత్తిడులను తిరస్కరించడాన్ని తాము స్వాగతిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... భారత మార్కెట్‌లో రష్యాకు అడ్డంకులు సృష్టించేందుకు అమెరికా ప్రయత్నిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోందని అలిపోవ్ అన్నారు. అంతర్జాతీయ రాజకీయాల్లో ఇలా ఒత్తిడి తీసుకురావడం, వ్యాపార సంబంధాలను దెబ్బతీయడం సరైన పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. "అంతర్జాతీయంగా వ్యాపారం చేసే విధానం ఇది కాదు. భారత చమురు మార్కెట్‌పై అమెరికా ఒత్తిడిని మేము తిరస్కరిస్తున్నాం. భారత్ తన స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అనుసరించడాన్ని మేం ఎంతో అభినందిస్తున్నాం" అని ఆయన వ్యాఖ్యానించారు. ఇటీవలి కాలంలో రష్యా, భారత్ మధ్య సంబంధాలు, ముఖ్యంగా ఇంధన రంగంలో మరింత బలపడ్డాయని అలిపోవ్ తెలిపారు. రష్యా నుంచి భారత్‌కు చమురు దిగుమతులు గణనీయంగా పెరిగాయని ఆయన గుర్తుచేశారు. "ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం, ఆర్థిక సంబంధాలు విస్తరిస్తున్నాయి. ఇరు పక్షాల ప్రయోజనాల కోసం ఈ బంధాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు మేము కట్టుబడి ఉన్నాం" అని ఆయన వివరించారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో నెలకొన్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచ ఇంధన మార్కెట్లలో తీవ్ర అస్థిరతకు అమెరికా అనుసరిస్తున్న "చమురు అంతరాయ దౌత్యమే" కారణమని ఆయన పరోక్షంగా విమర్శించారు. అయితే, రష్యా-భారత్ మధ్య వాణిజ్యం, ముఖ్యంగా చమురు వ్యాపారం అభివృద్ధి పథంలోనే కొనసాగుతోందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ రష్యా పర్యటన గురించి కూడా ఆయన ప్రస్తావించారు. ఈ ఏడాది ప్రధాని మోదీ రష్యాలో పర్యటిస్తే మనస్ఫూర్తిగా స్వాగతిస్తామని అలిపోవ్ తెలిపారు. ఇరు దేశాల మధ్య ఏటా శిఖరాగ్ర సమావేశాలు నిర్వహించే సంప్రదాయం ఉందని, గతేడాది డిసెంబర్‌లో రష్యా అధ్యక్షుడు భారత్‌లో పర్యటించారని గుర్తు చేశారు.

## హత్య బెదిరింపుల మధ్య జనంలోకి

# ఇరాన్ అధ్యక్షుడు.. అమెరికాకు హెచ్చరిక

ఢిల్లీ: ఇరాన్‌లో అరుదైన దృశ్యం కనిపించింది. దేశాధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ మంగళవారం ఓ ర్యాలీలో నేరుగా ప్రజల మధ్యకు వచ్చారు. హత్యాయత్నాల ముప్పు పొంచి ఉన్నప్పటికీ, కనీస భద్రతా ఏర్పాట్లు కూడా లేకుండా వారు జనంతో కలిసిపోవడం అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది. "ఇస్లామిక్ రిపబ్లిక్ డే" వేడుకల్లో భాగంగా టెహ్రాన్ వీధుల్లో జరిగిన ఈ ర్యాలీలో అధ్యక్షుడు పెజెష్కియాన్, మంత్రి అరాఘ్చీ ప్రజలతో మాట్లాడుతూ, సెల్ఫీలు దిగుతూ కనిపించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ప్రజల మధ్యకు రావడం ద్వారా వారి నుంచి స్ఫూర్తి పొందడానికి, ఈ ఐక్యతను ఆస్వాదించడానికి వచ్చానని విదేశాంగ మంత్రి అరాఘ్చీ వ్యాఖ్యానించారు. ఇరాన్‌లో యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇజ్రాయెల్, అమెరికా కలిసి ఆ దేశ ఉన్నత స్థాయి అధికారులను లక్ష్యంగా చేసుకుని హత్యలకు పాల్పడుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. కొద్ది రోజుల క్రితం ఇరాన్ భద్రతా చీఫ్ అలీ లరిజానీ కూడా ఇలాగే బహిరంగంగా కనిపించిన కొన్ని రోజులకే అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో మరణించారు. ఈ నేపథ్యంలో తాజా పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదిలా ఉంటే... యూరోపియన్ కౌన్సిల్ అధిపతితో ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ మాట్లాడారు. ఈ ఘర్షణకు ముగింపు పలికేందుకు ఇరాన్ సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. అయితే, మళ్లీ ఇలాంటి దాడులు పునరావృతం కావనే గ్యారెంటీ ఇవ్వడం వంటి ప్రాథమిక షరతులను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గతవారం అమెరికా ప్రతిపాదించిన 15 పాయింట్ల ప్రణాళికకు కౌంటర్‌గా ఇరాన్ ఈ ప్రతిపాదన చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు ఇరాన్ శక్తిమంతమైన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ అమెరికాకు తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. తమ నేతలను లక్ష్యంగా చేసుకుని హత్యలు కొనసాగిస్తే, ఇవాల్టి నుంచి గూగుల్, యాపిల్ వంటి ప్రముఖ టెక్ కంపెనీలపై ప్రతీకార దాడులకు దిగుతామని ప్రకటించింది. దీంతో ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

# భారతీయ రైల్వే కీలక నిర్ణయం.. టికెట్ రిఫండ్ నిబంధనల్లో మార్పులు

ఢిల్లీ: భారతీయ రైల్వే ప్రయాణికులకు ఇది ముఖ్య గమనిక. రైలు టికెట్ల రద్దు, రిఫండ్ విధానంలో కీలకమైన మార్పులు (ఏప్రిల్ 1) నుంచి అమల్లోకి వచ్చాయి. కొత్త నిబంధనల ప్రకారం, రైలు బయలుదేరడానికి 8 గంటలలోపు కన్ఫర్మ్ టికెట్‌ను రద్దు చేసుకుంటే ప్రయాణికులకు ఎలాంటి రిఫండ్ లభించదు. గతంలో ఈ గడువు 4 గంటలుగా ఉండేది. ప్రయాణానికి 8 గంటల నుంచి 24 గంటల మధ్యలో టికెట్‌ను రద్దు చేస్తే టికెట్ ధరలో 50 శాతం మాత్రమే తిరిగి వస్తుంది. అదేవిధంగా, 24 గంటల నుంచి 72 గంటల ముందు రద్దు చేసుకుంటే 25 శాతం కోత విధించి, 75 శాతం మొత్తాన్ని రిఫండ్ చేస్తారు. ఒకవేళ ప్రయాణానికి 72 గంటల కంటే ముందే టికెట్‌ను రద్దు చేస్తే కేవలం సాధారణ రద్దు ఛార్జీలు మాత్రమే వర్తిస్తాయి. టికెట్ ఏజెంట్లు, దళారులు పెద్ద సంఖ్యలో టికెట్లను బ్లాక్ చేసి, చివరి నిమిషంలో రద్దుచేయడాన్ని అరికట్టేందుకే ఈ కొత్త విధానాన్ని తీసుకొచ్చినట్లు రైల్వే శాఖ తెలిపింది. దీనివల్ల నిజమైన ప్రయాణికులకు చివరి నిమిషంలో కూడా బెర్తులు అందుబాటులోకి వస్తాయని అధికారులు భావిస్తున్నారు. ఈ కొత్త నిబంధనలు ఏప్రిల్ 1 నుంచి 15 వరకు దేశవ్యాప్తంగా దశలవారీగా అమలు కానున్నాయి. ప్రయాణికులు ఈ మార్పులను గమనించి, తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని రైల్వే అధికారులు సూచిస్తున్నారు.

## అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్ సభ ఆమోదం...

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే కీలక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ 'ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం సవరణ బిల్లు-2026'ను సభలో ప్రవేశపెట్టారు. చర్చ అనంతరం, ఈ బిల్లు ఆమోదం పొందినట్లు స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్ ప్రకటించారు. ఈ బిల్లుపై సభలో సుమారు రెండు గంటల పాటు సుదీర్ఘ చర్చ జరిగింది. తెలుగుదేశం, బీజేపీ, జనసేన, కాంగ్రెస్ పార్టీలు బిల్లుకు మద్దతు పలకగా, వైసీపీ ఎంపీలు చర్చ మధ్యలో సభ నుంచి వాకౌట్ చేశారు. 2024 జూన్ 2 నుంచి ఈ సవరణ వర్తించేలా బిల్లులో పొందుపరిచారు. ఈ చట్ట సవరణతో రాష్ట్రానికి అమరావతి ఏకైక రాజధానిగా చట్టపరమైన భద్రత లభిస్తుంది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, "అమరావతి రైతుల కన్నీళ్ల మీద ఈ చట్టం నిర్మాణమైంది. ఇది ఆంధ్ర ప్రజల కలల రాజధాని" అని అన్నారు. బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ, "అమరావతి ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధానిగా ఉంటుంది" అని స్పష్టం చేశారు. లోక్‌సభ ఆమోదం పొందిన ఈ బిల్లు రేపు గురువారం (ఏప్రిల్ 2) రాజ్యసభ ముందుకు వెళ్లనుంది. పెద్దల సభలో కూడా ఆమోదం పొందితే, రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారనుంది. దీంతో గతంలో వచ్చిన మూడు రాజధానుల ప్రతిపాదనకు చట్టపరంగా తెరపడినట్లవుతుంది.

# హైదరాబాద్‌లో 'హైడ్రా' కొరడా..

## రూ.100 కోట్ల ప్రభుత్వ భూమికి విముక్తి

హైదరాబాద్: హైదరాబాద్‌లో ప్రభుత్వ భూముల పరిరక్షణకు ఏర్పాటు చేసిన 'హైడ్రా' మరో భారీ ఆపరేషన్ చేపట్టింది. రాజేంద్రనగర్ మండలం శాస్త్రిపురంలో ఆటస్థలం కోసం కేటాయించిన ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన ఐదు భవనాలను కూల్చివేసింది. భారీ భద్రత నడుమ ఈ కూల్చివేత ప్రక్రియను పూర్తిచేశారు. స్వాధీనం చేసుకున్న ఈ భూమి విలువ సుమారు రూ.100 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. వివరాల్లోకి వెళితే... హుడా (హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) ఆమోదించిన 188 ఎకరాల లేఅవుట్‌లో 6,500 చదరపు గజాల స్థలాన్ని ఆటస్థలం కోసం కేటాయించారు. అయితే, కొందరు వ్యక్తులు ఈ భూమిని కబ్జా చేసి, నకిలీ నోటరీ పత్రాలతో ఇతరులకు ప్లాట్లుగా విక్రయించారు. ఈ స్థలంలో నిర్మాణంలో ఉన్న ఐదు జీ+3 భవనాలతో పాటు మరో రెండు చిన్న నిర్మాణాలను కూడా హైడ్రా బృందాలు నేలమట్టం చేశాయి. అయితే, మరో రెండు భవనాల్లో కొన్ని కుటుంబాలు నివసిస్తుండటంతో మానవతా దృక్పథంతో వాటిని కూల్చివేయలేదు. గతంలో జీహెచ్ఎంసీ అధికారులు ఈ కబ్జాదారులకు నోటీసులు జారీ చేసినా వారు పట్టించుకోలేదు. స్థానికుల నుంచి అందిన ఫిర్యాదులతో హైడ్రా, జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, కబ్జాలను నిర్ధారించుకున్న తర్వాత ఈ చర్యలు చేపట్టారు. చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములను కాపాడేందుకు 2024లో తెలంగాణ ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు రూ.60,000 కోట్ల విలువైన 1,045 ఎకరాల ప్రభుత్వ భూములు, జలవనరులను తిరిగి స్వాధీనం చేసుకున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. గతేడాది అక్టోబర్‌లో బంజారాహిల్స్‌లో రూ.750 కోట్ల విలువైన ఐదెకరాల ప్రభుత్వ భూమిని కూడా హైడ్రా స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.

# అమరావతి చట్టబద్ధత బిల్లుకు తెలంగాణ బీజేపీ మద్దతు: కిషన్ రెడ్డి

హైదరాబాద్: అమరావతి చట్టబద్ధత బిల్లుకు తెలంగాణ బీజేపీ మద్దతు తెలుపుతోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అమరావతి చట్టబద్ధతపై లోక్ సభలో చర్చ జరిగింది. లోక్ సభలో కేంద్ర హోంశాఖ బిల్లును ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, సుదీర్ఘ పోరాటం తర్వాత తెలంగాణ ఏర్పడిందని ఆయన అన్నారు. కేంద్రంలోని కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ సాధించామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో 1969లో కాంగ్రెస్ పార్టీ 369 మంది ఉద్యమకారులను కాల్చి చంపిందని ఆరోపించారు. జై తెలంగాణ అన్నందుకు విద్యార్థులను కాల్చి చంపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని మండిపడ్డారు. చివరి దశ తెలంగాణ ఉద్యమంలో కూడా 1200 మంది విద్యార్థులు ఆత్మార్పణ చేసుకున్నారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో నేడు ఏడు ఎయిర్ పోర్టులు ఉన్నాయని, తెలంగాణలో కేవలం ఒకే ఒక్క విమానాశ్రయం ఉందని అన్నారు. దీనికి కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల వైఫల్యమే కారణమని ఆరోపించారు. విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు పోటీతత్వంతో అభివృద్ధి కావాల్సి ఉందని అన్నారు. విభజన జరిగి పదేళ్లు దాటినా అమరావతిని రాజధానిగా చెప్పుకునే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాలు అన్నదమ్ముల్లా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ బీజేపీ తరపున అమరావతి చట్టబద్ధత బిల్లుకు మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు.

# ప్రధాని మోదీ, కేరళ సీఎం విజయన్‌కు తేడా ఏమీ లేదు

మొదటి పేజి తరువాయి

కేరళ ప్రజలు చాలా తెలివైనవారని, విద్యావంతులను, మతతత్వ శక్తులను అస్సలు అనుమతించరని అన్నారు. బీజేపీ లాంటి పార్టీలు అధికారంలోకి రాకుండా కేరళ ప్రజలు లక్ష్మణ రేఖ గీశారని వ్యాఖ్యానించారు. కేరళకు భవిష్యత్తు లేకుండా చేయాలని మోదీ, పినరయి విజయన్ చూస్తున్నారని ఆరోపించారు. అందుకే బీజేపీ ఓటు బ్యాంకును ఎల్డీఎఫ్‌కు బదిలీ అయ్యేలా చూస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి సమయంలో ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. కేరళలో పినరయి విజయన్ సమయం అయిపోయిందని, యూడీఎఫ్ సమయం వచ్చిందని రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన మరోసారి ముఖ్యమంత్రి కావడానికి అవకాశమే లేదని అన్నారు. ఎన్నికల తర్వాత ఇక్కడ పాలించేది కాంగ్రెస్ పార్టీయేనని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది తమ పార్టీయేనని అన్నారు.

## మేం రాజకీయాలు చేయడం లేదు...

# మేం కోరేది ఒక్కటే: పురందేశ్వరి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతి శాశ్వతంగా నిలవాలని, ఇది రాష్ట్రానికే గర్వకారణం కావాలని బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. అమరావతి అనేది కేవలం రాజధాని కాదని, అదొక విశ్వాసం, త్యాగం, సామాజిక ఒప్పందం అని ఆమె అభివర్ణించారు. అమరావతి అంశం ఒక వివాదం కాదని, ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి ఇదొక పరీక్ష అని పురందేశ్వరి కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయం కోసం, రైతుల గౌరవం కోసం, ప్రజల కోసం అమరావతిని నిలబెట్టాలని ఆమె పిలుపునిచ్చారు. లోక్ సభలో అమరావతి చట్టబద్ధత బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా ఆమె ప్రసంగించారు. మేము ప్రత్యేక హోదా అడగడం లేదు.. మేము రాజకీయాలు చేయడం లేదు... మేము కోరేది ఒక్కటే... న్యాయం, స్థిరత్వం, రైతుల విశ్వాసానికి గౌరవం అని ఉద్ఘాటించారు. 29,000 మంది రైతులు స్వచ్ఛందంగా 34,000 ఎకరాల భూమిని ఇచ్చారని, ఈ 'ప్రజల రాజధాని' దేశానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉందని గుర్తుచేశారు. రైతుల త్యాగాన్ని వృథా కానివ్వకూడదని, వారి 1600 రోజుల నిరసన ప్రజాస్వామ్య స్ఫూర్తికి అద్దం పడుతోందని పేర్కొన్నారు. 2019 నుంచి 2024 వరకు అధికారంలో ఉన్న గత వైసీపీ ప్రభుత్వం తీసుకున్న మూడు రాజధానుల నిర్ణయం పూర్తిగా అవివేకపూరితమైనదని పురందేశ్వరి తీవ్రంగా విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014 ప్రకారం రాజధాని అంశం పార్లమెంట్ పరిధిలోకి వస్తుందని ఆమె స్పష్టం చేశారు. 2014లో రాష్ట్ర విభజన సమయంలో తీవ్ర అన్యాయానికి గురైన ప్రజలు ఇప్పుడు స్థిరత్వం, న్యాయం మాత్రమే కోరుకుంటున్నారని వివరించారు. అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే భారీగా నిధులు కేటాయించిందని పురందేశ్వరి తెలిపారు. క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ కి రూ.1500 కోట్లు, రింగ్ రోడ్ ప్రాజెక్ట్‌కు రూ.20,000 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. వీటితో పాటు హడ్కో (నఖణజూ) ద్వారా రూ.11,400 కోట్లు, ప్రపంచ బ్యాంకు సహకారంతో మరో రూ.15,000 కోట్ల నిధులు సమీకరించేందుకు మార్గం సుగమమైందని చెప్పారు. ఈ నిధులు అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దేందుకు బలమైన పునాది వేస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

## అమరావతిపై చంద్రబాబుది డ్రామా..

# ఇదే మా ప్లాన్ బీ

మొదటి పేజి తరువాయి

రూ.2 లక్షల కోట్ల భారీ ఆర్థిక కుంభకోణంగా అభివర్ణించిన ఆయన, దీనికి ప్రత్యామ్నాయంగా 'ప్లాన్ బి' పేరుతో 'మావిగన్' అనే కొత్త ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు నగరాలను కలుపుతూ ఈ రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేయవచ్చని ఆయన సూచించారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.

### ఏమిటీ 'మావిగన్' ప్లాన్?

జగన్ వివరించిన 'మావిగన్' ప్రణాళిక ప్రకారం, మచిలీపట్నం నుంచి విజయవాడ (70 కి.మీ.), విజయవాడ నుంచి గుంటూరు (40 కి.మీ.) వరకు విస్తరించి ఉన్న 110 కిలోమీటర్ల కారిడార్‌ను రాజధాని ప్రాంతంగా ప్రకటించాలి. ఈ ప్రాంతంలో ఇప్పటికే 35-40 లక్షల జనాభా నివసిస్తోందని, జాతీయ రహదారి వంటి మౌలిక సదుపాయాలు ఉన్నాయని జగన్ గుర్తుచేశారు. అమరావతికి ప్రతిపాదించిన రూ.2 లక్షల కోట్లలో కేవలం 10% నిధులు, అంటే రూ.20,000 కోట్లతో ఈ ప్రాంతంలో రింగ్ రోడ్లు, ఇతర అనుసంధాన మార్గాలు ఏర్పాటు చేస్తే, ఇది సహజంగానే ఒక మెగాసిటీగా, అభివృద్ధి కేంద్రంగా మారుతుందని ఆయన వివరించారు. తన హయాంలో మచిలీపట్నం పోర్టు పనులు ప్రారంభించామని, దానివల్ల ఈ ప్రాంతానికి మరింత ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఇప్పటికే అభివృద్ధి చెందిన ఈ ప్రాంతంలో అవినీతికి ఆస్కారం తక్కువ కాబట్టే, ప్రస్తుత ప్రభుత్వం ఈ ప్రణాళికను పక్కన పెట్టిందని ఆరోపించారు.

### అమరావతి.. అవినీతి రాజధాని

అమరావతిని 'అవినీతి రాజధాని'గా జగన్ అభివర్ణించారు. చంద్రబాబు ప్రభుత్వమే కేంద్రానికి, బ్యాంకులకు ఇచ్చిన లెక్కల ప్రకారం, అమరావతిలో కేవలం రోడ్లు, కరెంట్, డ్రైనేజీ వంటి కనీస వసతులకే ఎకరానికి రూ.2 కోట్లు ఖర్చవుతుందని తెలిపారు. ఈ లెక్కన 50,000 ఎకరాలకు రూ.1 లక్ష కోట్లు, లక్ష ఎకరాలకు రూ.2 లక్షల కోట్లు అవసరమవుతాయని, ఇది రాష్ట్రాన్ని దివాళా తీయించడానికేనని విమర్శించారు. చంద్రబాబు తన గత, ప్రస్తుత పాలనలో కలిపి ఏడేళ్లలో కేవలం రూ.8,000 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, ఈ వేగంతో ప్రాజెక్టు పూర్తి చేయడానికి ఎన్ని దశాబ్దాలు పడుతుందని ప్రశ్నించారు. నిర్మాణ వ్యయాల్లో భారీ అవినీతి జరుగుతోందని జగన్ ఆరోపించారు. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాల్లో ఐదు నక్షత్రాల సౌకర్యాలతో ఫ్లాట్ నిర్మించడానికి చదరపు అడుగుకు రూ.4,500 ఖర్చయితే, అమరావతిలో రూ.11,000 నుంచి రూ.14,000 వరకు చూపిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ఉచితంగా ఇసుక, భూమి, జీఎస్టీ మినహాయింపులు ఇస్తున్నా ఇంత భారీ వ్యయం ఎందుకని నిలదీశారు. టవర్ల నిర్మాణం, ఫ్లైఓవర్ల వ్యయాన్ని ఇతర నగరాలతో పోల్చి, భారీ వ్యత్యాసాలను ఎత్తిచూపారు. అమరావతిలో కిలోమీటర్ ఫ్లైఓవర్‌కు రూ.170 కోట్లు చూపిస్తుంటే, తన హయాంలో విజయవాడ బెంజ్ సర్కిల్‌లో కేవలం రూ.35 కోట్లతో పూర్తి చేశామన్నారు. ఢిల్లీలోని కొత్త పార్లమెంట్, తెలంగాణ సచివాలయం కన్నా ఏపీ అసెంబ్లీ, హైకోర్టుల నిర్మాణ వ్యయాలు ఎక్కువగా ఉండటాన్ని ఆయన తప్పుపట్టారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ కుటుంబాలు హైదరాబాద్‌లోనే ఉంటున్నాయని, వారు అమరావతికి కేవలం షటిల్ సర్వీస్ చేస్తున్నారని జగన్ ఎద్దేవా చేశారు. 2014 నుంచి ఇప్పటివరకు సుదీర్ఘకాలం పాలనలో ఉన్న చంద్రబాబు అమరావతికి ఏం చేశారని, రైతులకు ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. అమరావతిపై తీర్మానం పేరుతో అసెంబ్లీలో చంద్రబాబు కొత్త డ్రామా ఆడారని, సభను కేవలం తనను, వైసీపీని దూషించడానికి వాడుకున్నారని విమర్శించారు. అమరావతిపై ఉన్న శ్రద్ధ వల్ల విద్యా దీవెన, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలు నిలిచిపోయాయని, రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖను కార్యనిర్వాహక రాజధానిగా, కర్నూలును న్యాయ రాజధానిగా చేయాలన్నదే తమ విధానమని పునరుద్ఘాటించారు. తాము అధికారంలోకి వచ్చాక అమరావతి కుంభకోణంపై పూర్తిస్థాయి విచారణ జరిపి, దోషులను శిక్షిస్తామని జగన్ హెచ్చరించారు.

# కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు.. నిర్దోషిగా తేల్చడాన్ని సవాలు చేసిన ఈడీ

మొదటి పేజి తరువాయి

ఈడీ జారీ చేసిన సమన్లకు ఆయన హాజరుకాకపోవడంతో దాఖలైన కేసుల్లో ట్రయల్ కోర్టు ఆయనను నిర్దోషిగా ప్రకటించడాన్ని సవాలు చేస్తూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం కేజ్రీవాల్‌కు నోటీసులు జారీ చేసింది. జస్టిస్ స్వర్ణకాంత శర్మ నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈడీ తరపున న్యాయవాది జొహెబ్ హుస్సేన్ వాదనలు వినిపించారు. కేజ్రీవాల్‌కు ముందుగానే నోటీసులు ఇచ్చినా, ఆయన తరపున ఎవరూ హాజరుకాలేదని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. కేజ్రీవాల్‌ను నిర్దోషిగా ప్రకటించడం ద్వారా ట్రయల్ కోర్టు తీవ్రమైన తప్పిదం చేసిందని వాదించారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద జారీ చేసిన సమన్లు ఆయనకు అందినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం, కేజ్రీవాల్‌కు తాజాగా నోటీసులు జారీ చేయాలని ఆదేశిస్తూ, తదుపరి విచారణను ఏప్రిల్ 29కి వాయిదా వేసింది. అలాగే, ట్రయల్ కోర్టు రికార్డులను సమర్పించాలని ఆదేశించింది. గతంలో పీఎంఎల్‌ఏ సెక్షన్ 50 కింద ఈడీ జారీ చేసిన ఐదు సమన్లను కేజ్రీవాల్ ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించారని ఆరోపిస్తూ ఈడీ రౌస్ అవెన్యూ కోర్టులో ఫిర్యాదు చేసింది. అయితే, ఈ ఫిర్యాదులను విచారించిన అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ పరాస్ దలాల్, కేజ్రీవాల్‌పై విచారణ కొనసాగించడానికి తగిన ఆధారాలు లేవని పేర్కొంటూ ఆయనను నిర్దోషిగా ప్రకటించారు. ఈ తీర్పునే ఇప్పుడు ఈడీ హైకోర్టులో సవాలు చేసింది. ఇదే సమయంలో ఢిల్లీ ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన అవినీతి కేసులో కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా సహా 23 మంది నిందితులను నిర్దోషులుగా ప్రకటించడాన్ని సవాలు చేస్తూ సీబీఐ దాఖలు చేసిన పిటిషన్ కూడా హైకోర్టులో విచారణలో ఉంది. ఈ కేసు విచారణను జస్టిస్ స్వర్ణకాంత శర్మ ధర్మాసనం నుంచి మరో బెంచ్‌కు బదిలీ చేయాలని కోరుతూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించడం గమనార్హం. విచారణ నిష్పాక్షికతపై తనకు సహేతుకమైన అనుమానాలు ఉన్నాయని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

# ఒకే ఒక రాజధాని... అమరావతికి ఇక తిరుగులేదు

మొదటి పేజి తరువాయి

ఇది ఆంధ్రుల ఆత్మగౌరవానికి, ప్రజల ఆకాంక్షలకు లభించిన గౌరవమని ఆయన అభివర్ణించారు. ఈ చారిత్రాత్మక పరిణామంతో రాజధాని భవిష్యత్తుపై నెలకొన్న సందిగ్ధతకు శాశ్వతంగా తెరపడిందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పందిస్తూ, "గత ప్రభుత్వ పాలనలో ఎదురైన చీకట్లు తొలగిపోయాయి. ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక. రైతుల త్యాగానికి దక్కిన గౌరవం ఇది. స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది ఒక కీలక మైలురాయి. అమరావతి ఇక అజేయం.. అజరామరం" అని అన్నారు. రాజధానిని ప్రపంచపటంలో నిలిపేలా విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని ఆయన పునరుద్ఘాటించారు. ఈ బిల్లు ఆమోదానికి సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. లోక్‌సభలో బిల్లుకు మద్దతు పలికిన అన్ని రాజకీయ పార్టీలకు ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిర్ణయం రాష్ట్ర అభివృద్ధిలో ఒక నూతన అధ్యాయానికి నాంది పలుకుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## వచ్చే మూడేళ్లలో మహిళా సంఘాలకు

# రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు

మొదటి పేజి తరువాయి

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ వసతి మొదలైన తర్వాత జీరో టికెట్ల మొత్తం రూ.10 వేల కోట్ల మైలురాయిని చేరుకున్న నేపథ్యంలో ప్రజాభవన్‌లో మహిళా సంఘాల సభ్యులతో ప్రభుత్వం అభినందన సభ ఏర్పాటు చేసింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరిన వెంటనే, బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణ వసతి పథకాన్ని ప్రారంభించిందని, దాని రూపంలో ఇప్పటి వరకు 290 కోట్ల ప్రయాణాలతో మహిళలు ఆదా చేసుకున్న మొత్తం రూ.10 వేల కోట్లకు చేరుకోగా, అంతేమొత్తాన్ని ఆర్టీసీకి ప్రభుత్వం అందజేసి దాన్ని ఆదుకుందని తెలిపారు. వచ్చే మూడేళ్లలో మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చే దిశగా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని, వీలైతే ఈ మొత్తాన్ని రూ.లక్షన్నర కోట్లకు చేరుస్తామని ప్రకటించారు. ఈ లక్ష్య సాధనలో సంవత్సరానికి రూ.20 వేల కోట్లు ఇచ్చే దిశలో ఇప్పటికే రూ.57 వేల కోట్లను అందజేసినట్లు వెల్లడించారు. వాటిపై ప్రభుత్వం వడ్డీ భరిస్తూ రూ.1329 కోట్లను చెల్లించిందని, తాజా బడ్జెట్‌లో వడ్డీ కోసం రూ.రెండున్నర వేల కోట్లను ప్రతిపాదించిందని, ఐదేళ్లలో రూ.10 వేల కోట్లను ప్రభుత్వం వడ్డీ మొత్తాన్ని భరిస్తుందని తెలిపారు. ఆర్టీసీకి బకాయిల భారమున్నా మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నామని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, కార్మిక సంఘాల పునరుద్ధరణ అంశాలు తప్ప సంస్థకు సంబంధించిన ఆర్థికపరమైన అంశాలను కొలిక్కి తెస్తున్నట్లు వెల్లడించారు. ఉచిత ప్రయాణ పథకాన్ని విమర్శించే వారికి, ఆ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న మహిళలే తిరుగుబాటు ద్వారా సమాధానం చెప్పాలని మంత్రి సీతక్క సూచించారు. ఈ సందర్భంగా ఉచిత ప్రయాణ వసతికి సంబంధించి రూ.10 వేల కోట్ల మొత్తాన్ని ఆర్టీసీకి రీయింబర్స్ చేయడానికి గుర్తుగా రూ. 10,000 కోట్ల మెగా చెక్కును మంత్రులు ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మాలోతు రాందాస్, ప్రేమ్‌సాగర్ రావు, మాజీ మేయర్ గద్వాల విజయ లక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, సెర్ప్ సీఈవో దివ్య, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన, ఆర్టీసీ ఈడీలు సీహెచ్.వెంకన్న, ఖుస్రో షా ఖాన్ , రాజశేఖర్, పద్మశ్రీ పురస్కార గ్రహీత సునీతాకృష్ణన్ పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## హిట్ అండ్ రన్ నేరాల కంటే ఘోరంగా

# ఓ పార్టీ రాజకీయాలు చేస్తోంది: సీఎం చంద్రబాబు

అమరావతి: వైసీపీ తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు పరోక్షంగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హిట్ అండ్ రన్ నేరాల కంటే ఘోరంగా ఓ పార్టీ రాజకీయాలు చేస్తోందని, కళ్లార్పకుండా అసత్యాలు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. నెల్లూరు జిల్లా వింజమూరులో జరిగిన 'పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగించారు. ప్రతిపక్షం చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఆయన కోరారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ విషయంలో వైసీపీ అసత్యాలు ప్రచారం చేస్తోందని చంద్రబాబు ఆరోపించారు. 2018-19లోనే తమ ప్రభుత్వం రూ.285 కోట్లతో హార్బర్ నిర్మాణానికి కేంద్రానికి ప్రతిపాదనలు పంపిందని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు ఆ వాస్తవాలను వక్రీకరించి దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కృష్ణపట్నం పోర్టును వాణిజ్యపరంగా మార్చినప్పుడు నాటి కాంగ్రెస్ పాలకులు పట్టించుకోలేదని అన్నారు. కూటమి ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు మత్స్యకారులకు ఎన్నడూ అన్యాయం చేయరని భరోసా ఇచ్చారు. ఏపీ జలాల్లోకి తమిళనాడు మత్స్యకారులు వచ్చి వేట చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని నెల్లూరు, తిరుపతి కలెక్టర్లకు వేదిక నుంచే చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలపై ఉన్న అభిమానంతోనే తమ ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని చంద్రబాబు తెలిపారు. ప్రతి నెలా రూ.2,750 కోట్లను కేవలం పెన్షన్ల కోసమే వ్యయం చేస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని, పొరుగున ఉన్న తమిళనాడులో కేవలం రూ.1000 మాత్రమే ఇస్తున్నారని పోల్చి చెప్పారు. 'తల్లికి వందనం' కింద గత ఏడాది అందించిన ఆర్థిక సాయాన్ని మళ్లీ జూన్‌లో ఆడబిడ్డల ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించారు. 'దీపం 2.0' పథకం కింద ఏటా మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నామని, త్వరలోనే పైపులైన్ల ద్వారా ఇంటింటికీ గ్యాస్ సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వివరించారు. సంక్షేమంతో పాటు రాష్ట్రాభివృద్ధికి కూడా తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం రూ.1300 కోట్లు అడ్వాన్స్‌గా ఇచ్చిందని, గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతోందని, రామాయపట్నం, దుగరాజపట్నం వంటి పోర్టులు రానున్నాయని తెలిపారు. ఉదయగిరిలో డ్రోన్లు, మానవ రహిత విమానాల తయారీ పరిశ్రమ రాబోతోందని, పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా మారిందని అన్నారు. ఇఫ్కో సెజ్ ద్వారా 80 వేల మందికి ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. సుపరిపాలన అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఈ మహాయజ్ఞానికి ఎవరు ఆటంకం కలిగించినా సహించేది లేదని, ప్రభుత్వ సేవల్లో లోపాలుంటే ఆకస్మిక తనిఖీలు చేస్తానని హెచ్చరించారు. డిసెంబరు నాటికి 4.5 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశాలు చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చేనేతలకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద 93 వేల చేనేత కుటుంబాలకు 200 యూనిట్లు, 11,443 పవర్‌లూమ్‌లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని, ఇందుకోసం రూ.153 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. అనంతరం, లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందించారు. ఈ సందర్భంగా చేనేతలు సీఎంను నూలు దండతో సత్కరించారు.

# నేడు రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు

హైదరాబాద్: ప్రభుత్వ ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా 12,760 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించనున్నారు. సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాలు, రైతులు, యువత, స్వయం సహాయక సంఘాల సభ్యులు, సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఇందులో పాల్గొననున్నారు. గ్రామ సమస్యలను సమగ్రంగా గుర్తించి, వాటి పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నారు. ప్రతి గ్రామసభలో విధిగా ఫిర్యాదు బాక్సులను ఏర్పాటు చేసి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తారు. గ్రామసభల నిర్వహణపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో; పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క జిల్లా పంచాయతీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే తరహాలో గ్రామ సభలు నిర్వహించాలని కలెక్టర్లను భట్టి ఆదేశించారు. "గ్రామసభలో మొదట ముఖ్యమంత్రి సందేశం వినిపించి ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పేర్లను అందరికీ వినిపించేలా చదవాలి. రైతుభరోసా లబ్ధిదారుల పేర్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను సభలో చదవాలి. జూన్ 2 నుంచి అందరికీ జీవిత బీమా పథకం అమలు చేయబోతున్న విషయాన్ని తెలపాలి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం కింద వారంలో మూడు రోజులు గ్లాస్ పాలు, మూడు రోజులు రాగి జావ ఇస్తారని, ఇంటర్ కళాశాలల విద్యార్థులకు కొత్తగా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న విషయం తెలపాలి. గ్రామానికి ఎన్ని నిధులు విడుదలయ్యాయనేది సభలో ప్రకటించాలి" అని భట్టి తెలిపారు. ప్రతి గ్రామంలో విస్తృత ప్రచారం చేపట్టి గ్రామస్థులందరూ సభలకు హాజరయ్యేలా చూడాలని సీతక్క అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం మంగళవారం తెలంగాణకు 15 ఆర్థిక సంఘం ద్వారా రూ.619.85 కోట్లను విడుదల చేసింది. మరో రూ.వెయ్యి కోట్లు విడుదల కావాల్సి ఉందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు తెలిపారు.

## ఆయనకు ఒక్క తెలుగు ఎంపీ అయినా

# మద్దతివ్వకపోవడం ఈ గడ్డ చేసుకున్న దౌర్భాగ్యం: షర్మిల

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఎంపీలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి జీవన్మరణ సమస్య అయిన ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనలో ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని, వారు ప్రధాని మోదీ చేతిలో కీలుబొమ్మలుగా, బీజేపీకి బానిసలుగా మారారని ఆమె తీవ్రంగా ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలను గాలికొదిలి, స్వలాభం కోసం పనిచేస్తున్న ఎంపీలంతా తమ పదవులకు తక్షణమే రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు. లోక్ సభలో అమరావతి చట్టబద్ధత బిల్లును కేంద్రం ప్రవేశపెట్టడం తెలిసిందే. దీనిపై జరిగిన చర్చలో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణికం ఠాగూర్ ప్రసంగించారు. ఈ నేపథ్యంలోనే, తెలుగు ఎంపీలపై షర్మిల విరుచుకుపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పందించారు. పార్లమెంట్ వేదికగా ఏపీ విభజన హామీల గురించి గళం విప్పిన మాణికం ఠాగూర్‌కు రాష్ట్ర ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. అయితే, ఆయన మాట్లాడుతున్నప్పుడు రాష్ట్రం నుంచి గెలిచిన ఒక్క ఎంపీ కూడా మద్దతుగా నిలబడకపోవడం తెలుగుగడ్డ చేసుకున్న దౌర్భాగ్యమని మండిపడ్డారు. "మన ఎంపీలకు స్వలాభం మిన్న, రాష్ట్ర ప్రయోజనాలు సున్నా. పేరుకు మాత్రమే వేర్వేరు పార్టీల ఎంపీలు, కానీ అందరూ మోదీకి భజనపరులే. బీజేపీ బిల్లులకు గొర్రెల్లా తలలూపడం తప్ప, 11 ఏళ్లు గడుస్తున్నా హోదా ఏమైందని అడిగే దమ్ము ఒక్కరికీ లేదు" అని షర్మిల ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు ఎత్తును 41 మీటర్లకే పరిమితం చేస్తామని లిఖితపూర్వకంగా చెబుతున్నా, రాజధాని అమరావతి నిర్మాణానికి సాయం చేయలేమని స్పష్టం చేస్తున్నా ఎంపీలు నోరు మెదపడం లేదని ఆమె విమర్శించారు.

## డా .తీడ వేద భార్గవి కూచిపూడి నాట్య గురు వేద నాట్య కళాశాల సంస్థ వారికి ఉగాది విశిష్ట కళా పురస్కార్ 2026 అవార్డు ప్రధానం చేశారు



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 1 ( లోకల్ గైడ్ ప్రతినిధి)రవీంద్ర భారతిలో కీర్తి ఆర్ట్స్ అకాడమీ సాంస్కృతిక ఈవెంట్ సంస్థ అసోసియేషన్ ఆఫ్ స్టీవ్ వరాభవ నామ సంవత్సర ఉగాది ఫెస్టివల్ సెలబ్రేషన్స్ అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



చందా నగర్ వాస్తవ్యురాలు డా. వేద భార్గవి కూచిపూడి నాట్య గురువు వేదనాట్య కళాశాల వారికి ఉగాది విశిష్ట కళా పుష్కర్ 2026 అవార్డు అందుకున్నారు ఈ సందర్భంగా డా. వేద భార్గవి మాట్లాడుతూ నేను గత 30 సంవత్సరాలుగా కూచిపూడి నృత్య ప్రదర్శనలు అనేక వేదికల మీది ప్రదర్శించడం జరిగింది. చిన్ననాటి నుండి కూచిపూడి నృత్య ప్రదర్శన మీద ఆసక్తి ఉండటం వలన కూచిపూడి నాట్యంలో ప్రావీణ్యం సంపాదించడం జరిగింది చందానగర్లో కూచిపూడి వేద నాట్య కళాశాల స్థాపించి ఎంతోమంది విద్యార్థులకు కూచిపూడి నృత్య ప్రదర్శనలో నేర్పించడం జరిగింది ఈ కళా రంగంలో చేసిన సేవలు కానీ ఈ సంస్థ వారు నన్ను గుర్తించి ఈ అవార్డు నాకు ఇయ్యటం జరిగిందని తెలిపారు. ఈ అవార్డు తీసుకోవడం వలన నా బాధ్యత మరింత పెరిగిందని చాలా సంతోషము ఆనందంగా ఉందని అన్నారు విద్యార్థిని తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇలాంటి గురువు తొరకటం మా పిల్లలు చేసుకున్న పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాము అని వారు సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థినీలు మాట్లాడుతూ ఇలాంటి గురువు దొరకటం మాకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. విద్యార్థినిలు సందర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన అత్యంత వైభోగంగా ఉందని సభికులు వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీలు హర్షిత, దీక్షిత, జాహ్నవి, లోకేశ్వరి, అరణ్య, శ్రేష్ట, ఇషిక, గాయత్రి, సర్విక, తన్వి, దేవి ప్రియాంక, రిత్విక, కీర్తి ఆర్ట్ అకాడమీ బిందు లిమ్మా తదితరులు పాల్గొన్నారు

## న్యాయవాదుల పరిరక్షణ చట్టం పట్ల బార్ అసోసి యేషన్ హర్షం



నారాయణపేట ఏప్రిల్ 1 ( లోకల్ గైడ్ : న్యాయవాదుల పరిరక్షణ చట్టం తీసుకురావడం పట్ల నారాయణపేట బార్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా కోర్టు ఆవరణలో హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, ఉపాధ్యక్షుడు నందు నామాజీ, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి మాట్లాడుతుగత కొన్నేళ్లుగా న్యాయవాదులు న్యాయవాదుల పరిరక్షణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కర్ణాటక,గుజరాత్ రాష్ట్రాల్లో అమలవుతున్న అడ్వకేట్ ప్రొటెక్షన్ ఆక్ట్ మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని ఒక మంచి సంకల్పంతో ఆదివారం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ద్వారా అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టడం బిల్లును చట్టముగా అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈబిల్లు వలన కేవలం అడ్వకేట్ మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యులు రక్షణ ఆస్తుల పరిరక్షణ కూడా కల్పిస్తూ చట్టం రూపకల్పన చేయడం యావత్ తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్స్ ప్రయోజనం కలుగనుందని అన్నారు. చట్టం తీసుకురావడానికి సహకరించిన ముఖ్యమంత్రి,మంత్రులు,అన్ని పార్టీల ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులుపాల్గొన్నారు. ఫోటో రైట్ అప్:1.స్వీట్లు పంచుకున్న న్యాయవాదులు

## సలేశ్వరం జాతరకు వెళ్లే వాహనాలకు టోల్ రుసుము తీసుకోవద్దు

### సామాజిక కార్యకర్త నర్సింహ



నారాయణపేట ఏప్రిల్ 1( లోకల్ గైడ్ : తెలంగాణ అమరనాథ్ యాత్ర గా ప్రసిద్ధి చెందిన సలేశ్వరం లింగమయ్య దర్శనానికి వెళ్లే భక్తుల వాహనాలకు అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ అధికారులు టోల్ రుసుము వసూలు చేయడం చాలా అన్యాయం అని సామజిక కార్యకర్త హెచ్. నర్సింహా ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. దేశంలో హిందువులు వారివారి దేవుళ్లకు,దేవతలకు పూజలు చేసి మొక్కులు చెల్లుచుకుందామంటే టోల్ రుసుము, వివిధ పూజల రుసుములు చెల్లించలేక సామాన్య భక్తులు దేవుళ్ళకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు దేవాలయాల, దర్శనీయ స్థలాల పరిరక్షణ మరియు అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరారు. దేవాలయాల దగ్గర, దర్శనీయ స్థలాల దగ్గర హుండీ డబ్బులు, వివిధ రకాలుగా వసూలు చేసిన డబ్బులు దేవాలయాల అభివృద్ధి కోసం మాత్రమే ఉపయోగించే విధంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చట్టాలు తీసుకోని రావాలని డిమాండ్ చేశారు. దేవుని భక్తుల డబ్బులు దేవుళ్ళకు, దేవతలకు మాత్రమే ఖర్చు చేయాలనీ తెలిపారు. దేవాలయాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వాలు వేరే పనులకు ఖర్చు చేయడం అన్యాయం అని అన్నారు. వేరే మతాల వాళ్ళ ధార్మిక స్థలాలలో వచ్చిన ఆదాయం వాటికీ మత్రమే ఖర్చు పెట్టినప్పుడు, హిందూ దేవాలయాల ఆదాయం వేరే పనులకు ఎందుకు ఉపయోగిస్తున్నరో చెప్పాలని కోరారు. టోల్ రుసుము పేరుతో, వివిధ పూజ పేర్లతో వసూలు చేసే రుసుములు రద్దు చేసినప్పుడే సామాన్య భక్తులు దేవుణ్ణి, దేవతలను దర్శించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. సలేశ్వరం అటవీ శాఖ అధికారులు 2 వీలర్ కు 100,ఆటోలకు 300,కార్లు, జీపులకు 500,బస్సు, లారీలు, డీసిఎం లకు 1000రూపాయలు వసూలు చేయడం తగదు అని అన్నారు. వెంటనే ముఖ్యమంత్రి, మంత్రులు స్పందించి ఈ రుసుములు వసూలు చేయడం ఆపించాలని కోరారు.

## గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కు ఘన సన్మానం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 1 .(లోకల్ గైడ్)గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ , గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్‌గా ఎంపికైన ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతులకు నకిరేకల్ వారి నివాసంలో చేనేత శాలువాతో సత్కరించి ,గాంధీ విగ్రహాన్ని అందజేసి ఘన సన్మానం నిర్వహించారు.రైతు దినోత్సవ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి సంబంధించిన ఆల్బమ్‌ను మర్యాదపూర్వకంగా అందజేశారు. సమాజానికి చేసిన సేవలను గుర్తిస్తూ, పాల్గొన్నవారు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం అత్యవసరమని, రైతులకు ఆర్గానిక్ పద్ధతులపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంటిలో , వ్యవసాయ క్షేత్రంలో వీలైనంతవరకు సేంద్రియ పద్ధతిలోకూరగాయలు పండించుకోవాలని,అలాగే ప్రభుత్వం రైతులకు సరైన మార్గదర్శకాలు, సాంకేతిక సహాయం అందించాలని , గో ఆధారిత వ్యవసాయానికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. తెలంగాణలో గాంధీజీ ఎత్తైన విగ్రహానికి మద్దతుగా ప్రతి నియోజకవర్గము నుండి 1156 విగ్రహాలను సేకరిస్తున్నట్లు దీనికి ప్రతి ఒక్క గాంధీయవాదులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాంధీ సంస్థల రాష్ట్ర ప్రచార కార్యదర్శి పాముల అశోక్ ముదిరాజ్, ఎర్ర శంభు లింగారెడ్డి, పుచ్చకాయల వెంకటరెడ్డి, మారుపాక నరసయ్య, కన్నయ్య, శివకోటి ఆంజనేయులు, ఝాన్సీ రాణి, జివ్వగూడెం సర్పంచ్ చింత అనిల్, నార్కట్‌పల్లి సర్పంచ్ భరత్, పి. గోవర్ధన్ రెడ్డి, పల్లె శ్రీనివాస్ గౌడ్,అశోక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రారాం నుండి జూబ్లీ బస్ స్టేషన్‌కు నూతన బస్సు సర్వీసులు ప్రారంభం




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 1:సిద్దిపేట జిల్లా రుద్రారాం గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడేలా రుద్రారాం నుండి హైదరాబాద్‌లోని జూబ్లీ బస్ స్టేషన్ (జేబీఎస్) వరకు నూతన బస్సు సర్వీసులు ఈరోజు ప్రారంభించబడ్డాయి. ఈ కార్యక్రమానికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మరియు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సహకారం అందించారు. గ్రామ సర్పంచ్ ఈదారి చంద్రకళ కనకయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ దీ=హా పార్టీ నాయకులు పడాల రాజు, అభిలాష్ రావు, పోతారం సురేష్, రాజేశ్వర్ రెడ్డి, మురళి, అంజ గౌడ్, నేరెళ్ల నవీన్, ప్రభాకర్ రావు, మండల నాగరాజు, అశోక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, యువకులు మరియు వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున హాజరై బస్సు సర్వీసుల ప్రారంభాన్ని స్వాగతించారు.

## యాసంగి ప్యాడీ కొనుగోళ్లకు పక్కా ఏర్పాట్లు తప్పనిసరి: కలెక్టర్ కె. హైమావతి




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 1: సిద్దిపేట జిల్లాలో రబీ (యాసంగి) 2025–26 ప్యాడీ కొనుగోళ్లను సమర్థవంతంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ఈసారి జిల్లాలో ధాన్యం దిగుబడి అధికంగా ఉండే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాలను తగిన విధంగా సిద్ధం చేయాలని సూచించారు. రైతులకు మంచినీటి



సదుపాయం, టెంట్లు, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, మాయిశ్చర్ మీటర్లు వంటి అవసరమైన వసతులు ముందుగానే ఏర్పాటు చేయాలని తెలిపారు. అకాల వర్షాల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఎత్తైన ప్రదేశాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, రైతులు పూర్తిగా ఆరబెట్టిన ధాన్యాన్ని మాత్రమే కేంద్రాలకు తీసుకురావాలని అవగాహన కల్పించాలని చెప్పారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టకుండా చూడాలని కూడా సూచించారు. ప్రతిరోజూ ధాన్యాన్ని లారీల్లో లోడ్ చేసి అదే రోజు మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, మిల్లుల సామర్థ్యానికి అనుగుణంగా ధాన్యం కేటాయింపులు చేయాలని తెలిపారు. నిల్వ సామర్థ్యాన్ని ముందుగానే సమీక్షించి అవసరమైతే అదనపు గోదాములు సిద్ధం చేయాలని సూచించారు. ఎక్కడైనా నిర్లక్ష్యం ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన కలెక్టర్, ఎఫ్ఏక్యూ ప్రమాణాల అమలులో అలసత్వం వహిస్తే వ్యవసాయ శాఖ అధికారులపై కూడా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ జయదేవ్ ఆర్య, సివిల్ సప్లై అధికారులు, మార్కెటింగ్ శాఖ, మెప్మా మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అడవి బిడ్డల గొంతుక మూగబోయింది! విప్లవ వీరుడు క్రాంతి కి జన నీరాజనం!


సొంత గ్రామం తిమ్మంపేటలో అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు!

తరలివచ్చిన వేలాది మంది ప్రజలు, జర్నలిస్టులు, రాజకీయ ప్రముఖులు

డప్పు కొట్టి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : విప్లవ పథంలో తుపాకీ పట్టినా జనజీవన స్రవంతిలో కలం పట్టి కథనం రాసినా ఆయన లక్ష్యం ఒక్కటే, అది అట్టడుగు వర్గాల సంక్షేమం. అడవి బిడ్డల కష్టనష్టాలను బాహ్య ప్రపంచానికి చాటిచెప్పిన ఆదివాసీల వారధి, సీనియర్ జర్నలిస్ట్ పోతుగంటి క్రాంతి (45) అంతిమయాత్ర సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం తిమ్మంపేట గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగింది. గుండెపోటుతో ఆయన ఆకస్మిక మృతి చెందడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విషాద ఛాయలు అలముకున్నాయి. ప్రజా వెల్లువలా అంతిమయాత్రక్రాంతి భౌతికకాయాన్ని కడసారి వీక్షించేందుకు తిమ్మంపేట గ్రామం జనసముద్రమైంది. విప్లవోద్యమ కాలం నాటి పరిచయాలు, జర్నలిస్టుగా సంపాదించుకున్న మిత్రబృందం, ఆయన సేవా కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందిన ఆదివాసీ కుటుంబాలు వేలాదిగా తరలివచ్చాయి. జోహార్ క్రాంతి అంటూ మిన్నంటిన నినాదాల మధ్య అంతిమయాత్ర సాగింది. ఘనంగా నివాళులర్పించిన ప్రముఖులుఈ అంతిమయాత్రలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పాల్గొని క్రాంతికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా డప్పు కొట్టి, నృత్యం చేస్తూ క్రాంతి పోరాట పటిమను స్మరించుకోవడం అందరినీ కదిలించింది. రాజకీయ పక్షాలు సిపిఎం నాయకులు, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల కమిటీ నాయకులు నూప భాస్కర్, కొర్సా రామకృష్ణ, కిషోర్, అలాగే న్యూడెమోక్రసీ నాయకులు చంద్రారెడ్డి (సాగర్) బృందం క్రాంతికి జోహార్లు అర్పించారు. దిశ పత్రిక రాష్ట్ర టీం సభ్యులు, ఉమ్మడి జిల్లా జర్నలిస్టులు భారీ సంఖ్యలో హాజరై తమ ప్రియతమ మిత్రుడికి కన్నీటి వీడ్కోలు పలికారు. చిన్నతనం నుంచే కమ్యూనిజం భావజాలంతో పెరిగిన క్రాంతి, తొలుత న్యూడెమోక్రసీలో, అనంతరం మావోయిస్టు పార్టీలో చేరి దండకారణ్యంలో సుదీర్ఘకాలం గెరిల్లా పోరాటం చేశారు. అనంతరం ప్రజాజీవనంలోకి వచ్చి జర్నలిజం వైపు మళ్లారు.



ప్రస్తుతం 'దిశ' పత్రికలో పనిచేస్తూ ములకలపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, భవన నిర్మాణం కోసం అలుపెరగని పోరాటం చేశారు. ఆదివాసీ జీవన విధానం యూట్యూబ్ ఛానల్ ద్వారా గిరిజనుల ఆచారాలను ప్రపంచానికి పరిచయం చేసిన పరిశోధనాత్మక హృదయం నేడు ఆగిపోయింది. కొండకోనల్లో తిరుగుతూ అడవి బిడ్డల సమస్యలపై ఆయన రాసిన కథనాలు ఎంతోమందికి స్ఫూర్తినిచ్చాయి. ఆయన మరణంతో ఆదివాసీలు ఒక బలమైన గొంతుకను కోల్పోయారు. క్రాంతి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పలువురు వక్తలు పేర్కొన్నారు.

## రతంగ్ పాండురెడ్డి నీ సన్మానించిన మండల నాయకులు



నారాయణపేట ఏప్రిల్ 1:లోకల్ గైడ్ : బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన కే.రతంగ్ పాండ్ రెడ్డినీ బుధవారం మండల నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు జ్యోతి సాయిబన్న,మండల నాయ కులు వెంకట్ రాములు, బాలరెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాసులుగణప ,సర్పంచులు చంద్ర శేఖర్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకకు పేటకు చీకోటి ప్రవీణ్ రాక



నారాయణపేట ఏప్రిల్ 1:లోకల్ గైడ్ :నారాయణపేట జిల్లా కేంద్రం లో హనుమాన్ జయంతి సందర్భంగా ఈ నెల 2న సాయంత్రం బారంబావి నుంచి నిర్వహించనున్న వీర హనుమాన్ శోభాయాత్రకు ముఖ్య అతిథిగా చికోటి ప్రవీణ్, మదన్ గుప్తా హాజ రవుతున్నట్లు విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ నాయకు లు కన్న శివకుమార్, ప్రవీణ్, శ్రవణ్, ప్రకాష్ భట్టాడ్, సందీప్ తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ గురువారం సాయంత్రం నిర్వ హించే వీర హనుమాన్ శోభా యాత్రకు జిల్లా కేంద్రంలోని అన్ని వార్డుల నుంచి, బస్తీల నుంచి పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. శోభాయాత్ర అనంతరం గొడుగు గేరీ హనుమాన్ మందిరం వద్ద సభ ఉంటుం దన్నారు. కాషాయ ధ్వజాల తో ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఆపదలో అండగా సీఎం రిలీఫ్ ఫండ్ 179 మందికి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



జడ్చర్ల/మిడ్జిల్ , ఏప్రిల్ 01:(లోకల్ గైడ్ ):ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ (జవీ=ఖీ) కీలక పాత్ర పోషిస్తోందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బుధవారం జడ్చర్ల నియోజకవర్గ పరిధిలోని పలు మండలాలకు చెందిన మొత్తం 179 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, అనారోగ్యం వంటి అత్యవసర పరిస్థితుల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటాయని, అలాంటి సమయంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించే సహాయం వారికి పెద్ద ఊరటనిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా పారదర్శకంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఇలాంటి సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం పేదల పట్ల తన నిబద్ధతను చాటుకుంటోందని, భవిష్యత్తులో కూడా మరింత మంది లబ్ధిదారులకు సహాయం అందించేందుకు చర్యలు కొనసాగుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాల విద్యార్థుల ప్రతిభా పురస్కారం! అశ్వారావుపేటలో ఘనంగా సన్మానం! ప్రధాని ప్రశంసలు పొందిన రఘువీర్ రెడ్డికి గౌరవం



అశ్వారావుపేట, లోకల్ గైడ్ :స్థానిక వ్యవసాయ కళాశాల విద్యార్థులు జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను చాటుతూ కళాశాల కీర్తిని దశదిశలా వ్యాపింపజేస్తున్నారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె. హేమంత కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం కళాశాల ప్రాంగణంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా అభినందించిన కే. రఘువీర్ రెడ్డిని ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. గ్రామీణ అభివృద్ధి లేదా నూతన ఆవిష్కరణల్లో రఘువీర్ చూపిన చొరవను ప్రధాని గుర్తించడం కళాశాలకే గర్వకారణమని డీన్ పేర్కొన్నారు. ఢిల్లీలో విజయవంతంగా ప్రజెంటేషన్ ఇచ్చిన రెండో సంవత్సరం విద్యార్థిని ఎస్. సాత్వికను డీన్ సన్మానించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన రెండో సంవత్సరం విద్యార్థి మహర్షి వేద వ్యాస్ ను కూడా ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. డా. హేమంత కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, సామాజిక స్పృహతో పాటు వక్తృత్వ, నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించడమే విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు ఇచ్చే నిజమైన గౌరవమని ఆయన అన్నారు. వివిధ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులందరినీ ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి. స్రవంతి, డాక్టర్ పి. ఝాన్సీ రాణితో పాటు సీనియర్ అధ్యాపకులు డాక్టర్ నాగాంజలి, డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ జంబమ్మ, డాక్టర్ శిరీష, డాక్టర్ దీపక్ రెడ్డి మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మధుమేహం, రక్తపోటు ఉబకాయం నివారణకు ఆహారం అలవాట్లు, రోజువారి వ్యాయామమే మార్గం

–జీమ్స్ హాస్పిటల్ హోమియోపతి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సురేఖ.



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): మధుమేహం, రక్తపోటు, ఉబకాయం నివారణకు రోజువారి ఆహారపు అలవాట్లలో మార్పులు, వ్యాయామం ఎంతో అవసరమని జిమ్స్ హాస్పిటల్ హోమియోపతి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సురేఖ సూచించారు. బుధవారం బుద్వేల్ లోని అరుంధతి వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ లో హోమియోపతి దినోత్సవ వారోత్సవాల సందర్భంగా జిమ్స్ హోమియోపతి మెడికల్ కాలేజ్ & హాస్పిటల్ ముచింతల్ వారి ఆధ్వర్యంలో ఉచిత హోమియోపతి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ శిబిరంలో మధుమేహం, రక్తపోటు, ఊబకాయం వ్యాధిగ్రస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎత్తు, బరువు, రక్తపోటు, షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత హోమియోపతి మందులు పంపిణీ చేశారు. డాక్టర్ సురేఖా రావు మార్గదర్శకత్వంలో పీజీ స్కాలర్స్, ఇంటర్న్స్ బి హెచ్ ఎం ఎస్ విద్యార్థుల బృందం ఈ శిబిరంలో సుమారు 60 మంది లబ్దిదారులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వైద్య సలహాలు అందించారు.మధుమేహం, రక్తపోటు, ఊబకాయం నివారణకు సరైన ఆహారపు అలవాట్లు, రోజువారీ వ్యాయామం, తక్కువ ఉప్పు, తక్కువ చక్కెర తీసుకోవడం, ఆకుకూరలు, చక్కర లేని పండ్లు ఎక్కువగా తీసుకోవడం వంటి సూచనలిచ్చారు. నిత్యం జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా ఈ వ్యాధులను నియంత్రించవచ్చని, అలాగే ఎవరైనా ఎలాంటి అనారోగ్యం ఉన్న ప్రతీ బుధవారం కమ్యూనిటీ హాల్ వచ్చి సంప్రదించాలని వైద్యులు అసోసియేట్ ప్రొఫ్ డాక్టర్ సురేఖ రావు తెలిపారు. ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడం, హోమియోపతి వైద్య విధానంపై విశ్వాసం పెంచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.

## కార్మిక హక్కులపై కేంద్ర ప్రభుత్వ దాడి 4 లేబర్ కోడ్లు వెంటనే రద్దు చేయాలి.

చట్టాల మార్పు కాదు కార్మిక హక్కుల అపహరన.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 1.(లోకల్ గైడ్) కేంద్ర ప్రభుత్వం నేటి నుండి అమలు చేయబోతున్న నూతన 4 లేబర్ కోడ్లు కార్మిక వర్గంపై తీవ్రమైన దాడి అని,ఇది చట్టాల మార్పు కాదు కార్మిక హక్కుల అపహరణ అని . ఈ కోడ్లు కార్మికుల శ్రమను చౌకగా మార్చి, పెద్ద కార్పొరేట్ సంస్థల లాభాల కోసం రూపొందించిన దోపిడీ విధానాలు మాత్రమేనని, దీనిని వ్యతిరేకిస్తూ జాతీయ పిలుపులో భాగంగా ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నల్లగొండ సుభాష్ విగ్రహం వద్ద "బ్లాక్ డే"గా పాటిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి సీఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరా రెడ్డి, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య, ఐఎఫ్ టియు జిల్లా అధ్యక్షులు బొల్గురి నరసింహ మాట్లాడుతూ కార్మిక హక్కులను రక్షించుకోవడం కోసం ప్రతి కార్మికుడు ఈ పోరాటంలో భాగస్వామి కావాలని పిలుపునిస్తున్నామన్నారు.పని గంటల పెంపు శ్రమ దోపిడీ పెరుగుదలకొత్త కోడ్ల ద్వారా పని గంటలను పెంచే అవకాశం ఉందన్నారు. ఇది కార్మికుల ఆరోగ్యం, జీవన నాణ్యతను దెబ్బతీస్తుందని, ఉద్యోగ భద్రత లేకపోవడం 300 మందికి లోపల ఉద్యోగులు ఉన్న సంస్థల్లో ప్రభుత్వం అనుమతి లేకుండా ఉద్యోగాలను తొలగించే స్వేచ్ఛ ఇవ్వడం ద్వారా ఉద్యోగ భద్రత పూర్తిగా నశిస్తుందన్నారు. యూనియన్ హక్కులపై పరిమితులు పెట్టారని కార్మిక సంఘాలను ఏర్పాటు చేయడం, సమ్మె చేయడం వంటి హక్కులను పరిమితం చేస్తూ కార్మికుల స్వరాన్ని అణచివేయడం జరుగుతోందన్నారు. కాంట్రాక్ట్ వ్యవస్థ పెరుగుదలపర్మినెంట్ ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్ట్ ఉద్యోగాలను ప్రోత్సహించడం ద్వారా కార్మికులను అస్థిర జీవితానికి నెట్టివేస్తున్నారన్నారు. వేతనాలు, సంక్షేమంపై దెబ్బమినిమమ్ వేతనాలు, బోనస్, సామాజిక భద్రత వంటి అంశాలను బలహీనపరచి కార్మికుల హక్కులను తగ్గిస్తున్నారన్నారు .అందుకే కేంద్ర ప్రభుత్వంను వెంటనే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, పాత కార్మిక చట్టాలను బలోపేతం చేయాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత, గౌరవప్రద వేతనాలు కల్పించాలని, కాంట్రాక్ట్ వ్యవస్థను తగ్గించి పర్మినెంట్ ఉద్యోగాలను పెంచాలియూనియన్ హక్కులను పూర్తిగా రక్షించాలని డిమాండ్ చేస్తున్నదన్నారు. ఈ లేబర్ కోడ్లు కార్మికుల భవిష్యత్తుపై దాడి అని . ఇది కేవలం చట్టాల మార్పు కాదని కార్మిక హక్కుల అపహరణ. కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా, కార్మిక హక్కుల రక్షణ కోసం ఐక్యంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు.ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి సలీం, ఐ ఎన్ టి యు సి జిల్లా కార్యదర్శి సుంకిశాల వెంకన్న, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి దొనకొండ వెంకన్న, ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మిడి నగేష్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండేపల్లి సత్తయ్య, అవుట రవి, వివిధ సంఘాల నాయకులు ఏం నందం, సంబి రెడ్డి, యూసుఫ్,నాగరాజు, నరసింహ ,సీతరాములు ,శంకర్, ఇందూరి సాగర్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో శ్రేష్ఠతకు ప్రోత్సాహం..ప్రతిభావంతులైన విద్యార్థులకు 'ఏస్ అవార్డులు-2026' ప్రదానం





పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శ్రేష్ఠతకు పట్టంకట్టి, ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బుధవారం ఘనంగా 'ఏస్ అవార్డులు- 2026' కార్యక్రమాన్ని నిర్వహించింది. ఉత్సాహ భరితమైన ప్రాంగణ జీవితాన్ని ప్రతిబింబిస్తూ, విద్యార్థుల శ్రేష్ఠత, ఆవిష్కరణలు, సంపూర్ణ విజయాలను ఈ సందర్భంగా ఘనంగా వేడుకగా జరుపుకున్నారు. ఈ అవార్డుల ద్వారా విద్య, సాంస్కృతిక, క్రీడా రంగాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించారు. ఆవిష్కరణ, సాంకేతికత, సృజనాత్మక శ్రేష్ఠత, సామాజిక ప్రభావం, నాయకత్వం వంటి విభాగాలలో విశిష్ట ప్రతిభ కనబర్చిన వారికి అవార్డులు అందజేశారు. అదనంగా, ఉత్తమ అథ్లెట్ (యువతీ-యువకులు), 'టీమ్ ఆఫ్ ది ఇయర్', వర్ధమాన క్రీడా ప్రతిభ, క్రీడా ప్రదర్శనలో శ్రేష్ఠత వంటి విభాగాలలో క్రీడాకారుల ను సత్కరించడం ద్వారా క్రీడా రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. విద్యార్థి క్లబ్బులు, ప్రత్యేక ఆసక్తి సమూహాలు (ఎస్ఐజీఎస్) తమ సృజనాత్మకత, సమిష్టి కృషి, ప్రాంగణ భాగస్వామ్యానికి చేసిన సేవలకు గుర్తింపుగా ప్రత్యేక ప్రశంసలు అందించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను మరింతగా పెంపొందించడంపై గీతం దృష్టి సారించింది. ఈ సందర్భంగా గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ పాల్గొని విజేతలకు అవార్డులు ప్రదానం చేసి అభినందించారు. స్టూడెంట్ లైఫ్ మేనేజర్ ఫిజా అహ్మద్, స్పోర్ట్స్ మేనేజర్ సూరజ్ వాడపల్లి కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. విద్యతో పాటు సహ-పాఠ్య రంగాలలోను శ్రేష్ఠతను ప్రోత్సహిస్తూ, భవిష్యత్తుకు సిద్ధమైన సమగ్ర వ్యక్తిత్వాలను తీర్చిదిద్దాలనే గీతం నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబించింది. అవార్డు గ్రహీతల స్ఫూర్తిదాయక కథలు ఇతర విద్యార్థులలో ప్రేరణ, లక్ష్యసాధన పట్ల ఆసక్తిని పెంపొందించాయి.

# నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండలంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సుడిగాలి పర్యటన

ప్రభుత్వ సంస్థల తనిఖీ.

ప్రభుత్వ పథకాల అమలుపై క్షేత్రస్థాయిలో సిబ్బందికి సూచనలు.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 1.(లోకల్ గైడ్). ఉపాధి హామీ పనులు చేసే చోట కూలీలకు నీడతోపాటు, తాగునీరు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని ఆదేశించారు.వన మహోత్సవం కింద రానున్న వర్షాకాలంలో మొక్కలు నాటేందుకుగాను అన్ని గ్రామాలలో మొక్కలు నాటే స్థలాలను గుర్తించాలని, నర్సరీలలో పెంచుతున్న మొక్కల గురించి గ్రామసభలలో ప్రజలకు తెలియజేసి వారి అభిప్రాయాలను తీసుకోవాలని సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండలం, వల్లాల, అడ్లూరు గ్రామాలలో పర్యటించి పలు ప్రభుత్వ సంస్థలను,ప్రభుత్వ పనులను





తనిఖీ చేశారు. ముందుగా వల్లాల గ్రామంలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పెంచుతున్న వనమహోత్సవం నర్సరీని తనిఖీ చేశారు. నర్సరీలో పెంచుతున్న మొక్కలు,వాటి రకాలు, గ్రామపంచాయతీ ద్వారా వాన కాలంలో నాటనున్న మొక్కల టార్గెట్, మొక్కలు నాటే స్థలాల గుర్తింపు, గృహాలకు పంపిణీ చేసే మొక్కలు, జియో ట్యాగింగ్ తదితర వివరాలన్నింటిని ఏపీఎం శంకరయ్య ,ఏపీవో జంగమ్మ, వన సేవకుడు తంబయ్య ద్వారా అడిగి తెలుసుకున్నారు. నర్సరీలో పెంచుతున్న మొక్కలకు ఎప్పటికప్పుడు నీరు పోస్తూ సంరక్షించాలని, నర్సరీలో పెంచుతున్న మొక్కల విషయాలను గ్రామసభలో గ్రామస్తులకు చదివి వినిపించి వారి అభిప్రాయం సేకరించి గ్రామానికి అవసరమైన మొక్కలను పెంచేందుకు ప్రణాళిక రూపొందించాలని, వానకాలంలో నాటనున్న మొక్కలకు ముందే స్థలాలను గుర్తించి ప్రణాళిక రూపొందించాలని, గ్రామానికి నిర్దేశించిన 13800 మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అనంతరం పక్కనే ఉన్న పల్లె ప్రకృతి వనాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి గ్రామస్తుల ఉదయం నడకకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం వల్లాల గ్రామ చెరువులో ఉపాధి హామీ పథకం కింద కూలీలు ఫిష్ పాండ్ తవ్వుతుండగా తనిఖీ చేశారు. కాగా ఉపాధి హామీ పథకం కింద 6 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 3000 పని దినాలు కల్పించేందుకు ఫిష్ పాండ్ పనులు చేపట్టగా, కూలీలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతమంది వస్తున్నారని? పని ఎప్పుడు ప్రారంభించారని? మెజర్మెంట్ ఎంత తీసుకున్నారని? అడిగారు. ఎండలకు పనిచేయలేకపోతున్నామని కూలీలు జిల్లా కలెక్టర్ కు తెలుపగా ఉదయం వచ్చి పని చేసుకోవాలని, తక్కువ పని చేస్తే తక్కువ వేతనం వస్తుందని, అలా కాకుండా ఎక్కువ పనులు చేసుకున్నప్పుడు ఎక్కువ వేతనం వచ్చేలా చూడాలని ఫిష్ పాండ్ తో పాటు, ఫీడర్ ఛానల్ ,ఇతర పనులు చేసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మస్టర్, ఇతర రిజిస్టర్లను పరిశీలించారు .ఉపాధి హామీ పనులు చేసే చోట కూలీలకు నీడతోపాటు, తాగునీటిని కల్పించాలని డిఆర్డిఓ శేఖర్ రెడ్డిని ఆదేశించారు.ఆ తర్వాత జిల్లా కలెక్టర్ గ్రామంలో కట్టగూరు సుధారాణి అనే లబ్ధిదారు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు.అనంతరం గ్రామపంచాయతీని సందర్శించి ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం నిర్వహించనున్న గ్రామ సభకు సంబంధించి సర్పంచి తిరుపతమ్మ, పంచాయతీ కార్యదర్శి, ఇతర అధికారులతో చర్చించారు. గ్రామసభకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, గ్రామ అధికారులు అందరికీ తెలియజేయాలని, అదేవిధంగా సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు అందర్నీ గ్రామసభకు ఆహ్వానించాలని, మినిట్స్ రికార్డు చేయాలని ,గ్రామ సభలో ఏమైనా గ్రామ సమస్యలు ఉన్నట్లయితే చర్చించాలని తెలిపారు.కాగా గ్రామానికి సంబంధించి పాఠశాల సమస్యను, విద్యుత్ సమస్యను , పాత బిల్లుల విషయాన్ని సర్పంచ్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం జిల్లా కలెక్టర్ గ్రామంలో ఉన్న తెలంగాణ మోడల్ స్కూల్ ను సందర్శించి యోగ తరగతి గదిని తనిఖీ చేశారు. పాఠశాలలోని తాగునీటి ఆరో ప్లాంట్ పనిచేయడం లేదని తెలుసుకొని తక్షణమే మరమ్మతులు చేయించాలని, పిఎంసి బోర్డు ఏర్పాటు చేయాలని, డ్యూయల్ డెస్కులను తక్షణమే ఫిట్ చేయించాలని ప్రిన్సిపల్ కృష్ణమోహన్ ను ఆదేశించారు. అనంతరం వంటగదిని, డైనింగ్ ను పరిశీలించి కట్టెలపై వంట వండుతుండడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ తక్షణమే కట్టెల ద్వారా వండడాన్ని నిలిపివేసి గ్యాస్ పై వండాలని వంట మనుషులను, పాఠశాల ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. తెలంగాణ మోడల్ స్కూల్ పిఎం శ్రీ కింద చేపట్టినందున మోడల్ స్కూల్ గా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని కలెక్టర్ ఆదేశించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ ఇదే మండలంలోని అడ్లూరు గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి కేంద్రంలో ఉన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, శామ్,మామ్ పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అంగన్వాడీ కేంద్రాన్ని ప్రైవేటు భవనంలో నిర్మిస్తుండగా ప్రభుత్వము ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా అంగన్వాడి కేంద్రం మంజూరు చేసిందని తెలుసుకొని తక్షణమే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలతో మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యానికి జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పారు. కేంద్రంలోని స్టాక్ రిజిస్టర్ లను, గుడ్లు, బియ్యం, ఆయిల్ తదితర వంట సరుకులను తనిఖీ చేశారు. అనంతరం ఇదే గ్రామంలో నిర్మాణంలో ఉన్న గ్రామ సమాఖ్య భవనాలను తనిఖీ చేశారు . గతంలో గ్రామానికి 50 డబుల్ బెడ్ రూమ్ లు మంజూరు కాగా, 25 మాత్రమే పూర్తయ్యాయని, తక్కినవి ఆగిపోవడాన్ని సర్పంచ్ లక్ష్మి ,వెంకట్ రెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే మిషన్ భగీరథ నీరు సగం గ్రామానికి వస్తున్నదని, సమస్యను పరిష్కరించాలని కోరారు.గ్రామ సమాఖ్య భవనానికి ఎస్ బి ఎంలో టాయిలెట్లు మంజూరు చేయాలని డిఆర్డిఓ ను కలెక్టర్ ఆదేశించారు.ఎంపీడీవో జ్యోతిలక్ష్మి, తహసిల్దార్ వరప్రసాద్, వల్లాల పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య, ఎంఈఓ సైదులు, తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణమోహన్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## అహింస మార్గంతో ప్రపంచానికి శాంతి సందేశం ఇచ్చిన మహావీరుడు

–మహావీరుడి బోధనలు సమాజానికి మార్గదర్శకం

మహావీర్ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన..మిరియాల రాఘవరావు, ప్రీతం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అహింస, సత్యం, సమానత్వం అనే విలువలతో సమాజాన్ని మార్గనిర్దేశం చేసిన వర్ధమాన మహావీరుడు జీవిత సందేశం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని సీనియర్ కాంగ్రెస్ నాయకులు మిరియాల రాఘవరావు, మిర్యాల ప్రీతం పేర్కొన్నారు. మహావీర్ జయంతి సందర్భంగా ఆయన ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..2026 సంవత్సరంలో మహావీర్ జయంతి ఏప్రిల్ 2 (గురువారం) న జరుపుకుంటారని తెలిపారు. మహావీరుడు క్రీస్తుపూర్వం 6వ శతాబ్దానికి చెందిన మహానుభావుడని చెప్పారు. ఆయన జననం ప్రస్తుత బీహార్ రాష్ట్రంలోని కుందగ్రామంలో జరిగింది. మహావీరుడు జైన మతంలోని 24వ తీర్థంకరుడిగా గుర్తింపు పొందారు. బాల్యం నుంచే ఆధ్యాత్మికతపై ఆసక్తి కలిగిన మహావీరుడు, 30 ఏళ్ల వయస్సులో రాజసుఖాలను త్యజించి సన్యాస జీవితాన్ని స్వీకరించారు. దీర్ఘకాలం తపస్సు చేసి జ్ఞానం పొందిన ఆయన, అహింస మార్గాన్ని ప్రపంచానికి పరిచయం చేశారు. "మహావీరుడి బోధనలు, సమాజానికి మార్గదర్శకం" మహావీరుడు అహింస, సత్యం, అస్తేయం, బ్రహ్మచర్యం, అపరిగ్రహం అనే ఐదు ప్రధాన సూత్రాలను ప్రజలకు బోధించారు. ప్రతి జీవికి సమాన హక్కులు ఉన్నాయని, చిన్న జీవులకైనా హాని చేయకూడదని ఆయన ఉపదేశించారు. ఈ బోధనలు సమాజంలో శాంతి, సహనాన్ని పెంపొందించేందుకు కీలకంగా మారాయి. "సమాజంపై మహావీరుడి ప్రభావం" మహావీరుడి సిద్ధాంతాలు భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా శాంతి, అహింసా విలువలకు బాటలు వేసాయి. ముఖ్యంగా మహాత్మా గాంధీ వంటి మహనీయులు కూడా ఆయన బోధనలతో ప్రభావితమై అహింస మార్గాన్ని అనుసరించడం విశేషం. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న హింస, అసహనం నేపథ్యంలో మహావీరుడి బోధనలు మరింత అవసరమని మిరియాల రాఘవరావు, ప్రీతం తెలిపారు. ఆయన ఆలోచనలు ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణలో పెట్టినప్పుడు మాత్రమే సమాజంలో నిజమైన శాంతి నెలకొంటుందని అన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం!

కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి.....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్01(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో నిర్వహించేందుకు కళాశాల యంత్రాంగం కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం కళాశాలలో అన్ని విభాగాల పీజీ, యూజీ విభాగాధిపతులు, ఎన్ఎస్ఎస్, ఎన్సిసి సమన్వయకర్తలతో సమావేశం జరిగింది.ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ మొత్తం 94 కార్యక్రమాలు విభిన్న రంగాల్లో ప్రజా పాలనకు సంబంధించిన కార్యక్రమాలను అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యతా భావం పెంపొందించడం తో పాటు ప్రజా సమస్యలపై అవగాహన పెంచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ ప్రణాళికలో భాగంగా ప్రతి విభాగం తన ప్రత్యేకతకు అనుగుణంగా వర్క్‌షాప్‌లు, విస్తరణ ఉపన్యాసాలు, పాఠ్య ప్రణాళిక రూపకల్పన, క్లాస్‌రూమ్ మరమ్మతులు, కార్యాలయ నిర్వహణ మెరుగుదల, గ్రంథాలయ ప్రదర్శనలు, పరిశుభ్రత కార్యక్రమాలు, చెట్ల నాటకం వంటి పలు కార్యక్రమాలను చేపట్టాలని ప్రిన్సిపల్ సూచించారు. అధ్యాపకులు, విద్యార్థులు కలిసి సమన్వయంతో ఈ కార్యక్రమాలను అమలు చేస్తే సమాజానికి ఉపయోగకరమైన ఫలితాలు సాధ్యమవుతాయని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమాన్ని జూన్ 12వ తేదీ వరకు నిరంతరంగా నిర్వహించేలా విభాగాల వారీగా ప్రణాళికలు సిద్ధం చేసి, క్రమబద్ధంగా అమలు చేయాలని అన్ని విభాగాల అధిపతులకు ఆమె దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, సహాయక రిజిస్ట్రార్ శ్రీలత, వివిధ విభాగాల అధిపతులు పాల్గొని కార్యక్రమ నిర్వహణపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కళాశాల స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను విజయవంతంగా అమలు చేయడానికి అందరూ సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు.

## వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ప్రారంభం





పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కేజీఆర్ సర్కిల్ సమీపంలో నరేగూడెం భూపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం వేసవికాలంలో ఇలాంటి చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చడం ఎంతో స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు. సామాజిక సేవలో భాగంగా ప్రజలకు ఉపశమనం కలిగించే కార్యక్రమాలను మరింత విస్తరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, మంజుల ప్రమోద్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, చౌటకూరి మహిపాల్ రెడ్డి, గాజమైన నరసింహ, సోనాయిల యాదగిరి, తలారి యాదగిరి, అలాగే పార్టీ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ నిర్మల్ డిపోను సందర్శించిన నూతన ఆర్.ఎం.విజయబాను..




నిర్మల్ జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్) .. ఏప్రిల్..1ఆర్టీసీ ఆదిలాబాద్ రీజియన్ కు నూతనంగా బదిలీపై వచ్చిన రీజినల్ మేనేజర్ విజయబాను ను నిర్మల్ డిపో మేనేజర్ కే.పండరి శాలువతో సత్కరించి బొకే ఇచ్చి ఘనంగా సన్మానించారు.ఇటీవలే ఆదిలాబాద్ నుండి భవానీ ప్రసాద్ వరంగల్ కు బదిలీ పై వెళ్లారు. ఆయన స్థానంలో వరంగల్ ఆర్.ఎం.విజయబాను ఆదిలాబాద్ రీజియన్ కు బదిలీ పై వచ్చారు.నిర్మల్ డిపో అభివృద్ధి గురించి అడిగి తెలుసుకున్నారు.పలు రికార్డులు పరిశీలించినారు.కార్యక్రమములో ఆదిలాబాద్ రీజినల్ మేనేజర్ ( ఓ) శ్రీ హర్ష రీజినల్ మేనేజర్ ( ఎమ్) రామయ్య, రీజినల్ సహాయ మేనేజర్ రాజశేఖర్, నిర్మల్ అసిస్టెంట్ ఇంజనీర్ ( ఎమ్) నవీన్ కుమార్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కన్నీటి సముద్రమైన తిమ్మంపేట! తమ్ముడి పాడె మోసిన మాజీ ఎమ్మెల్యే తాటి!

నా నీడలా ఉండే వ్యక్తి ఇక లేడంటూ కన్నీరుమున్నీరైన తాటి వెంకటేశ్వర్లు

అంతిమయాత్రలో స్వయంగా డప్పు వాయించిన మాజీ ఎమ్మెల్యే



అశ్వారావుపేట, లోకల్ గైడ్ :అక్షరం ఆగింది, పోరాటం నిలిచింది. అడవి బిడ్డల గొంతుక శాశ్వతంగా మూగబోయింది! ములకలపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ పోతుగంటి క్రాంతి అంతిమయాత్ర సోమవారం తిమ్మంపేటలో అత్యంత భావోద్వేగ భరితంగా సాగింది. తన నీడలా వెన్నంటి ఉండే వ్యక్తిని కోల్పోయిన ఆవేదనలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు కన్నీరుమున్నీరయ్యారు. పాడె మోసి డప్పు కొట్టి క్రాంతి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన తాటి వెంకటేశ్వర్లు, ఆ కుటుంబ సభ్యులను ఓదారుస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. అంతిమయాత్రలో రాజకీయ హోదాను పక్కన పెట్టి, ఒక అన్నగా క్రాంతి పాడెను తన భుజాన మోశారు. అనంతరం అంతిమయాత్ర పొడవునా డప్పు కళాకారులతో కలిసి డప్పు వాయిస్తూ తన ప్రియతమ అనుచరుడికి వీడ్కోలు పలికారు.నా కుడి భుజం విరిగిపోయిందిఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అత్యంత ఆవేదన చెందారు. క్రాంతికి నాకు మధ్య ఉన్నది కేవలం పరిచయం కాదు, అది ఒక పేగు బంధం. నేను ఎక్కడికి వెళ్లినా నా నీడలా నా వెంటే ఉండేవాడు. నా ప్రతి ప్రజా పోరాటంలో, ప్రతి కార్యక్రమంలో క్రాంతి ఉండాల్సిందే. నా కుడి భుజం లాంటి తమ్ముడిని కోల్పోయాను. ఈ లోటును ఎవరూ పూడ్చలేరు అంటూ కన్నీటి పర్యంతమయ్యారు.అడవి బాట నుండి అక్షర పోరాటం వరకుఅతిపిన్న వయసులోనే పీడిత ప్రజల కోసం అడవి బాట పట్టి, తుపాకీ పట్టిన క్రాంతి జనజీవన స్రవంతిలోకి వచ్చాక అక్షరాన్ని ఆయుధంగా మలిచారని తాటి కొనియాడారు. ములకలపల్లి ప్రజల గొంతుకగా, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఆదివాసీ జీవన విధానాన్ని ప్రపంచానికి చాటిచెప్పే క్రమంలో ఆయన పడిన తపన అజరామరమని పేర్కొన్నారు.తరలివచ్చిన జనవాహినితమ కష్టాల్లో తోడుండే వ్యక్తి ఇక లేదన్న వార్తతో చుట్టుపక్కల గ్రామాల ఆదివాసీలు, అడవి బిడ్డలు వేలాదిగా తరలివచ్చారు. జోహార్ క్రాంతి నీ ఆశయాలు అమరం అంటూ తిమ్మంపేట వీధులు నినాదాలతో మారుమోగాయి. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొని క్రాంతికి ఘన నివాళులర్పించారు.

# విభజన హామీలు అమలు చేయాలి..

తెలంగాణకు న్యాయం చేయండి

లోక్‌సభలో కేంద్రాన్ని నిలదీసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి

ఖమ్మం, పాలమూరును పట్టించుకోండి

భద్రాచలం నుంచి ఆంధ్రా లో కలిసిన నాలుగు

గ్రామపంచాయతీలను తిరిగి ఇచ్చేయండి

కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు చేసి, కేటీపీఎస్ విస్తరణ

పై దృష్టి సారించాలని గళమెత్తిన రామసహాయం



న్యూఢిల్లీ :లోకల్ గైడ్ :న్యూ ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం2014 అమలుపై ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్‌సభలో బుధవారం గళమెత్తారు. విభజన సమయంలో తెలంగాణ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. సంస్థాగత, ఆర్థిక, మౌలిక రంగాలకు సంబంధించిన పలు కీలక అంశాలను సభ దృష్టికి తీసుకువచ్చారు.హామీలు కాగితాలకే పరిమితం కావద్దువిభజన చట్టంలో తెలంగాణ అభివృద్ధి కోసం అనేక హామీలు, కట్టుబాట్లు ఉన్నప్పటికీ, వాటి అమలు ఇంకా పూర్తికాలేదని రఘురాం రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ హామీలు కాగితాలకే పరిమితం కాకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు.జాతీయ స్థాయి విద్యాసంస్థలు అవసరంతెలంగాణలో ఎన్ఐటి ఐఐఎస్ఇఆర్ సెంట్రల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికే ఉన్న విద్యాసంస్థలను జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లాలని సూచించారు.పారిశ్రామికాభివృద్ధి, ఐటీ విస్తరణఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధికి కేంద్రం మద్దతు ఇవ్వాలని, హైదరాబాద్ ఇప్పటికే ఐటీ హబ్‌గా ఉన్నందున దాన్ని మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఖమ్మం జిల్లా ప్రస్తావనమహబూబ్‌నగర్, ఖమ్మం వంటి వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి సెక్షన్ 94(2) కింద రావాల్సిన ఆర్థిక తోడ్పాటు ఇంకా పూర్తిగా అందలేదని పేర్కొన్నారు. ఈ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ఎప్పుడు..?సెక్షన్ 93 ప్రకారం బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు హామీ ఇంకా నెరవేరలేదని పేర్కొంటూ దీనిపై స్పష్టత ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు.నీటి వనరులపై న్యాయంగోదావరి, కృష్ణా నదులు తెలంగాణలోనే అత్యధికంగా ప్రవహిస్తున్నందున, రెండు రాష్ట్రాల్లో కృష్ణా, గోదావరి నది యాజమాన్య బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించాలని కోరారు.కేటీపీఎస్ కు సంబంధించి..కేటీపీఎస్ (ఖూూ) థర్మల్ పవర్ స్టేషన్‌కు అదనంగా 825 మెగావాట్ల సామర్థ్యాన్ని పునరుద్ధరించాలని సూచించారు.మౌలిక సదుపాయాల అభివృద్ధిరీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) కోసం.. అదనపు నిధులు కేటాయించాలని కోరారు.కొత్తగూడెంకు ఎయిర్ పోర్ట్ కావాల్సిందే..వరంగల్‌కు విమానాశ్రయం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, కొత్తగూడెం మరియు ఆదిలాబాద్/పెద్దపల్లి ప్రాంతాల్లో కూడా విమానాశ్రయాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరారు. భద్రాచలం గ్రామాల సమస్యపై..రెండో సవరణలో భద్రాచలం అసెంబ్లీ పరిధిలోని నాలుగు గ్రామ పంచాయతీలు ఆంధ్రప్రదేశ్‌లో విలీనం కావడంతో అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆ గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపాలని కేంద్రాన్ని కోరారు.ఏపీ సోదర, సోదరీమణులారా..అది బ్లాక్ డే కాదు..రెండు రాష్ట్రాల అభివృద్ధికి చక్కటి అవకాశంఆంధ్రప్రదేశ్ సోదర సోదరీమణులరా.. అని పేర్కొని ప్రత్యేకంగా విన్నపం చేస్తూ... రాష్ట్ర విభజనను ఒక చీకటి రోజుగా చూడవద్దని సూచించారు. ఇది రెండు రాష్ట్రాల అభివృద్ధికి గొప్ప అవకాశమని పేర్కొన్నారు.సమాన న్యాయం చేయాలి..ఆంధ్రప్రదేశ్‌కు అదనపు నిధులు ఇవ్వడంపై తమకు ఎటువంటి అభ్యంతరం లేదని, అయితే అదే విధంగా తెలంగాణ అభివృద్ధికి కూడా ఈ బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరారు. రెండు రాష్ట్రాలు సమానంగా అభివృద్ధి చెందేలా చూడాలని సూచిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

## ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు.



నిర్మల్ జిల్లా . ప్రతినిధి (లోకల్ గైడ్):ఏప్రిల్ ఈనెల నాలుగవ తేదీన (శనివారం) ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన, ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయంలో, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికైన కౌన్సిలర్లకు పార్టీల వారిగా సీటింగ్ ఏర్పాటు చేసి, త్రాగునీరు అందించాలని పేర్కొన్నారు. తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని వివరించారు. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టి, తొలిసారి ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయానికి వచ్చినందున అదనపు కలెక్టర్ ను, మున్సిపల్ కమిషనర్, తదితర అధికారులు శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో సీపీవో జీవరత్నం, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో రమాకాంత్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటరీలు యూనిఫామ్ లేని భారత సైనికులు

కేయూ ఈసీ మెంబర్ డాక్టర్ చిర్ర రాజు గౌడ్....వెల్లడి



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్01(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, ఎన్ఎస్ఎస్ వాలంటరీ అంటేనే యూనిఫామ్ లేని భారత సైనికులని కాకతీయ యూనివర్సిటీ ఈసీ మెంబర్ చిర్ర రాజు గౌడ్ అన్నారు. హాసన్ పర్తి మండలంలోని నాగారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి చిర్ర రాజు గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడారు. మదర్ తెరిసా, స్వామి వివేకానందుని జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, వ్యసనాల బారిన పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కేయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ, ప్రోగ్రాం ఆఫీసర్ డా.రాధిక, నాగారం గ్రామ సర్పంచ్ లావణ్య-సంతోష్ దంపతులు, గ్రామ కార్యదర్శి ప్రశాంతి, వార్డ్ మెంబర్ శ్రీవిద్య, కేయూ బయోటెక్నాలజీ విభాగం ఎన్ఎస్ఎస్ వాలంటరీస్ 50 మంది విద్యార్థులు 7 రోజులు వివిధ సేవా కార్యక్రమాలు చేయడం కోసం నాగారం గ్రామాన్ని ఎంచుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.

## ఫిర్యాదు దారులతో నిండి పోయిన భైంసా క్యాంపు ఆఫీస్

జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ ను కలిసి సమస్యలను విన్నవించుకునేందుకు భారీగా పోటెత్తిన ఫిర్యాదు దారులు



నిర్మల్ జిల్లా ప్రతినిధి..(లోకల్ గైడ్). ఏప్రిల్..1 ఈరోజు భైంసా క్యాంపు ఆఫీస్ లో నిర్వహించిన గ్రీవెన్స్ డే సందర్భంగా ఫిర్యాదు దారులు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ను కలిసి సమస్యలను విన్నవించుకునేందుకు ప్రజలు భైంసా ఎస్పీ క్యాంపు కార్యాలయానికి పోటెత్తారు.ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎస్పీకి తెలియజేయాలనే ఉద్దేశంతో భైంసా సబ్ డివిజన్ లోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో వారి సమస్యలను విన్నవించేందుకు భైంసా క్యాంపు రావడం జరిగింది. దీంతో క్యాంపు ఆఫీస్ మొత్తం ఫిర్యాదు దారులతో నిండి పోయింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్, ప్రతి ఒక్క ఫిర్యాదుదారుడి సమస్యను ఎంతో ఓర్పుతో, శ్రద్ధగా విని,సంబంధిత పోలీసు అధికారులకు వెంటనే విచారణ జరిపి, న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం లేకుండా పనిచేయాలని, బాధితులకు న్యాయం జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా తమ సమస్యలను నేరుగా వినిపించుకునే అవకాశం కల్పించినందుకు ఫిర్యాదుదారులు ఆనందం వ్యక్తం చేస్తూ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## అత్తా పూర్ సర్కిల్లో 2025-26వ ఆర్థిక సంవత్సరంలో రూ. 44.26 కోట్ల ఆస్తి పన్ను వసూల్.

మార్చ్ 31వ తేదీ ఒక్కరోజే రూ. 3.54 కోట్ల ఆస్తి పన్ను వాసులు. ఆస్తి పన్ను వసూలుకు కృషి చేసిన అధికారులు, సిబ్బందికి అభినందనలు. సకాలంలో ఆస్తి పన్ను చెల్లించిన అత్తాపూర్ సర్కిల్-20 ప్రజలకు ధన్యవాదములు - డిప్యుటీ కమీషనర్ సమ్మయ్య.



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో అత్తా పూర్ సర్కిల్ ల్లో రూ. 44.26 కోట్లు వసూలైనట్లు సర్కిల్ డిప్యూటీ కమీషనర్ సమ్మయ్య బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం 2024-25లో రూ.40.14 కోట్ల వసూళ్లు జరిగాయన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత సంవత్సరంలో రూ. 4.12 కోట్ల (సుమారు 10%) అదనంగా వాసులు చేయడం జరిగిందని వెల్లడించారు. అదే విధంగా మార్చ్ 31 వ తేదీన ఒక్క రోజులోనే రూ. 3.54 కోట్ల ఆస్తి పన్ను వసూళ్లు చేయడం విశేషమన్నారు. సకాలంలో ఆస్తి పన్ను చెల్లించిన అత్తాపూర్ సర్కిల్ ప్రజలందరికీ మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అదే విధంగా ఆస్తి పన్ను వసూళ్లలో అహర్నిశలు కృషి చేసిన అత్తా పూర్ సర్కిల్ ఏఎంసీలు, టీఐలు, బీసీలు ఇతర సిబ్బందిని అభినందిస్తున్నానన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2026-27లో, ఏప్రిల్ 1 వ తేదీ నుంచి 30 వ తేదీ వరకు ప్రభుత్వం 5% రాయితీ కల్పించిందని తెలిపారు. ఈ రాయితీ ప్రస్తుత సంవత్సరానికి సంబంధించిన చెల్లింపుదారులకు మాత్రమే వర్తిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరుతున్నామన్నారు.

## వ్యక్తిపై మూకుమ్మడిగా దాడి చేసిన కేసులో ఎనిమిది మందిని అరెస్ట్ చేసి జైలు కు పంపిన వన్ టౌన్ పోలీస్ లు.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 1 .(లోకల్ గైడ్)నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మార్చి 27,2026న ఒక వ్యక్తిపై మూకుమ్మడిగా దాడి చేసిన కేసులో ఎనిమిది మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం, డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్సైలు సతీష్, లచ్చి రెడ్డి మరియు సిబ్బంది ఈ కేసును ఛేదించారు.నిందితులను అదుపులోకి తీసుకుని పూర్తిస్థాయి విచారణ అనంతరం కోర్టులో హాజరుపరచగా, గౌరవ న్యాయస్థానం వారిలో ఇద్దరు మేజర్లను రిమాండ్‌కు (జైలుకు), మిగతా ఆరుగురు మైనర్లను జువెనైల్ హోమ్‌కు తరలించాలని ఆదేశించింది. ఈ కేసులో అత్యంత వేగంగా స్పందించి నిందితులను పట్టుకున్న సీఐ రాజశేఖర్ రెడ్డిని, ఎస్సైలను , సిబ్బంది అంజయ్య, అంజత్, సైదులు తదితరులను డీఎస్పీ శివరాం రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

**తల్లిదండ్రులకు పోలీస్ వారి విజ్ఞప్తి :-**

ఈ సందర్భంగా పోలీస్ శాఖ తరపున డీఎస్పీ శివరాం రెడ్డి తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు.రానున్న వేసవి సెలవుల్లో తమ పిల్లల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలి. వారు ఎవరితో తిరుగుతున్నారు, ఎక్కడికి వెళ్తున్నారు అనేది గమనించడం బాధ్యతగా భావించాలి.అలాగే బహిరంగ ప్రదేశాల్లో బర్త్ డే వేడుకలు, పార్టీల పేరుతో గుమిగూడటం, గొడవలకు దిగడం వంటి చర్యలను ప్రోత్సహించవద్దు.ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్ అతివేగంగా వాహనాలు నడపడం వంటి చట్టవిరుద్ధ పనులకు పిల్లలను అనుమతించకూడదు.ఇక నుండి నిరంతరము ప్రత్యేకంగా స్పెషల్ డ్రైవ్లు నిర్వహించి చట్ట వ్యతిరేకంగా ఎవరైనా కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లయితే పిల్లలతో పాటు తల్లిదండ్రుల పై కూడా చర్య ఉంటుందని అలాగే నిరంతరం నిఘ పెడుతూ, విస్తృతంగా వాహన తనిఖీలు, నాఖాబంది కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ కోరారు.

## అభివృద్ధిలో కాజీపేట రూపురేఖలు మారుస్తాం: ఎమ్మెల్యే నాయిని



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్01(లోకల్ గైడ్ న్యూస్): బుధవారం రోజున వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని కాజీపేట ప్రాంతాన్ని అభివృద్ధిలో ముందంజలో నిలపాలని సంకల్పంతో ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. గత పాలనలో కాజీపేట తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి కొత్త దిశగా సాగుతోందని ఎమ్మెల్యే నాయిని స్పష్టం చేశారు.99 రోజుల ప్రణాళిక ప్రగతి పాలనలో భాగంగా,63వ డివిజన్ జూబ్లీ మార్కెట్ రోడ్డులో రూ.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో రాజకీయ ప్రయోజనాల కోసం శిలాఫలకాలు మాత్రమే ఏర్పాటు చేసి పనులు వదిలేసిన ఉదాహరణలు ఉన్నాయని విమర్శించారు. అయితే ప్రస్తుతం అలాంటి పరిస్థితులకు ముగింపు పలికి, శంకుస్థాపన చేసిన పనులను వేగంగా పూర్తి చేసే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. అభివృద్ధి పనులకు భారీగా నిధులు కేటాయిస్తూ, కాజీపేట రూపురేఖలను పూర్తిగా మార్చే దిశగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.కాజీపేటలో వైద్య రంగంలో కూడా నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టామని, ప్రజలు గత పాలనతో పోల్చి ప్రస్తుత ప్రభుత్వ పనితీరును అర్థం చేసుకోవాలని సూచించారు. కొంతమంది నాయకులు ఎన్నికల సమయంలో మాత్రమే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే డివిజన్, కాజీపేటబస్ స్టాండ్ వంటి అంశాలపై ఆందోళనలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. రాజకీయాలు,పార్టీలకు అతీతంగా అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని, ప్రజల మద్దతుతో కాజీపేటను ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో ప్రత్యేక దృష్టి సారించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అలాగే నియోజకవర్గానికి 3,500 ఇళ్లను కేటాయించగా, ప్రస్తుతం ప్రతి డివిజన్‌లో ఇళ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సయ్యద్ విజయశ్రీ రజాలి, జక్కుల రవీందర్ యాదవ్, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, మహమ్మద్ అంకుస్, రహమత్, కాజీపేట తహసిల్దార్ రాజు నాయక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక లేబర్ కోడ్ ల అమలును నిరసిస్తూ కాటేదాన్ చౌరస్తా లో సి ఐ టి యూ నాయకుల బ్లాక్ డే నిరసనలు.




రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): కార్మికుల హక్కులను కలరాసే కార్మిక లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిఐటియు రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, మైలార్దేవ్ పల్లి డివిజన్ కన్వీనర్ భాస్కర్ డిమాండ్ చేశారు. కేరళ ప్రభుత్వం అసెంబ్లీలో లేబర్ కోడ్ లను అమలు చేయొద్దని తీర్మానం చేసిన విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అసెంబ్లీలో లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ అమలుకు నిరసిస్తూ కాటేదాన్ చౌరస్తా లో ప్ల కార్డ్స్ లను ప్రదర్శిస్తూ రాస్తారోకో నిర్వహించి కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. యడం ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కార్మిక హక్కులను హరించే 4 లేబర్ కోడ్లు రద్దు చేయాలన్నారు. అదే విధంగా విద్యుత్ సవరణ బిల్లు-2022ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేరళ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేసి హామీ ఇచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే కాకుండా చేతల్లో కూడ అమలు చేయాలని కోరారు. ఈ అంశాన్ని అసెంబ్లీలో తీర్మానం చేస్తూ హామీ ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలనీ, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడంలో కార్మిక వర్గం ఐక్యంగా పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాటేదాన్ ఇండస్ట్రీ ఏరియా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ నాయకులు కిషోర్ కుమార్. శశికాంత్. దత్తు. ప్రవీణ్. సచిన్ మల్లేష్.. లక్ష్మణ్ .భాస్కర్.సయ్యద్ మజీద్. అలీ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు గుడ్ల పంపిణీ



మిడ్జిల్ ఏప్రిల్ 1:(లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండల పరిధిలోని పెద్దగుండ్ల తాండ గ్రామపంచాయతీ పరిధిలోని మార్లబాయి తండాలో గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అంగన్వాడి కేంద్రంలో కోడిగుడ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.పోషకాహార లోపం నివారణకు భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. గర్భిణీలు, బాలింతల ఆరోగ్య సంరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శైలజ, సర్పంచ్ రాజు నాయక్, ఉప సర్పంచ్ శ్రీను నాయక్, అంగన్వాడి కార్యకర్త మాధవి తదితరులు పాల్గొన్నారు.

## జన్ విశ్వాస్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా లోక్‌సభలో గళమెత్తిన వరంగల్ ఎంపీ కావ్య



న్యూఢిల్లీ/హనుమకొండ ప్రతినిధి ఏప్రిల్01(లోకల్ గైడ్ న్యూస్):జన్ విశ్వాస్ (సవరణ) బిల్లుపై లోక్‌సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ బిల్లు బాధ్యత, ప్రజా విశ్వాసంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశముందని ఎంపీ ఆందోళన వ్యక్తం చేశారు.బుధవారం పార్లమెంట్ చర్చలో పాల్గొన్న ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, చిన్నచిన్న నేరాలను డీక్రిమినలైజ్ చేయడం, వ్యాపార సౌలభ్యం పెంపు పేరుతో తీసుకొచ్చిన ఈ బిల్లు నియంత్రణ వ్యవస్థలను బలహీనపరిచే ప్రమాదం ఉందన్నారు. శిక్షలను తగ్గించడం, కొన్ని నేరాలను క్రిమినల్ పరిధి నుంచి సివిల్ పరిధికి మార్చడం వల్ల అమలు యంత్రాంగం బలహీనపడే అవకాశం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా ప్రజా ఆరోగ్యం, పర్యావరణం, వినియోగదారుల హక్కులకు సంబంధించిన రంగాల్లో దీని ప్రభావం తీవ్రంగా ఉండొచ్చని పేర్కొన్నారు.శిక్షలు తగ్గించడం ద్వారా మాత్రమే ప్రజా విశ్వాసం ఏర్పడదు అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. పారదర్శక పాలన, కఠిన బాధ్యతాయుత వ్యవస్థల ద్వారానే నిజమైన నమ్మకం ఏర్పడుతుందని తెలిపారు. ప్రతిపాదిత సవరణలు పెద్ద కార్పొరేట్ సంస్థలకు లాభదాయకంగా మారి, సాధారణ ప్రజల ప్రయోజనాలు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అదనంగా, బిల్లుపై విస్తృత స్థాయి చర్చలు, స్టేక్‌హోల్డర్లతో సంప్రదింపులు జరగలేదని పేర్కొంటూ, దీనిని పార్లమెంటరీ స్థాయి స్థాయీ సంఘానికి పంపాలని డిమాండ్ చేశారు. సంస్థాగత పర్యవేక్షణకు భంగం కలిగించే అంశాలను ప్రభుత్వం పునఃసమీక్షించాలని కోరారు.ప్రజా ప్రయోజనాల పరిరక్షణలో తమ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేస్తూ, సమతుల్యమైన, సంప్రదింపులతో కూడిన చట్ట నిర్మాణం అవసరమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు.

## సురభి వాణి దేవి జన్మదిన వేడుకలు

**సురభి ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ స్థాపకురాలు సురభి వాణి దేవి జన్మదినాన్ని కళాశాల ప్రాంగణంలో ఘనంగా కళాత్మకంగా జరుపుకున్నారు.**




కుత్బుల్లాపూర్ ఏప్రి 01() లోకల్ గైడ్ ప్రతినిధి :సురభి ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ స్థాపకురాలు అయిన సురభి వాణి దేవి జన్మదినాన్ని కళాశాల ప్రాంగణంలో ఘనంగా కళాత్మకంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సురభి అజిత మరియు విద్యార్థులు కలిసి ఆమెకు నివాళిగా ప్రత్యేక కళా ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో అప్లైడ్ ఆర్ట్స్, పెయింటింగ్, ఫోటోగ్రఫీ విభాగాలకు చెందిన విద్యార్థుల సృజనాత్మక కళాఖండాలు ప్రదర్శించబడ్డాయి.విద్యార్థులు తమ కళారూపాల ద్వారా సురభి వాణి దేవి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు సురభి.వాణి దేవి 50 ఏళ్ల క్రిందటి పెయింటింగ్స్ ను మళ్ళీ కొత్తగా చిత్రీకరించారు వాటిని వాణి కి ఒక బహుమానం లా అందచేశారు. ఇవి మాత్రమే కాకుండా ఏఐ ను ఉపయోగించి తన జీవిత చరిత్రను స్టోరీ బోర్డ్ రూపం లో తనకు బహుకరించారు విద్యార్థులు అందరు తమ తమ కలలను ప్రదర్శించి సురభి వాణి దేవి కి పలు రకాల బహుమానాలను అందచేశారు. వారి కళాఖండాలు ఆమె పట్ల ఉన్న గౌరవం, అభిమానాన్ని ప్రతిబింబించాయి.వాటిని చూసి సురభి వాణి దేవి చాలా ఆనంద పడ్డారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురభి అజిత విద్యార్థులను ఉత్తేజపరిచే ప్రసంగం చేస్తూ కళారంగంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రేరణనిచ్చారు. అనంతరం సురభి వాణి దేవి గారు మాట్లాడుతూ తన 35 ఏళ్ల కాలేజీ అనుభవం గుర్తుచేసుకుని చాలా ఆనంద పడ్డారు. విద్యార్థులు స్కెచ్చిన్ నుండి కొత్తగా వచ్చిన ఏఐ టెక్నాలజీ వరకు అన్ని రకాల కలలను చూపించినందుకు ఆనంద పడ్డారు.విద్యార్థులు తమ సృజనాత్మకతను పెంపొందించుకుని, కృషితో ముందుకు సాగాలని, కళ మరియు ఫోటోగ్రఫీ రంగాలలో కొత్త ఆవిష్కరణలు చేయాలని సూచించారు.ఈ వేడుక ఆనందోత్సాహాలతో నిండిన వాతావరణంలో జరిగింది. విద్యార్థులు, అధ్యాపకులు మరియు కళాభిమానులు కలిసి ఆమె సేవలను స్మరించుకున్నారు.కార్యక్రమం చివరలో సురభి వాణి దేవికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమం విజయవంతం చేశారు

## 46వ డివిజన్‌లో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



ఖమ్మం: లోకల్ గైడ్ : కార్పొరేషన్ పరిధిలోని 46వ డివిజన్‌లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ శంకుస్థాపన చేశారు. గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో సుమారు రూ.29.50 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో ఈ పనులు చేపడుతున్నారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం మంత్రి తుమ్మల గారి ముఖ్య లక్ష్యమని తెలిపారు. జూబ్లీ పుర, సారథి నగర్ ప్రాంతాల్లో అవసరమైన చోట్ల సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని, అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని కోరారు. అభివృద్ధి విషయంలో మంత్రి తుమ్మల గారు ఎలాంటి రాజీ పడరని ఆమె పేర్కొన్నారు.స్థానిక కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి మురికి కాల్వలు, సీసీ రోడ్ల నిర్మాణానికి సహకరిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ మరియు మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. పనులు నాణ్యంగా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేపట్టాలని సూచించారు. భవిష్యత్తులో డివిజన్‌ను మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, ఓబీసీ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, వివిధ సంఘాల ప్రతినిధులు, నాయకులు, ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మధ్యే సంక్షేమం
## నేరుగా లబ్ధిదారుల చేతికి కోట్ల చెక్కులు..

గత పాలనలో అర్జీలు దూరండ

ఇప్పుడు ప్రజల ముందే సంక్షేమం అందిస్తున్న ప్రజా ప్రభుత్వండ

చెక్కుల పంపిణీ లో ఎమ్మెల్యే నాయిని.



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్01(లోకల్ గైడ్ న్యూస్):బుధవారం హనుమకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా పారదర్శకంగా అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా హనుమకొండ, కాజీపేట మండలాలకు చెందిన మొత్తం 226 మంది లబ్ధిదారులకు రూ.2,26,26,216 విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అదేవిధంగా 176 మంది లబ్ధిదారులకు రూ.53,25,500 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం అంటే కేవలం పథకాల ప్రకటనలు కాదు, ప్రజల ముందే, వారి చేతుల్లోకి నేరుగా సహాయం అందించడం అని తెలిపారు. లబ్ధిదారులను స్వయంగా పిలిపించి, గౌరవప్రదంగా కూర్చోబెట్టి చెక్కులు అందించడం ద్వారా ప్రభుత్వం ప్రజలకు ఎంత చేరువలో ఉందో నిరూపిస్తున్నామని పేర్కొన్నారు.గత పాలనలో ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, అర్జీలు కూడా పట్టించుకునే పరిస్థితి లేకపోయిందని విమర్శించారు. కానీ ప్రస్తుతం ప్రతి అర్హుడికి సంక్షేమం చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజలందరికీ చేరవేసే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యంగా పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యమని తెలిపారు. ప్రజలు ప్రభుత్వంపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా,రానున్న ఎన్నికల్లో ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని సూచించారు.ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్లు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధుల ఆశీస్సులతో ఘనంగా వివాహ వేడుక



మిడ్జిల్ ఏప్రిల్ 1: (లోకల్ గైడ్ ):మండల కేంద్రానికి చెందిన పరుశవేదిమాధవి దంపతుల కుమార్తె వివాహం స్థానికంగా ఘనంగా జరిగింది. ఈ శుభవివాహానికి ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ వేర్వేరు సమయాల్లో హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ వధూవరులు ఆనందంగా, పరస్పర సహకారంతో జీవితాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేసి, సమాజంలో ఇలాంటి శు భకార్యాలు సానుకూల వాతావరణాన్ని తీసుకువస్తాయని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ కూడా నూతన దంపతులకు ఆశీస్సులు అందజేస్తూ, వారి భవిష్యత్తు సుఖశాంతులతో నిండాలని ఆకాంక్షించారు.వివాహ వేడుకకు స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై సందడి నెలకొల్పారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి బాద్మీ ధృవ, వెంకటయ్య, గౌస్, ఆదాం, ఉస్మాన్, జహీర్, శివ, నరసింహ గుప్తా, వెంకట్ రెడ్డి, రమేష్, విజయ్ గుప్తా, భాస్కరాచారి, సర్దార్, ఖాధర్, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.సాంప్రదాయబద్ధంగా నిర్వహించిన వివాహ కార్యక్రమాలు హాజరైన వారిని ఆకట్టుకున్నాయి. గ్రామంలో సామాజిక ఐక్యతను ప్రతిబింబించేలా అన్ని వర్గాల ప్రజలు ఒకే వేదికపై కలుసుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.మొత్తం మీద ఈ వివాహ వేడుక ప్రాంతంలో ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించగా, ప్రజాప్రతినిధుల హాజరు వేడుకకు మరింత విశిష్టతను తీసుకువచ్చింది.

# సకల మానవాళికి ప్రమాదం యుద్ధం
# సీ పీ ఎం కార్యదర్శి కే. నరేంద్ర




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 1 : అమెరికన్ సామ్రాజ్యవాదం, దురహంకార ఇజ్రాయిల్ దేశాలు కలిసి ఇరాన్ పై చేస్తున్న యుద్ధం సకల మానవాళికి కష్టాలను నష్టాలను ప్రమాదాన్ని తీసుకొని వచ్చిందని సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి కే నరేంద్ర ఆరోపించారు. పార్టీ సీనియర్ నాయకులు, గిరిజన హక్కుల పోరాట యోధుడు మాలో నాను నాయక్ 48వ వర్ధంతి సభ పార్టీ చీమలపాడు శాఖ కార్యదర్శి యనమనగండ్ల రవిబాబు అధ్యక్షతన జరగక కే నరేంద్ర మాట్లాడుతూ యుద్ధం ఇరాన్ కు మాత్రమే కాదని అమెరికాతో అంటగాగిన గల్ఫ్ దేశాలను సైతం తీవ్ర కష్టనష్టాలకు గురి చేస్తున్నదని దీనికి మద్దతు ఇవ్వడం ద్వారా మోడీ భారత దేశ స్వతంత్ర విధానాన్ని అమెరికా సామ్రాజ్యవాదానికి తాకట్టు పెట్టారని విమర్శించారు. హర్మిజ్ జల సంధి నుంచి భారత దేశ గ్యాస్ ఆయిల్ నౌకలను ఇరాన్ వదిలిపెట్టడం మోడీ యొక్క గొప్పతనంగా బిజెపి మూకలు చెప్పుకుంటున్నప్పటికీ భారతదేశంలోని ప్రజలు ఇరాన్ యుద్ధాన్ని ఇరాన్ పై యుద్ధాన్ని వ్యతిరేకించి సంఘీభావం తెలిపిన కారణంగానే వదిలేసామని ఇరాన్ ప్రకటించినది ఇది గమనించకుండా భాగాలు ఉండటం మానేయాలని విమర్శించారు. యుద్ధం కారణంగా భారతదేశంలో రైతులు కార్మికులు సమస్త ప్రజలు పెట్రోలు డీజిల్ గ్యాస్ కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీన్ని గమనించకుండా ప్రజలకు ఏ కష్టం కలగకుండా చూసుకున్నామని మోడీ చెప్పడం దుర్మార్గమని కె నరేంద్ర విమర్శించారు. వంటకి హోటల్స్ కి గ్యాస్ దొరకక ప్రజలు ఇబ్బంది పడుతుంటే కొరత లేదని చెప్పడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేయడమేనని తెలిపారు. ఈ కొరత వల్ల భవిష్యత్తులో రైతులకు కావలసిన ఎరువులు పురుగు మందులు తయారీ ఆగిపోతుందని వీటి కారణంగా బ్లాక్ మార్కెట్ చేసి కార్పొరేట్లు కోట్ల లాభాలు కూడగట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని అది పెట్రోలు డీజిల్ గ్యాస్ ద్వారా నిరూపితమైందని వీటికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు కాకుండా గ్రామ సభ తీర్మానం చేసిన వాటిని పక్కన పెట్టి అధికార పార్టీ నాయకులకు గెలిచిన సర్పంచుల ఇష్ట ఇష్టాలకు అనుగుణంగా మంజూరు చేయడం ఒక ఇంటికి 30 వేల నుండి 50 వేల రూపాయల వరకు గుంజుతున్నారని దీనివలన పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇలాంటి సమస్యలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచి పోరాటాలు నిర్వహించాలని అదే ప్రస్తుత కర్తవ్యం అని పిలుపునిచ్చారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లు కారేపల్లి మండలానికి ఇవ్వాలని ఈ బడ్జెట్ సమావేశంలోనే అందుకు సంబంధించిన తీర్మానం చేయాలని కే నరేంద్ర డిమాండ్ చేశారు.లేని ఎడల ప్రజలను సమీకరించి ఉధృత పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏరిపోతు భద్రయ్య జండా ఎగరవేశారు , తదనంతరం మన్యం బ్రహ్మయ్య పూలమాల వేశారు. ఈ కార్యక్రమం లో పార్టీ మండల కమిటీ సభ్యులు అజ్మీర శోభన్ బాబు వల్ల పోయిన కొండలరావు , రాచబంటి పుల్లయ్య శాఖ కార్యదర్శి సూరపాక సర్వయ్య , బానోత్ కిషన్ , ప్రజానాట్యమండలి నాయకులు వాంకుడోత్ రామకోటి , పార్టీ సభ్యులు గోకినపల్లి భారత లక్ష్మి , రాచర్ల రణధీర్ , రాచర్ల విజయ్ , సోషల్ మీడియా కన్వీనర్ ధరావత్ వినోద్ కుమార్ , మాలోత్ హనుమ , మాలోతు రామకోటి , షేక్ సైదులు , శే రు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 30పోలీస్ యాక్ట్ అమలు.....

జిల్లా ఎస్పీ నితికా పంత్.....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఏప్రిల్1నుండి ఏప్రిల్ 30 వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ నిబంధనలు వర్తిస్తాయని,నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ నితికా పంత్ బుధవారం తెలిపారు.కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల దృష్ట్యా,ప్రశాంత వాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించడానికి జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని తెలిపారు.డిఎస్పి,ఎఎస్పీ లేదా ఆపై పోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,బహిరంగ సభలు,ప్రజలు గుమికూడి ఉండేవిధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు.నిషేధిత ఆయుధాలు,దురుద్దేశంతో నేరాలకు ఉసి కొలిపే ఎటువంటి ఆయుధాలు కలిగి ఉండరాదని తెలిపారు.ప్రజా జనజీవనానికి ఇబ్బంది,చిరాకు కల్పించేందుకు దారితీసే ఇబ్బందికర ప్రజా సమావేశాలు,జన సమూహం అలాంటివి పూర్తిగా నిషేధం అన్నారు.చట్టపరమైన జారీచేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం శిక్షార్హులు అవుతారని సూచించారు.నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా అందరు పాటించాలన్నారు.ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని సూచించారు.30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున అనుమతులు లేని ర్యాలీలు నిర్వహించిన వారిపై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నాటక రచయితకు, నిర్వాహకులకు సన్మానం.
## డాక్టర్.ఏ.రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్...వెల్లడి




ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్01(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ రామన్నపేట లోని డాక్టర్.ఏ. రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పోతన ఆడిటోరియంలో ప్రదర్శించబడిన పూరి జగన్నాథ దేవాలయ చరిత్ర పౌరాణిక నాటకం ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ సభ్యులందరమూ



ప్రారంభం నుండి చివరి వరకు చూడడం జరిగినది. ఈ సందర్భంగా నాటక రచయిత అయిన పి.ఎల్.ఎన్ ప్రసాద్ రచయిత ను ముఖ్య అతిధులు అయిన నెల్లుట్ల రవీందర్ రావు ను, ఆత్మీయ అతిథి బన్న ఐలయ్యను ట్రస్ట్ చే శాలువా బొకేలతో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్ట్ మాట్లాడుతూ నాటకం రచించిన గౌరవనీయులకు అభినందనలు అన్నారు.ఓరుగల్లు ప్రజలు కలలకు కానాచి అయిన మన ఓరుగల్లు తరఫున మాట్లాడుతూ ఇటువంటి పౌరాణిక నాటకం ప్రదర్శించడం ప్రదర్శించిన కళాకారులందరికి అభినందన లు తెలియజేయడం జరిగినది. ఒక మాటలో చెప్పాలంటే ప్రభుత్వం ఇటువంటి వాటిని ప్రోత్సహించడానికి ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. కొన్ని సంవత్సరాల తర్వాత మనం గతంలో జరిగిన పౌరాణిక ఘటనలన్నీ మరిచిపోవడానికి అవకాశం లేకపోలేదు. అందుకు గాను రాష్ట్ర సాంస్కృతిక శాఖ వారు ఇటువంటి వాటిని ప్రోత్సహిస్తూ ఇప్పటి ప్రజలకు భావితరాలకు పౌరులకు జ్ఞాపకం గా ఉంచేటట్టుగా చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చివరగా ఇందులో పాల్గొన్న డయాస్ మీద మరియు డయాస్ వెనుక ఉండి నడిపించిన పాల్గొన్న కళాకారులకు అందరికీ ప్రత్యేకంగా అతి త్వరలో ఘనంగా సన్మానం చేయడం జరుగుతుందని అన్నారు.నాటకంలో పాత్రలు మనకు పూరి జగన్నాథ్ దేవాలయం మన ముందున్నదా అన్నట్లు చిత్రీకరించడం నిర్మాణం ఏ విధంగా జరిగిందని మన కళ్ళ కట్టినట్టుగా చూపించడం చాలా అభినందనీయమైన విషయం అన్నారు. ఈ నాటక ప్రదర్శనలో అత్యధిక ప్రజలు పురుషులు మహిళలు. వృద్ధులు చూడడం అనేది పౌరాణిక నాటకాలకు నాందిగా చెప్పవచ్చు. ఈ కార్యక్రమంలో ఇంకా త్రిపురాని గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యభిచార కేంద్రంపై
## మహబూబ్ నగర్ టూ టౌన్ పోలీసుల దాడి..!

**- ఇద్దరు మహిళలు ఐదుగురు విటులు అరెస్ట్ - మహబూబ్నగర్ పట్టణంలోని అశోక్ టాకీస్ చౌరస్తా శ్రీ సాయి బాలాజీ టవర్స్ అపార్ట్మెంట్ నెంబర్ 309 లో వ్యభిచార కేంద్రం - నిర్వాకుడు సంతోష్ రెడ్డి పరార్,అతని అసిస్టెంట్ అరెస్టు**




మహబూబ్ నగర్ ఏప్రిల్ ఒకటి (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)మహబూబ్నగర్ కార్పొరేషన్ పరిధిలోని అశోక్ టాకీస్ చౌరస్తాలో ఉన్న శ్రీ సాయి బాలాజీ టవర్స్ అపార్ట్మెంట్ నెంబర్ 39 లో నిర్వహిస్తున్న వ్యభిచార కేంద్రంపై మహబూబ్నగర్ టూ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం దాడి చేసినట్టు మహబూబ్నగర్ డిఎస్పి వెంకటేశ్వర్లు వెల్లడించారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ దాడిలో ఇద్దరు మహిళలు,ఐదుగురు విటులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వ్యభిచార గృహాన్ని నడుపుతున్న నిర్వాహకుడు సంతోష్ రెడ్డి పరారీలో ఉన్నాడని వెల్లడించారు. అతడి అసిస్టెంట్ అజయ్ ను అదుపులోకి తీసుకున్నామని పేర్కొన్నారు. యేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని డిఎస్పీ వెల్లడించారు. సమావేశంలో టూటౌన్ సీఐ ఐజాజుద్దీన్, ఎస్సై విజయభాస్కర్, స్టేషన్ రెండో ఎస్ఐ తదితరులు పాల్గొన్నారు.

## కష్టజీవులకు వ్యతిరేకి మోడీ ప్రభుత్వం
## -సీ ఐ టీ యు సింగరేణి నాయకులు




ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 1 : దేశానికి సంపద సృష్టించి, కోట్లాదిమంది అన్నార్తుల ఆకలి తీర్చే, ఈ మానవాళికి కావలసిన సరుకులను ఉత్పత్తి చేసే కష్టజీవులందరికీ వ్యతిరేకమైనది మోడీ ప్రభుత్వమని సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర విమర్శించారు. బుధవారం కార్మిక కర్షకులకు వ్యతిరేకమైన చట్టాలను అమలు జరుపుతున్న ఏప్రిల్ 1 రోజున “బ్లాక్ డే“ గా భారత శ్రామిక వర్గం జరుపుకుంటున్నదని దీనిని అలా జరుపుకునే విధంగా చేసినది కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అని కే నరేంద్ర పేర్కొన్నారు. బ్లాక్ డే సందర్భంగా సింగరేణి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు సిఐటియు సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి మండల తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కె నరేంద్ర మాట్లాడుతూ కార్మికులకు వ్యతిరేకమైన 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి ఏప్రిల్ ఒకటి నుంచి అమలు చేయనున్నదని ఇది కార్మికులకు కార్మికుల శ్రమను దోపిడీ చేయడానికి కార్పొరేట్ శక్తులకు లైసెన్స్ వంటిదని విమర్శించారు. ఈ లేబర్ కోడ్ లను రద్దుచేసి 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చి జిరాంజీ బిల్లుగా తెచ్చి పథకాన్ని నేరుగార్చాలని, వ్యవసాయ కూలీలకు పని లేకుండా చేసే కుట్రగా దీనిని అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ చట్టం వల్ల రైతుల వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టి బిల్లులు వసూలు చేసే కుట్రని ఇప్పటికే అతివృష్టి అనావృష్టి సమస్యలతో పాటు నకిలీ విత్తనాలు ఎరువులు పురుగు మందులు కారణంగా రైతు నష్టపోతున్నాడని గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతున్న క్రమంలో పెట్టుబడి పెరిగి అప్పుల పాలయ ఆత్మహత్యలు చేసుకుంటున్నా పరిస్థితి ఉందని దీనికి తోడు మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టుగా విద్యుత్తు బిల్లులు కూడా పడనున్నాయని ఈ బిల్లును వెంటనే రద్దు చేసి రైతుల్ని కాపాడాలని కె నరేంద్ర డిమాండ్ చేశారు. నల్ల చట్టాల రద్దు క్రమంలో కనీసం మద్దతు ధర చట్టం పార్లమెంట్లో చేస్తామని చెప్పి సంవత్సరాలు గడుస్తున్నా మోడీ మాట తప్పేరని ఇది రైతులపై మోడీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేని తనాన్ని తెలియజేస్తున్నదని ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే కనీసం మద్దతు ధర చట్టం తేవాలని కే నరేంద్ర డిమాండ్ చేశారు. కార్మిక - కర్షక వ్యతిరేక విధానాన్ని విడనాడాలని లేనియెడల ఉధృతమైన పోరాటాలు చేస్తామని కార్మిక కర్షక మైత్రితో ముందుకు పోతా మనకే నరేంద్ర హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో హమాలి యూనియన్ నాయకులు ఆరెల్లి శ్రీరాములు , బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు శనగ రాంబాబు , గజ్జల శీను , ఉపేందర్ , గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు గుగులోత్ శ్రీను , కోటయ్య,బాబు , రైతులు కల్తి భద్రయ్య , వాంకుడోత్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## రుమటాయిడ్ ఆర్థరైటిస్ పై అవగాహన
## సీనియర్ రుమటాలజిస్టు డాక్టర్ జి. సుధీష్




హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్01(లోకల్ గైడ్ న్యూస్):హన్మకొండ, రుమటాయిడ్ ఆర్థరైటిస్‌పై అవగాహన అవసరమని సీనియర్ రుమటాలజిస్టు డాక్టర్ జి. సుధీష్ అన్నారు. బుధవారం హనంకొండలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో యశోద హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ రుమటాలజిస్ట్ డాక్టర్ జి. సుధీష్ మాట్లాడుతూ రుమటాయిడ్ ఆర్థరైటిస్ అనేది ఒక దీర్ఘకాలిక చిరకాలం కొనసాగే వ్యాధి. ఇది మన శరీరంలోని రోగ నిరోధక వ్యవస్థ (ఇమ్యూన్ సిస్టం) తప్పుగా పనిచేసి కీళ్లలో జాయింట్స్ దెబ్బతీసే వ్యాధి. సాధారణంగా చేతులు, మోకాళ్లు, కాళ్లు వంటి భాగాల్లో ఎక్కువగా ప్రభావం చూపుతుంది. ఉదయం లేచినప్పుడు కీళ్లలో గట్టిదనం, చేతులు, కాళ్లలో వాపు నొప్పి, చిన్న కీళ్లలో మొదలై క్రమంగా పెరగడం, అలసట, జ్వరం లాంటి లక్షణాలు ఉంటాయి. వంశ పారంపర్యం, హార్మోన్ మార్పులు, పర్యావరణ ప్రభావాలు, పొగ త్రాగడం వలన రుమటాయిడ్ ఆర్థరైటిస్ వస్తుందని, పురుషుల కంటే ఎక్కువగా మహిళలకు వస్తుందన్నారు. రుమటాయిడ్ ఆర్థరైటిస్‌ను తొలిదశలో గుర్తిస్తే, కీళ్లలో కదలికలు తగ్గిపోవడం, జాయింట్ల ఆకారం మారడం, బలహీనత, స్థిరత్వం కోల్పోవడం తగ్గించవచ్చని పేర్కొన్నారు. సాధారణ నొప్పిగా భావించి నిర్లక్ష్యం చేస్తారని, భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలకు దారి తీస్తుందని సూచించారు. రుమటాయిడ్ ఆర్థరైటిస్ విషయంలో ముందస్తు జాగ్రత్తే ఉత్తమ చికిత్స అనే మాట ఎంతో వర్తిస్తుందని, లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడు కోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్లు రాజ్ కుమార్, నరేష్, స్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది విశ్వ విఖ్యాత మహోన్నత జాతీయ పురస్కారం

## 2026 కళాభూషణ్ అవార్డు డా.సురభి లక్ష్మి శారద ప్రధానం చేశారు.

సేవా మూర్తి, నాట్య మయూరిచైర్మన్ శ్రీ సురభి అకాడమీ హైదరాబాద్ తెలంగాణ.



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 01 (లోకల్ గైడ్ ప్రతినిధి)రవీంద్రభారతిలో మనం ఫౌండేషన్ భారత ప్రభుత్వ నీతి అయోగ్ చే అమోదించబడినది. సర్టిఫైడ్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో పరాభావ నామ తెలుగు సంవత్సర ఉగాది పురస్కారాలు.. ఈ సందర్భంగా ఉగాది విశ్వవిఖ్యాత మహోన్నత జాతీయ పురస్కారం 2026 కళా భూషణ్ అవార్డును డా. సురభి లక్ష్మీ శారద కి ప్రధానం చేయడం జరిగింది. మనం ఫౌండేషన్ వారు సాంస్కృతి కార్యక్రమాలు జాతీయ పురస్కారాల సన్మాన సత్కారాలు వివిధ రంగాలలో పేరు ప్రఖ్యాతలు సంపాదించిన వారికి ప్రధానం చేయడం జరిగింది. డా. సురభి లక్ష్మీ శారద అవార్డు గ్రహీత మాట్లాడుతూ సేవ మూర్తి నాట్య మయూరి చైర్మన్ హైదరాబాద్ తెలంగాణ సంవత్సరం స్థాపించిన అటు నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నటువంటి నన్ను గుర్తించి మనం ఫౌండేషన్ వారు ఉగాది విశ్వవిఖ్యాత మహోన్నత జాతీయ పుష్కరం 2026 కళా భూషణ్ అవార్డును నాకు అందజేయడచాలా సంతోషంగా ఉందని ఈ అవార్డు రావటం నా బాధ్యతలను ఇంకా పెంచిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని గుర్తింపుతో పాటు ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి ప్రోత్సాహం ఇస్తుందని కళాతక సృజనాత్మక కార్యక్రమాలు సమాజానికి ఉపయోగపడేలా మన దేశ సంస్కృతిని పెంపొందించేలా ఉపయోగపడుతుందని ఈ అవార్డుల సారాంశం అని నేను విశ్వసిస్తానని తెలిపారు ఫీచర్లో కూడాఈ డాన్సులునేర్చుకోవటం వలనబాలబాలికలకు ఈ యొక్క కళపట్ల నిబద్ధత కృషి చేసినట్లయితే మన దేశ సంస్కృతిని కాపాడుకుంటామని ఆరోజు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకుంటామని వారు తెలియజేశారు ఈ డాన్స్ కళ నో ఎన్నో కార్యక్రమాలలో నిర్వహించాలని ఈ డాన్స్ వలన చిన్న పిల్లల మానసిక పరిస్థితి మెరుగుపడి థైరాయిడ్ మొదలైన వ్యాధులను తగ్గించి ఆరోగ్యవంతం చేస్తుందని ఈ డాన్సులు సోషల్ మీడియా ద్వారా కూడా అవేర్నెస్ చేస్తున్నామని వారు తెలిపారు డా. సురభి లక్ష్మీ శారద అవార్డు తీసుకున్న సందర్భంగా సభలో పాల్గొన్న ప్రముఖులు వక్తలు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు ఆమెకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారుఅంతేకాకుండా ఫోర్టీ ప్లస్ 40 సంవత్సరాలు వచ్చిన వారికికూడా ఈ డాన్స్ కళ పట్ల ఆసక్తిని కలిగిలా చేస్తున్నానని ఈడాన్స్ నేర్చుకోవటం వలన మోకాళ్లలో ఉన్న గుజ్జు బలపడి ఆరోగ్యవంతంగా ఉండటానికి దోహదపడుతుందని తెలియజేశారు.

## ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్ లు, స్కానింగ్ కేంద్రాలు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ -2010 ప్రకారం రేట్ చార్టులను ప్రదర్శించడంతో పాటు, నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




వనపర్తి జిల్లా (లోకల్ గైడ్) ఏప్రిల్....01వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనిబుధవారం మధ్యాహ్నం ఐ.డి. ఓ.సి కాన్ఫరెన్స్ హాల్లో ప్రయివేట్ హాస్పిటల్ రిజిస్ట్రేషన్ జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించి, పలు దరఖాస్తులను సమీక్షించారు. 3 ఆసుపత్రులు, 3 క్లినిక్ లు, 1 డయాగ్నొస్టిక్ సెంటర్, 4 స్కానింగ్ కేంద్రాల కోసం పలువురు దరఖాస్తు చేసుకోగా కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ పరిశీలన చేసింది. కొత్తగా ఏర్పాటు కోసం దరఖాస్తు చేసుకున్న కిరణ్ గ్యాస్ ట్రోల్ లివర్ ఎండోస్కోపీ సెంటర్ క్లినిక్, డాక్టర్ మనిషా రెడ్డి పాలి క్లినిక్, గాయత్రి డెంటల్ క్లినిక్ లకు ఆమోదం తెలిపింది. అదేవిధంగా కొత్త హాస్పిటల్ కోసం దరఖాస్తు చేసుకున్న



రవీంద్రబాబు హాస్పిటల్, హైందవ్ న్యూరో హాస్పిటల్, ఆర్య హాస్పిటల్ కి కమిటీ ఆమోదం తెలిపింది. వీటితోపాటు ఒక దయాగ్నస్టిక్ సెంటర్, నాలుగు(2కొత్తవి +2 రెన్యువల్) స్కానింగ్ కేంద్రాలకు కూడా కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కలెక్టర్న మాట్లాడుతూ ఆసుపత్రులు నిబంధనలకు తు.చ. తప్పకుండ పాటించాలని, సకాలంలో రెన్యువల్ కు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఆస్పత్రులు పార్కింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రులు, క్లినిక్ లలో రేట్ ఛార్ట్స్ తప్పక ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా స్కానింగ్ కేంద్రాలలో ఎట్టి పరిస్థితుల్లోనూ లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా జాగ్రత్త పడాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చర్యలు తప్పవని తెలిపారు. అటువంటి సంఘటనలు ఏవైనా జిల్లాలో ఉంటే దృష్టికి తీసుకురావాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సాయినాథ్ రెడ్డి, డి ఎస్పీ బాలాజీ నాయక్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శ్రీనివాసులు, డాక్టర్ బాబు, ఆర్డీఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్, ఇతర డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## 132 డివిజన్ కుత్బుల్లాపూర్ త్రి టెంపుల్స్ లో నిర్వహించిన శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి జన్మదిన సందర్భంగా మహా పడిపూజ కార్యక్రమంలో జలిగాం రాకేష్ పాల్గొని 5000/- విరాళం అందించారు



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 01 (లోకల్ గైడ్ ప్రతినిధి)132 డివిజన్ కుత్బుల్లాపూర్ త్రి టెంపుల్స్ లో నిర్వహించిన శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి జన్మదిన సందర్భంగా మహా పడిపూజ కార్యక్రమంలో జలిగాం రాకేష్ గ పాల్గొని 5000/- విరాళం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి జయపాల్ రెడ్డి , చంద్రారెడ్డి శంకర్ నాయుడు, కుంటసిద్ధిరాములు,సుధాకర్,సమ్మయ్య పాల్గొన్నారుఈ సందర్భంగా జాలిగం రాకేష్ టిఆర్ఎస్ కుత్బుల్లాపూర్ కార్పొరేటర్ అభ్యర్థి మాట్లాడుతూస్వామి ఆశీస్సులతో భక్తులందరికీ సుఖశాంతులు కలగాలని కోరుకుంటున్నానని అన్నివేళలా ఆ స్వామివారికి సదా సేవలో ఉంటానని వారు తెలియజేశారు జాలిగం రాకేష్ బి ఆర్ ఎస్ కుత్బుల్లాపూర్ కార్పొరేటర్ అభ్యర్థి ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## అమిరెడ్డిపల్లి చిన్నారి దారుణ హత్య నగల కోసమా..?ఆస్తి తగాదాలా ..?

విచారణ చేపట్టిన పోలీసులు



నారాయణపేట ఏప్రిల్ 1(లోకల్ గైడ్ :నారాయణపేట జిల్లా అమిరెడ్డిపల్లిలో దారుణం చోటు చేసుకుంది.అల్లారు ముద్దుగా ఉన్న 5ఏళ్ల చిన్నారిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు.ఈ సంఘటన బుధవారం తెల్లవారు జామున వెలుగు చూసింది .అమిరెడ్డిపల్లి చెందిన అంజయ్య,శిరీష పొట్టకూటికోసం హైదరాబాద్ కి వలస వెళ్ళారు.వారికి ఇద్దరు కూతుళ్లు ఉండగా చిన్నకూతురు తేజస్రిని నానమ్మ,తాతయ్య దగ్గరే ఉంచి వెళ్ళారు. ఆచిన్నారి రోజు అంగన్వాడి వెళ్ళేది.మంగళవారం రాత్రి నానమ్మ,తాతయ్య దగ్గర ఆరుబయట నిద్రించింది.అయితే చెరువు వద్ద చిన్నారి శవం బుధవారం తెల్లవారు జామున లభించింది.చిన్నారి శరీరంపై ఉన్న బంగారు,వెండి నగలు ఎత్తుకెళ్లారు.సంఘటన స్థలానికి డిఎస్పీ లింగయ్య,సి ఐ శివశంకర్ చేరుకుని విచారణ చేపట్టారు.చిన్నారిని నగల కోసం హత్య చేశారా ఆస్తి తగాదాలు ఏమైనా ఉన్నాయా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంబించిన శివారెడ్డి



నారాయణపేట ఏప్రిల్ 1(లోకల్ గైడ్ :నారాయణపేట మండలం శేర్నపల్లి గ్రామంలో బుధవారం ఉపాధి హామీ పథకం ద్వారా 5లక్షల నిధులతో సి సి రోడ్డు నిర్మాణం పనులను విచ్చేసినటువంటి నారాయణపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి, జిల్లా మత్స్యశాఖ చైర్మన్ ఆలుగడ్డ కాంతు, గ్రామ సర్పంచ్ రంగం అనురాధ వెంకటేష్ ప్రారంబించారు, ఈ కార్యక్రమంలో అదేవిధంగా వార్డు సభ్యులు ,గ్రామ పెద్దలు , యువత యువకులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సంద ర్భంగా పటిష్ట బందోబస్తు : జిల్లా ఎస్పీ వినీత్



నారాయణపేట ఏప్రిల్ 1(లోకల్ గైడ్ :హనుమాన్ జయంతి సంద ర్భంగా జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ వినీత్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ శుభాకాంక్షలు తెలిపారు. నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం 62 హనుమాన్ శోభాయాత్రలు నిర్వహించబడుతున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు.హనుమాన్ శోభాయాత్రల సందర్భంగా ప్రధాన చౌరస్తాలు, సున్నిత ప్రాంతాల్లో పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, నిరంతర పెట్రోలింగ్ నిర్వహించేందుకు పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం మానిటరింగ్ జరుగుతుందని పేర్కొన్నారు.సోషల్ మీడియా ద్వారా రూమర్లు వ్యాప్తి చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని, ఎవరైనా అనవసరమైన పోస్టులు చేసి సామాజిక విభేదాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, ర్యాలీల సమయంలో వీడియో రికార్డింగ్ నిర్వహించాలని పోలీసు సిబ్బందికి సూచించినట్లు తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుని అవసరమైన చోట ట్రాఫిక్ డైవర్షన్ అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.పోలీస్ అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన ప్రాంతాల్లో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. హనుమాన్ జయంతి ర్యాలీల సందర్భంగా యువకులు సంయమనం పాటించాలని, ఉత్సవ కమిటీ నిర్వాహకులు వాలంటీర్లను ఏర్పాటు చేసుకొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు సంబంధిత స్థానిక పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100కు సమాచారం అందించాలని కోరారు.

## నీటి సమస్య తీర్చిన వార్డు మెంబర్ రాజు



నారాయణపేట ఏప్రిల్ 1(లోకల్ గైడ్ :ఉట్కూర్ మండలం బిజ్వార్ గ్రామ పంచాయతీ పరిధిలోని 4వ వార్డ్ మెంబర్ గుడిసె చిన్న రాజు గత పది సంవత్సరాల నుండి త్రాగు నీటి సమస్యను ఎదుర్కొం టున్న వార్డ్ ప్రజలకు గ్రామ సర్పంచ్ కొల్లంపల్లి అంజయ్య, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి తో మాట్లాడి పైపు లైన్ కు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డ్ ప్రజలు త్రాగునీటి సమస్య తీరడంతో హర్షం వ్యక్తం చూస్తూ ధన్య వాదాలు తెలిపారు. సర్పంచ్ కొల్లంపల్లి అంజయ్య మాట్లాడుతూ గ్రామంలో రోడ్లులు,డ్రైనేజీలు, పారిశుద్యం తో పాటు ప్రజలకు త్రాగునీరు సమస్య తీర్చడనికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఐదు సంవ త్సరాలలో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యు లుగుడిసె చిన్న రాజు, నేదుగం రాఘవేంద్ర, చెన్నా రెడ్డి,వెంకటేష్ గౌడ్,నాయకులు పత్తి ఆంజనేయులు, అశోక్, నరేష్, గుంతలి నర్సింహా, తిరుపతి, కె. బి. నరేష్, సప్పటి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు: ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట ఏప్రిల్ 1:(లోకల్ గైడ్ :శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ30 పోలీస్ ఆక్ట్ ఏప్రిల్ 30వ తేది వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు వంటి కార్యక్ర మాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునీ అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

## శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి జన్మదిన సందర్భంగా మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని 5000/- విరాళం అందించిన జాలిగం రాకేష్



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 01( లోకల్ గైడ్ ప్రతినిధి)131 డివిజన్,మధుసూదన్ రెడ్డి నగర్ లో శ్రీ అయ్యప్ప ధర్మ శాస్త్ర సేవ సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నశ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి జన్మదిన సందర్భంగా మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని 5000/- వేల రూపాయలను విరాళం అందించి జాలిగం రాకేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులకుఅన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.స్వామి ఆశీస్సులతో భక్తులందరికీ సుఖశాంతులు కలగాలని కోరుకుంటున్నానని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో సిరిసంపదలతో వర్ధిల్లాలని వారు ఈ సందర్భంగా తెలిపారు టిఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ కార్పొరేటర్ అభ్యర్థి జాలిగం రాకేష్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు




## అశ్వారావుపేట కో-ఆప్షన్ కొట్లాట సారు గారి దయ.. ఎవరి పైనో?

పదవి ఒక్కటి ఆశావహులు డజను మంది!

నాడు త్యాగాలు చేసిన తమ్ముళ్లు నేడు తగ్గేదేలే అంటున్నారు!

నిబంధనలు గాలికేనా? రాజకీయ లబ్ధికే పెద్దపీట?




అశ్వారావుపేట, లోకల్ గైడ్ : అశ్వారావుపేట మున్సిపాలిటీలో కో-ఆప్షన్ సభ్యుల ఎంపిక వ్యవహారం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు ముగిసి ఇన్నాళ్లవుతున్నా, కో-ఆప్షన్ ప్రక్రియ మాత్రం ఒక అంతుచిక్కని మిస్టరీలా తయారైంది. పదవి దక్కేది ఒక్కరికే అని తెలిసినా, ఆశావహుల జాబితా మాత్రం రెండంకెలు దాటడం గమనార్హం. సారు నాకు మాట ఇచ్చారు ఎమ్మెల్యే గారు నాకే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు అంటూ ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు.త్యాగాల వెనుక పదవి ఆశ!మున్సిపల్ ఎన్నికల సమయంలో పార్టీ కోసం కౌన్సిలర్ సీట్లను త్యాగం చేసిన వారు కొందరైతే, పదవి కోసం ఉద్యోగాలకు రాజీనామా చేసిన వారు మరికొందరు. నాడు ఎన్నికల్లో వర్గ పోరు రాకుండా ఉండేందుకు పెద్దలు మీకు కో-ఆప్షన్ ఇస్తాం ఇప్పుడు ఆగండి అంటూ ఇచ్చిన హామీలే ఇప్పుడు నాయకత్వానికి గుదిబండగా మారాయి. పాత కాంగ్రెస్ నాయకులు, వలస నాయకుల మధ్య ఈ పోటీ కాస్తా బండ చాకిరీ రాజకీయంగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.నిబంధనలు బేఖాతర్ రాజకీయం జోరునియమ నిబంధనల ప్రకారం కో-ఆప్షన్ సభ్యుడిగా ఎంపికయ్యే వ్యక్తికి గతంలో ప్రజాప్రతినిధిగా పనిచేసిన అనుభవం ఉండాలి. సామాజిక సమస్యలపై అవగాహన, పాలనాపరమైన విషయాల్లో పట్టు ఉండాలి. కానీ, అశ్వారావుపేటలో పరిస్థితి దీనికి భిన్నంగా ఉంది. అర్హతలతో సంబంధం లేకుండా కేవలం రాజకీయ ఒత్తిళ్లతో పదవి దక్కించుకోవాలని ఆశావహులు పావులు కదుపుతున్నారు.సందిగ్ధంలో మైనారిటీ కోటానిబంధనల ప్రకారం ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బుద్దిస్ట్, జోరాష్ట్రియన్ విభాగాల నుంచి కో-ఆప్షన్ సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. అశ్వారావుపేట భౌగోళిక పరిస్థితుల రీత్యా ముస్లిం, క్రిస్టియన్ సామాజిక వర్గాలకే ఇక్కడ అవకాశం ఉంది. అయితే ఇద్దరికా? లేక నలుగురికా? అనే స్పష్టత లేకపోవడంతో ఆశావహుల్లో గందరగోళం నెలకొంది.తొమ్మిదో తేదీన తేలిపోయేనా?ఈ నెల 9వ తేదీన కో-ఆప్షన్ సభ్యుల ఎంపిక జరుగుతుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. గడువు దగ్గర పడుతుండటంతో ఆశావహుల వెన్నులో వణుకు మొదలైంది. అధిష్టానం మాత్రం ఈ పోటీని చూసి తల పట్టుకుంటోంది. ఎవరిని ఎంపిక చేసినా అసమ్మతి సెగ తప్పదని భావించి, ప్రస్తుతానికి చూద్దాంలే అన్న ధోరణిలో ఉన్నట్లు సమాచారం. చాప కింద నీరులా నాయకులను ప్రసన్నం చేసుకునే పనిలో అభ్యర్థులు నిమగ్నమయ్యారు. మరి ఈ రాజకీయ చదరంగంలో సారు కరుణ ఎవరిపై కురుస్తుందో ఆ పదవులు ఎవరిని వరిస్తాయో వేచి చూడాల్సిందే.

## హనుమాన్ జయంతి సందర్భంగా సైబరాబాద్‌లో వైన్ షాపులు, బార్లు మూసివేతకు ఆదేశాలు

-సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం రమేష్



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రజా శాంతి, భద్రత దృష్ట్యా హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక ఆదేశాలు జారీ అయ్యాయి. తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ చట్టం, 1968లోని సెక్షన్ 20 ప్రకారం తనకు కల్పించిన అధికారాలను వినియోగిస్తూ, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, 2026 ఏప్రిల్ 02 న ఉదయం 10:00 గంటల నుంచి రాత్రి 10:00 గంటల వరకు వైన్ షాపులు, తాటి కళ్ళు దుకాణాలు, రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లు మూసివేయాలని ఆదేశించారు. అయితే స్టార్ హోటళ్లలోని బార్లు, రిజిస్టర్ చేసిన క్లబ్‌లకు ఈ ఆదేశాలు వర్తించవని స్పష్టం చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా ప్రజల మధ్య శాంతి, సామరస్య వాతావరణం నెలకొల్పడం లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కమిషనర్ తెలిపారు.

## సీతారామచంద్రుల రథయాత్ర ఊరేగింపు లో ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి కుడా చైర్మన్, హనంకొండ జిల్లా అధ్యక్షుడు




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్ న్యూస్):మెట్టుగుట్ట ఆలయంలో సీతారామచంద్రుల రథయాత్ర ఎంతో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది అన్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.., ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి కుడా చైర్మన్, హనంకొండ జిల్లా అధ్యక్షుడు జక్కుల రవీందర్ యాదవ్ 62వ డివిజన్ కార్పొరేటర్ తొట్ల రాజు మాజీ కార్పొరేటర్ పాల్గొన్నారు.రథయాత్ర సందర్భంగా మడికొండ వీధుల్లో భక్తిమయ వాతావరణం నెలకొందని తెలిపారు. మహిళలు, యువతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంప్రదాయ కోలాటం, ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని మరింత ఆనందభరితంగా తీర్చిదిద్దారు.శ్రీ సీతారాముల నామస్మరణతో ఊరేగింపు సాగుతూ, భక్తుల హృదయాల్లో భక్తి భావాన్ని నింపేసింది అన్నారు. ఈ కార్యక్రమం మడికొండ ప్రజల ఐక్యతకు, సంస్కృతికి ప్రతీకగా నిలిచింది అన్నారు.

# ఉద్యోగ విరమణ ఒక కొత్త జీవన ప్రారంభం.
## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్ న్యూస్):సుదీర్ఘకాలం ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేసిన అధికారులు, ఉద్యోగుల సేవలు ఎల్లప్పుడూ ఆదర్శప్రాయమని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాల్లో భాగంగా, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, కలెక్టరేట్ ఉద్యోగి సమ్మయ్యలకు ఏర్పాటు చేసిన సన్మాన సభల్లో కలెక్టర్ పాల్గొన్నారు. వడ్డేపల్లి రోడ్డులోని ఫంక్షన్ హాలులో బాలరాజు సన్మాన కార్యక్రమం, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సమ్మయ్య సన్మాన సభలు నిర్వహించగా, కలెక్టర్ హాజరై వారిని సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యోగ జీవితంలో చూపిన కృషి, నిజాయితీ, ప్రజల పట్ల ఉన్న అంకితభావం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని అన్నారు. ఉద్యోగ విరమణ అనేది ఒక ముగింపు కాదని, కొత్త జీవన దశకు శ్రీకారం అని పేర్కొన్నారు.ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో సంతోషంగా, ఆరోగ్యంగా, ప్రశాంతంగా జీవితం గడపాలని ఆకాంక్షిస్తూ, వారి సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమాల్లో పలువురు అధికారులు, సహోద్యోగులు పాల్గొని, విరమణ పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగేలిటీ ఎన్జీవో కార్యాలయంలోలి.... జనగామ జిల్లా సబ్ రిజిస్ట్రార్ గా పనిచేసి పదవి విరమణ పొందుతున్న ఎండి అంజద్ అలీ నీ ఈ సందర్భంగా టీఎన్జీవో నాయకులు కారం రవీందర్ రెడ్డి,సుబ్బారావు,ఆకుల రాజేందర్, జగన్మోహన్ రావు, బైరి సోమయ్య, పి రాజేష్ గౌడ్, పుల్లూరి వేణుగోపాల్,రామకృష్ణ,ఖాజా, లక్ష్మణరావు,ప్రవీణ్, అఫ్జల్, కళ్లేపు కిరణ్ కుమార్ గౌడ్,తదితరులు సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు.

# సురేష్ యాదవ్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్01(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో న్యూ శాయంపేట 31వ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు, కార్పోరేటర్ సోదరుడు మామిండ్ల సురేష్ యాదవ్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి, బాణాసంచ కాల్చి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు 156మంది యువకులు పాల్గొని రక్తదానం చేసి సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. అనంతరం మల్లికాంబ




మనోవికాస కేంద్రంలోని పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి వారికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మల్లికాంబ మనోవికాస కేంద్ర సిబ్బంది సురేష్ యాదవ్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు పెద్ద ఎత్తున పాల్గొని బొకేలు, శాలువాలతో సురేష్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మామిండ్ల సురేష్ యాదవ్ మాట్లాడుతూ తనమీద అభిమానంతో స్థానిక యువకులు ఎంజీఎం సెంటర్ కు రక్త నిల్వలు తగ్గాయని, స్పందించి రక్తాన్ని దానం చేసినందుకు ముందుకు వచ్చినందుకు ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు యాదవ్, రాజ్ కుమార్, అరుణ్ కుమార్, మౌనిక,జగదీష్, మోడీ, మధుసూదన్, సందీప్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ రోజు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, ఖమ్మం మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,

ఖమ్మం వారి ఆధ్వర్యంలో జిల్లా కారాగారం నందు ఖైదీల ఆరోగ్య పరిరక్షణ కోసం మెగా వైద్య శిబిరం విజయవంతం




ఖమ్మం :లోకల్ గైడ్ :ఈ శిబిరంలో కార్డియాలజీ (హృదయ సంబంధిత వైద్యం), జనరల్ మెడిసిన్, ఆప్తామాలజీ (కంటి వైద్యం) మరియు డెంటల్ (పళ్ల వైద్యం) విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొన్నారు. ఖైదీలకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వివిధ వ్యాధులను గుర్తించి తగిన చికిత్స అందించారు.ప్రత్యేకంగా హృదయ సంబంధిత సమస్యలు, మధుమేహం, రక్తపోటు, కంటి సమస్యలు మరియు దంత సంబంధిత సమస్యలను గుర్తించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ శిబిరం ఖైదీల శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలకంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో శ్రీ ఏ .శ్రీధర్, పర్య వేక్షణాధికారి, జిల్లా కారాగారం, ఖమ్మం, డా. డి. రామ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ఖమ్మం, డా. నరేందర్, సూపరింటెండెంట్, గవెర్నమెంట్ జనరల్ హాస్పిటల్, ఖమ్మం, డా రాంబాబు, , గవెర్నమెంట్ జనరల్ హాస్పిటల్, ఖమ్మం, డా. రాజశేఖర్, డా. చంద్రశేఖర్, డా. నాగేశ్వర రావు( జనరల్ మెడిసిన్), డా. ఎస్.సునీల్( జనరల్ మెడిసిన్), డా. లిఖిత (కార్డియాలిజిస్టు), డా ౹ాఖ. అస్మా(ఆప్తమాలజీ), డా. నరేష్(డెంటల్), డా. శ్రీకాంత్ (డెంటల్), మరియు జైలు అధికారుల డా. సిద్దార్థ, మెడికల్ ఆఫీసర్, ఏ .సక్రు, జి లక్ష్మి నారాయణ జైలర్లు, ఏ.సుభాష్, ఎం. వెంకటేశ్వర్లు, హనుమంత రావు, డిప్యూటీ జైలర్స్ పాల్గొన్నారు. శ్రీ ఏ .శ్రీధర్ పర్య వేక్షణాధికారి

# సెంట్రల్ యూనివర్సిటీ ఉద్యోగి పల్లపు వడ్డే యాదయ్యకు ఘన వీడ్కోలు

-బీసీ ఐక్యతకు సేవలందించాలని పిలుపు



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉద్యోగిగా సేవలందించిన పల్లపు వడ్డే యాదయ్య పదవి విరమణ పొందిన సందర్భంగా ఆయనకు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సెంట్రల్ యూనివర్సిటీ ఎంప్లాయిస్ యూనియన్ హక్కుల కోసం యాదయ్య చేసిన పోరాటం ప్రశంసనీయమని అన్నారు. జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు, కష్టసుఖాలు ఎదుర్కొని ఈ స్థాయికి చేరుకున్న ఆయన సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. అలాగే, భవిష్యత్తులో బీసీ హక్కులు, బీసీ ఐక్యత కోసం జరుగుతున్న ఉద్యమాలలో యాదయ్య మరింత చురుకుగా పాల్గొని తన వంతు పాత్ర పోషించాలని కోరారు. ఉత్తమ నాయకత్వ లక్షణాలు కలిగిన యాదయ్య బీసీలకు ముందుండి మార్గనిర్దేశం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ సీపీ ప్రభాకర్ రెడ్డి, పెరుగు ఐలేష్ యాదవ్, నరసింహులు యాదవ్, కే.నరసింహ యాదవ్, బుచ్చయ్య, పాములేటి యాదవ్, వంశీ యాదవ్, పల్లపు వడ్డే సంఘం నాయకులు, తెల్లాపూర్ ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రజలు, సెంట్రల్ యూనివర్సిటీ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై యాదయ్య శుభాకాంక్షలు తెలిపారు.

# 2 లక్షల 37 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు ప్రణాళిక... అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

రబీ ధాన్యం కొనుగోలుకు పక్కా కార్యాచరణ సిద్ధం

రబీ ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్



ఖమ్మం, ఏప్రిల్ -01:లోకల్ గైడ్ :రబీ (యాసంగి) సీజన్ 2025-26 నందు ఖమ్మం జిల్లాలో 2 లక్షల 37 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.అదనపు కలెక్టర్, బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రబీ ధాన్యం కొనుగోలుపై రైస్



మిల్లర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్ 2025-26 లో ఖమ్మం జిల్లా పరిధిలో 2 లక్షల 37 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా ఉంటుందని, రైస్ మిల్లర్లు కనీసం లక్షా 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దింపుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లర్ల నుంచి గన్ని సంచుల సేకరణ సమయంలో చెక్ చేసి నాణ్యత అంశం సర్టిపై చేసిన తర్వాతే కొనుగోలు కేంద్రాలకు పంపిణీ చేయనున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. మిల్ పాయింట్ వద్దే గన్ని సంచుల నాణ్యత పరిశీలన ఉంటుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం రవాణా సంబంధించి పెండింగ్ బకాయిల బిల్లు సమర్పించడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా రైస్ మిల్ సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిది. కాంగ్రెస్ పార్టీ జిల్లేడు చౌదరిగూడ మండలం అధ్యక్షులు చలివేంద్ర పల్లి రాజు.



జిల్లేడు చౌదరిగూడెం , ( లోకల్ గైడ్ ): సీఎం రిలీఫ్ ఫండ్ సహాయం పేదలకు వరంలాంటిదని కాంగ్రెస్ పార్టీ జిల్లేడు చౌదరిగూడెం మండలం అధ్యక్షులు చలివేంద్రం పల్లి రాజు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎలుకగూడెం గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి చాకలి బందయ్యకు రూ. 44,000/- విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పార్టీ నాయకులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తుందని తెలిపారు. పేదలు ఎవ్వరైనా అనారోగ్యాలకు గురై కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందినా, ఆ చికిత్స కు అయ్యే ఖర్చు కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బాధితులకు అందజేయడం జరుగుతుందన్నారు. అనారోగ్యాలకు గురైన ఎంతోమంది ఆసుపత్రిలో చికిత్సలు పొంది అప్పుల పాలైన సందర్భాలు ఉన్నాయన్నారు. కొందరు ఆసుపత్రులు ఖర్చు కోసం తమ ఆస్తులను అమ్ముకొన్న వారున్నారని అలాంటి బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందించే ఈ ఆర్థిక సాయంతో ఎంతో దోహద పడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వాలు సంక్షేమాన్ని విస్మరించి తమ స్వలాభం కోసమే పని చేశారని గుర్తు చేశారు. షాద్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అనునిత్యం ప్రజల కోసం ఈ నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేయడం వల్లనే ఈ నియోజకవర్గ పరిధిలో అనేక అభివృద్ధి పనులు సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన ఆర్థిక సహాయాన్ని ఎవ్వరు కూడా అనవసరమైన ఖర్చులు చేయకుండా తమ కుటుంబ సంక్షేమం కోసం వినియోగించుకోవాలని కోరారు. హాస్పటల్ ఖర్చు కోసం ఎవరి వద్దనైనా అప్పులు తీస్తే వారికి చెల్లించి తమ కుటుంబాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నకు జిల్లెట్ చౌదరి గూడెం మండలం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఇక సీఎం రిలీఫ్ ఫండ్ పొందిన బాధితులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మండల అధ్యక్షులు చలివేంద్రం పల్లి రాజు, సర్పంచులు పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఎలక గూడెం గ్రామ సర్పంచ్ సాకలి బందయ్య మండల పార్టీ అధ్యక్షులు చలివేంద్ర పల్లి రాజు నుంచి 44 వేల రూపాయలు సీఎం రిలీఫ్ పండు చెక్కును అందుకోని ఎమ్మెల్యే, మండల పార్టీ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లోకల్ గైడ్ దినపత్రిక ఎడిటర్ సిహెచ్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెనిగారి నర్సింలు, వెంకటేశ్వర రెడ్డి, బొమ్మగల నర్సింలు, చెనిగారి వెంకటేష్, వేణు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అభివృద్ధి చేసి చూపిస్తా...

తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు(చిన్నబ్బాయి)



ఖమ్మం/ తల్లాడ/:లోకల్ గైడ్ :ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అభివృద్ధి చేసి చూపిస్తానని తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు అన్నారు.ఎన్నో సంవత్సరాలగా గ్రామంలో మంచినీటి ఎద్దడితో ప్రజలు ఇబ్బందిని తెలుసుకొని సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి)గ్రామంలోని నారాయణపురం, గొల్లగూడెం రోడ్ లోని బోరు,పైప్ లైన్లను మరమ్మతులు చేసి నూతన బోర్లను, పైపులను లైన్లను బిగించి ప్రజలకు మంచినీటి సరఫరాను నిరంతరంగా అందించను చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎలాంటి సమస్య ఉన్న తమ దగ్గరకు వచ్చి నేరుగా చెప్పవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులను జయంతులను పండుగల నిర్వహించుకుందాం

కుల, మతాలకు అతీతంగా అందరూ కలిసి రావాలి

బాబు జగ్జీవన్, అంబేదర్కర్ జయంతోత్సవాల కమిటీ పిలుపు




పెద్దపల్లి, ఏప్రిల్ 1: (లోకల్ గైడ్)జిల్లాలో ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్‌రామ్, ఏప్రిల్ 14న డా. బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పండుగల ఘనంగా నిర్వహించుకుందామని పెద్దపల్లి జిల్లా జయంతోత్సవాల కమిటీ పిలుపునిచ్చింది. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రామ్, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ కుల, మతాలకు అతీతంగా పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. మహనీయుల జయంతి రోజున మీమీ గ్రామాల్లో జయంతి కార్యక్రమం నిర్వహించుకున్న అనంతరం జిల్లా కేంద్రంను తరలిరావాలన్నారు. కమాన్‌చౌరస్తా నుంచి కోలాటం, డప్పుసప్పుడులతో అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి పల్లె నుంచి ఆయా రోజుల్లో జిల్లా కేంద్రంలో నిర్వహించే వేడుకల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములై, ఘన నివాళి అర్పించాలని కోరారు. వివిధ ప్రజాసంఘాల నేతలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్స్, వివిధ రాజకీయ పార్టీల నేతలు హజరై వారిని సర్మించుకోవాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణరావు, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబులు సైతం హాజరు కావాలని జయంతోత్సవ కమిటీ తరుపున ఆహ్వానిస్తున్నామన్నారు. మహనీయుల జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని, వారి చరిత్రను తెలుసుకోని, అధ్యయనం చేయాలన్నారు. వారి ఆశయాలను కొనసాగించేలా ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో డా.బిఆర్ అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ చైర్మెన్ మామిడిపల్లి బాపయ్య, బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమటీ చైర్మెన్ అంబాల రాజేందర్, వైస్ చైర్మెన్‌లు ఆరెల్లి మల్లేష్, బొంకూరి కైలాసం, బొంకూరి సురేందర్ సన్నీ, లింగమళ్ల శంకరయ్య,కోంద్ర శంకర్, కుక్క కనకరాజ్,తుల్లా నాగరాజ్, కుక్క ఆశోక్, బొంకూరి నరేందర్, బొంకూరి నవీన్‌బాబు, కల్లేపల్లి రవి, కొంకటి లింగమూర్తి, కల్వల మల్లేష్, పెర్క శివకుమార్, ఈదునూరి విజయ్,, కాసిపాక వాసు, కనుకుంట్ల సదానందం, కుక్క శ్రావణ్ కుమార్, బొంకూరి రమేష్, దొమ్మటి సదయ్య, అంబాల నరేష్, పెర్క సతీష్, కల్లేపల్లి అశోక్, రామిళ్ల శారద, గూల్ల రాజు, సత్యనారాయణ, సలిగంటి రామలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ సాంస్కృతిక సేన జిల్లా కమిటీ ఎన్నిక

## జిల్లా అధ్యక్షులుగా పిట్ట రమేష్, ప్రధాన కార్యదర్శిగా తూండ్ల రాజయ్య

పెద్దపల్లి , ఏప్రిల్ 01:(లోకల్ గైడ్)తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సాంస్కృతిక సేన జిల్లా కార్యవర్గాన్ని అధ్యక్షులుగా పిట్ట రమేష్, ప్రధాన కార్యదర్శిగా తూండ్ల రాజయ్యల ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈమేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షులు పిట్ట రమేష్, ప్రధాన కార్యదర్శి తూండ్ల రాజయ్యలు మాట్లాడుతూ టీపీసీసీ సాంస్కృతిక కమిటీ రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు ఆదేశాల మేరకు జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. గౌరవ అధ్యక్షులుగా బుర్రగడ్డ రవి, ఉపాధ్యక్షుడిగా పోలివేణి శ్రీనివాస్, కోశాధికారిగా దాసరి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా పూసాల రమణాచారి, ముఖ్య సలహాదారులుగా మంద భాస్కర్ యాదవ్, సహాయక కార్యదర్శి బియ్యన్న తిరుపతి, మహిళా విభాగం అధ్యక్షురాలుగా కమేర పద్మ , ప్రధాన కార్యదర్శి కోంద్ర సునీత, కార్యవర్గ సభ్యులుగా కన్నూరి రాజయ్య, తాంద్ర మహేష్, భర్ల తిరుపతిలను ఎన్నుకున్నామని తెలిపారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లాలో జరిగే కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటామన్నారు. తమ ఆటపాటలతో, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్నా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకపోతామని తెలియజేశారు. ఈ అవకాశం కల్పించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణరావు, టీపీసీసీ సాంస్కృతిక కమిటీ రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం.


## - గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా రూ.5వేలు అందజేత.




లోకల్ గైడ్/తాండూర్: అంత్యక్రియల నిమిత్తం మృతురాలి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని గ్రామ సర్పంచ్ గౌరమ్మ శ్రీనివాస్ అందజేశారు. బుధవారం మండల పరిధిలోని చైతన్య నగర్ గ్రామంలో కుక్కల లక్ష్మమ్మ అనే మహిళ (అరేలా )అనారోగ్యంతో మృతి చెందారు . ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ మానవతా దృక్పధంతో ఐదు వేల ఆర్థిక సహాయం చేశారు. అదే విధంగా మాంబాపూర్ గ్రామ పెద్దలు,కొటపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి అంత్యక్రియల నిమిత్తం మృతురాలి కుటుంబ సభ్యులకు,గ్రామస్తుల ద్వారా రూ.3 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు, వార్డ్ సభ్యులు కే లాలయ్య, జీ లక్ష్మి, ఎం లక్ష్మి, ఎం దస్తయ్య, కే అంజమ్మ, నాయకులు బిచ్చయ్య, ఆశయ్య, సాయిలు గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా పై పోలీసుల ఉక్కుపాదం.

- అర్ధరాత్రి రెండు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు.
- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు.
- పెద్దేముల్ ఎస్సై ప్రశాంత్ వర్ధన్.




లోకల్ గైడ్/తాండూర్: అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై పెద్దేముల్ పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా, పెద్దేముల్ మండల పరిధిలోని కొండాపూర్ గ్రామ శివారులో అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను ఎస్సై ప్రశాంత్ వర్ధన్ తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రశాంత్ వర్ధన్ మాట్లాడుతూ.. ఉదయం సుమారు 2 గంటల ప్రాంతంలో కొండాపూర్ గ్రామ శివారులో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతుందన్న ముందస్తు సమాచారం మేరకు, తన సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను గుర్తించి పోలీస్ స్టేషన్ తరలించామన్నారు.ఈ మేరకు,నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా అనుమతులు లేకుండా పట్టుబడితే ట్రాక్టర్ల యజమానులపై సైతం కేసులు నమోదు చేస్తామని అన్నారు. అక్రమంగా పట్టుబడిన రెండు ఇసుక ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.- బంట్వారం ఎస్సై విమల.



లోకల్ గైడ్ /బంట్వారం:మండల కేంద్రంలో విద్యార్థులతో సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని ఎస్సై విమల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆధునిక కాలంలో స్మార్ట్‌ఫోన్లు, ఇంటర్నెట్ వినియోగం విస్తరిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ సందర్భంగా ఎస్సై విమల, మాట్లాడుతూ..స్మార్ట్‌ఫోన్ వినియోగంలో నిర్లక్ష్యం ప్రమాదకరమని హెచ్చరించారు. ముఖ్యంగా బ్యాంకింగ్ సంబంధిత సమాచారం, ఓటీపీలు, పాస్‌వర్డ్లు వంటి వ్యక్తిగత వివరాలను ఎవరితోనూ పంచుకోకూడదని స్పష్టం చేశారు. అపరిచిత వ్యక్తులు పంపే లింకులు, సందేశాలు లేదా కాల్స్‌ను నమ్మకుండా ఉండాలని, వాటిపై క్లిక్ చేయడం వల్ల వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు.అదేవిధంగా సోషల్ మీడియా వినియోగంలోనూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తెలియని వ్యక్తులతో స్నేహాలు చేయడం, వ్యక్తిగత వివరాలు పంచుకోవడం వల్ల సమస్యలు తలెత్తే అవకాశముందని వివరించారు. ఏదైనా అనుమానాస్పద పరిస్థితులు ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని, అవసరమైతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు తల్లిదండ్రులకు పోలీసుల పలు కీలక సూచనలు.తల్లిదండ్రులు పిల్లలకు అవసరమైనప్పుడు మాత్రమే ఫోన్ ఇవ్వాలి అలాగే వారు చూసే కంటెంట్‌పై పర్యవేక్షణ చేయాలని అదేవిధంగా పాఠశాల సమయం తర్వాత పిల్లల కదలికలపై కూడా తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి. చెడు స్నేహాలు, అలవాట్లు దూరం చేసేందుకు వారికి సానుకూల మార్గదర్శనం ఇవ్వాలి. పిల్లలతో రోజూ మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని, స్నేహపూర్వక వాతావరణం కల్పించడం ద్వారా మంచి భవిష్యత్తు నిర్మించవచ్చని అమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఎర్రరాయి దందాపై పోలీసుల దాడి.
## - అక్రమ రవాణాకు అడ్డుకట్ట, ట్రాక్టర్ స్వాధీనం.

- కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడి.




లోకల్ గైడ్/తాండూర్: ఎర్రరాయి అక్రమ దందాపై పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు. ఎస్సై ప్రశాంత్ వర్ధన్ తెలిపిన వివరాల ప్రకారంపెద్దేముల్ మండల పరిధిలోని పాషాపూర్ గ్రామ శివారులో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఎర్రరాయి ట్రాక్టర్ను పోలీసులు పట్టుకున్నారు. అక్రమంగా ఎర్రరాయి రవాణా జరుగుతుందన్న ముందస్తు సమాచారంతో తనిఖీలు చేయగా, ఎలాంటి ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకుండా రాయిని తరలిస్తున్న వాహనాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు,అక్రమ రవాణాకు పాల్పడుతున్న వాహన యజమానిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు స్పష్టం చేశారు .ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా సహజ వనరులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి.

- పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి.
- సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్.
- సిఐటీయు ఆధ్వర్యంలో ఏప్రిల్ 1న బ్లాక్ డే నిరసన




లోకల్ గైడ్/ తాండూర్: కార్మిక హక్కులను కాలరాస్తున్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం తాండూర్ పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ముందు సిఐటీయు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బ్యానర్ పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... కార్మికుల కష్టాలను గాలికి వదిలిపెట్టిన కేంద్ర ప్రభుత్వం, తక్షణమే దిగిరావాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దుచేసి, పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.లేబర్ కోడ్ల అమలు ద్వారా ఉద్యోగ భద్రత తగ్గించడం, కాంట్రాక్టు విధానాన్ని విస్తరించడం, సమ్మె హక్కును పరిమితం చేయడం, యాజమాన్యానికి అధిక అధికారాలు ఇవ్వటం వంటి చర్యలు కార్మికుల జీవన భద్రతపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయన్నారు. ఎనిమిది గంటల పని దినం హక్కును కాపాడాలని స్థిరమైన ఉద్యోగా భద్రత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు రామంజమ్మ, తాండూర్ ప్రాజెక్టు అంగన్వాడీ టీచర్స్ సరస్వతి, తిరుమలమ్మ, లక్ష్మి ,సుజాత, పద్మ సువర్ణ ,భారతి, తదితరులు పాల్గొన్నారు.

## అసంక్రమిక వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక కార్యక్రమాలు:
## దుద్దెడ శిబిరాన్ని తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) సిద్దిపేట, ఏప్రిల్ 1: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా కొండపాక మండలంలోని దుద్దెడ గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో నిర్వహిస్తున్న అసంక్రమిక వ్యాధుల నిర్ధారణ శిబిరాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు రెండవ దశలో అసంక్రమిక వ్యాధులపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందిస్తున్నామని పేర్కొన్నారు.అలాగే అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లు మరియు గ్రామస్థాయిలో క్యాన్సర్ నిర్ధారణ శిబిరాలు నిర్వహిస్తూ, అవసరమైన చికిత్స మందులు అందించనున్నట్లు తెలిపారు.ఇదే విధంగా ఈ నెల 6వ తేదీ నుండి 11వ తేదీ వరకు ప్రత్యేక ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ (ఎన్‌సీడీ) డాక్టర్ వినోద్ బాబ్జి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ మహేందర్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి అభివృద్ధికి నిధులు మంజూరుకై వినతి....



బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి మున్సిపాలిటీలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు,అత్యవసరంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయాలని పురపాలక పరిపాలన శాఖ ప్రభుత్వ కార్యదర్శి,పురపాలక పరిపాలన కమిషనర్ డైరెక్టర్ డాక్టర్ టికె శ్రీదేవిని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతిలు బుధవారం ఆమె కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.డంపింగ్ యార్డు అభివృద్ధి,కంపౌండ్ వాల్,డి ఆర్ సి సి షెడ్,అంతర్గత రహదారి,విద్యుత్ దీపాలు,వైకుంఠ ధామం అభివృద్ధి,పట్టణంలో ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ కోసం 11నూతన స్వచ్ఛ ఆటోల కొనుగోలు,వివిధ వార్డులలో సీసీ రోడ్లు,మురుగు కాలువల నిర్మాణం.ఇద్దరు శానిటేషన్ ఇన్స్ పెక్టర్ ల నియామకం,అదేవిదంగా సరిపడా శానిటేషన్ సిబ్బందిని నియమించాలని,పట్టణంలోని పలు ప్రాంతాలలో సల్లేజ్ డ్రైన్ లు,వాటి విస్తరణ పనుల నిర్మాణానికి వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని కోరారు.సానుకులంగా స్పందించిన ఆమె పట్టణ అభివృద్ధి పనులకు నిధులు సమాకూర్చేందుకు కృషి చేస్తానని తెలిపినట్లు వారు పేర్కొన్నారు.నాయకులు దావా రమేష్ తదితరులు ఉన్నారు.

## పరోక్ష ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి.....

జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రభుత్వ నిబంధనలు,మార్గదర్శకాల ప్రకారం క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్‌పర్సన్,వైస్ చైర్‌పర్సన్ పరోక్ష ఎన్నికలను పారదర్శకంగా,శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య సూచించారు.ఏప్రిల్ 4, 2026న నిర్వహించనున్న పరోక్ష ఎన్నికల దృష్ట్యా బుధవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయం,ఎన్నికల వేదికలను స్థానిక ఎసిపి,తహసీల్దార్,మున్సిపల్ కమిషనర్‌తో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని,ఎన్నికల నోటీసులను ఎన్నికైన కౌన్సిలర్లకు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కౌన్సిలర్లకు కూర్చునే ఏర్పాట్లు,సమావేశ మందిరంలో సక్రమ అమరికలు,భద్రతా ఏర్పాట్లు,ప్రవేశ నిష్క్రమణ మార్గాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.అదేవిధంగా ఎన్నికలు సజావుగా జరిగేలా వేదిక,మైక్ వ్యవస్థ,రికార్డు నిర్వహణ వంటి అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు.అసిస్టెంట్ ఇంజనీర్‌కు ప్రత్యేకంగా సూచనలు ఇస్తు ఎన్నికల వేదిక పరిసర ప్రాంతాలలో బారికేడింగ్‌ను సక్రమంగా ఏర్పాటు చేసి అనవసర గుంపులు చేరకుండా చర్యలు తీసుకోవాలని,వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలు కేటాయించి రాకపోకలు సులభంగా జరిగేలా చూడాలని ఆదేశించారు.సమావేశ ప్రాంగణంలో తాగునీరు,విద్యుత్,శానిటేషన్ వంటి మౌలిక సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసి ఎలాంటి లోపాలు తలెత్తకుండా పర్యవేక్షించాలని తెలిపారు.చట్టం శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా స్థానిక ఎసిపి,సిఐ లు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని,ఎటువంటి అనూహ్య పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి,పరోక్ష ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.

## లైసెన్స్ సర్వేయర్ల సంఘం
## రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా రంగు శివలి

హైదరాబాద్‌లో ఏకగ్రీవంగా కొలువుదీరిన రాష్ట్ర నూతన కార్యవర్గం

సర్వేయర్ల సమస్యల సాధన,రైతుల భూవివాదాల పరిష్కారమే ప్రధాన ధ్యేయం



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్01(లోకల్ గైడ్ న్యూస్):తెలంగాణ రాష్ట్ర లైసెన్స్ సర్వేయర్ల సంఘం నూతన కార్యవర్గం బుధవారం హైదరాబాద్‌లో కొలువుదీరింది. సభ్యులందరి ఏకాభిప్రాయంతో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా వరంగల్ జిల్లాకు చెందిన రంగు శివ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇదే క్రమంలో రాష్ట్ర సలహాదారుడిగా దుగ్గొండికి చెందిన చెలికాని రాజు, రాష్ట్ర-జిల్లా సమన్వయకర్తగా గాదె అభినవ్‌ను ఎంపిక చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు నగర రమేష్ ప్రకటించారు. శివ అంకితభావం, నిరంతర శ్రమను తగిన విధంగా గుర్తించి పూర్తి మద్దతుతో ఈ బాధ్యతలు అప్పగించినట్లు ఆయన స్పష్టం చేశారు.ఎన్నిక అనంతరం నూతన కార్యనిర్వాహక అధ్యక్షుడు రంగు శివ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వర్తిస్తానని తెలిపారు. సమీప భవిష్యత్తులో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర 'భూభారతి' కార్యక్రమంలో లైసెన్స్ సర్వేయర్ల పాత్ర అత్యంత కీలకమని ఆయన గుర్తుచేశారు. క్షేత్రస్థాయిలో పారదర్శకంగా సర్వేలు పూర్తిచేసి రైతుల భూసమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామని, దానికితోడు సర్వేయర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందుల సాధన కోసం నిరంతరం కృషిచేస్తానని ఉద్ఘాటించారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు నగర రమేష్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు దేవునూరి రాజుతో పాటు రాష్ట్ర, జిల్లా సభ్యులందరికీ ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రబీ ప్యాడీ కొనుగోళ్లకు పూర్తి
## ఏర్పాట్లు చేయాలి: కలెక్టర్ కె. హైమావతి ఆదేశాలు




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) సిద్దిపేట, ఏప్రిల్ 1: రబీ (యాసంగి) 2025-26 సీజన్‌లో ప్యాడీ కొనుగోళ్లను సజావుగా నిర్వహించేందుకు అన్ని కొనుగోలు కేంద్రాల్లో ముందుగానే సమగ్ర ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు.బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, ధాన్యం సేకరణ మరియు మద్దతు ధర అమలుపై పలు సూచనలు చేశారు. జిల్లాలో ఈసారి దిగుబడి పెరిగిన నేపథ్యంలో అవసరమైన సంఖ్యలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.కేంద్రాల్లో రైతులకు తాగునీరు, టెంట్లు, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, మాయిశ్చర్ మీటర్లు, గన్నీ బ్యాగులు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. అకాల వర్షాల వల్ల నష్టం జరగకుండా ఎత్తైన ప్రదేశాల్లో కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ధాన్యాన్ని బాగా ఆరబెట్టిన తర్వాతే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.అలాగే ధాన్యాన్ని సమయానికి మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, మిల్లుల సామర్థ్యానికి అనుగుణంగా నిల్వ సదుపాయాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎక్కడైనా నిర్లక్ష్యం



తలెత్తితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో డీఆర్డీఓ జయదేవ్ ఆర్య, సివిల్ సప్లై అధికారులు, మార్కెటింగ్ శాఖ అధికారులు మరియు ఇతర సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన సభలు సమస్యల పరిష్కార వేదికలుగా జరగాలి
## -తెలంగాణ వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 1 : ప్రభుత్వం ఏప్రిల్ 2న నిర్వహించనున్న ప్రజాపాలన గ్రామ సభలు ప్రజా సమస్యల పరిష్కార వేదికలుగా మారాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.బుధవారం విలేకరులతో మాట్లాడుతూ, గతంలో ప్రజాపాలన సందర్భంగా ప్రభుత్వం ప్రజల నుంచి దరఖాస్తులు సేకరించి అనేక సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక చేపట్టిందని, అయితే అవి కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని విమర్శించారు.అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.2500 ఆర్థిక సహాయం, భూమిలేని పేదలకు ఏడాదికి రూ.12,000, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతులకు రైతు భరోసా, పంటలకు బోనస్, మద్దతు ధర కొనుగోలు కేంద్రాలు వంటి హామీలు ఇచ్చారని గుర్తు చేశారు.అలాగే వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్ల పెంపు, కొత్త పెన్షన్ల మంజూరు, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, తులం బంగారం, ఆటో డ్రైవర్లకు రూ.12 వేల సాయం, ఉద్యమకారులు మరియు ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు, ఉపాధి హామీ కూలీలకు 150 రోజుల పని, రోజుకు రూ.400 కూలి వంటి అనేక హామీలు ఇచ్చారని తెలిపారు.గ్రామీణ అభివృద్ధికి పంచాయతీ పాలన కీలకమని, అందుకు అవసరమైన నిధుల కేటాయింపు, గ్రామ సమస్యల పరిష్కారం, పెండింగ్ హామీల అమలుపై స్పష్టమైన నిర్ణయాలు ఈ గ్రామ సభల్లో తీసుకోవాలని కోరారు.ప్రజాపాలన సభల్లో ఇప్పటివరకు అమలు చేసిన పనులను వెల్లడించి, భవిష్యత్తులో అమలు చేయాల్సిన అంశాలపై గ్రామసభ తీర్మానాలు చేయాలని కొండబోయిన నాగేశ్వరరావు సూచించారు.

## గిరిజన విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకు చర్యలు...
## రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్

మినీ గురుకులం ను 10వ తరగతి వరకు నడిపేలా అప్ గ్రేడ్

ధర్మారం గిరిజన మినీ గురుకులంలో నిర్మించనున్న అదనపు తరగతుల పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి లక్ష్మణ్ కుమార్




ధర్మారం, ఏప్రిల్ 01:-(లోకల్ గైడ్)గిరిజన విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకు చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.బుధవారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మారం గిరిజన మినీ గురుకులంలో నిర్మించనున్న అదనపు తరగతుల పనులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉన్న సమయంలో మినీ గురుకులం పర్యటించినప్పుడు పిల్లలు పడుతున్న బాధలను గమనించి జిల్లా కలెక్టర్ సహకారంతో డైనింగ్ హాల్ నిర్మాణం పూర్తి చేశామని మంత్రి గుర్తు చేశారు. ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలకు చెందిన పిల్లలకు బాగా చదువుకోవాలని లక్ష్యంతో అవసరమైన చర్యలు చేపడుతున్నామని అన్నారు. ధర్మారం గిరిజన శాఖ మినీ గురుకులం విద్యార్థుల సంఖ్య పెంచాలని, ఈ గురుకులం ప్రస్తుతం ఐదవ తరగతి వరకు ఉందని, దీనిని అప్ గ్రేడ్ చేస్తూ 10వ తరగతి వరకు నడిపేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తే వెంటనే ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతులు జారీ చేస్తామని మంత్రి పేర్కొన్నారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన పిల్లలకు మంచి భవిష్యత్తు ఉండాలని లక్ష్యంతో 200 కోట్లతో ఇండియా సమీకృత గురుకులాలను నిర్మిస్తున్నారని మంత్రి తెలిపారు. ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన గురుకులాలు ఒకేచోట అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తామని, ఈ పనులు వారం రోజులలో ప్రారంభమవుతాయని అన్నారు.ధర్మారం మండలంలో ఐటీఐ మంజూరు చేసామని ఈ పనులు త్వరలో ప్రారంభమవుతాయని అన్నారు. గతంలో వైయస్సార్ హయాంలో ధర్మారంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడంలో తాను కీలకపాత్ర పోషించానని, ప్రస్తుతం ఎక్కడ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టామని అన్నారు. సంక్షేమ శాఖ పరిధిలో వివిధ వర్గాలకు చెందిన గురుకులాలు రెహించల్ పాఠశాలలో అవుట్సోర్సింగ్ కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేసే టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ కు జీతాలు, డైట్ చార్జీలు కాస్మెటిక్ చార్జీలుగత ప్రభుత్వం నెలల తరబడి జీతాలు చెల్లించక పెండింగ్లో పెట్టేదని, ప్రస్తుతం డిప్యూటీ సీఎం సహకారంతో ప్రతినెలా 7 తేదీ లోపు ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఏప్రిల్, మే నెలలో గురుకులాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అక్కడ అవసరమైన మరమత్తు పనులు పూర్తి చేసి విద్యార్థులకు రాబోయే విద్యా సంవత్సరం నాటికి మరింత మెరుగ్గా గురుకులాలను సిద్ధం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల కాలంలో ధర్మారం గిరిజన మినీ గురుకులం రూపు రేఖలు మారిపోయాయని కలెక్టర్ తెలిపారు. మంత్రివర్యులు ఆదేశాల మేరకు డైనింగ్ హాల్ నిర్మాణం, పిల్లల కోసం డార్మటరీ లో పడకలు గతంలో ఏర్పాటు చేశామని అన్నారు. నేడు పీఎం జుగా ( ప్రధాన మంత్రి జన్ జాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్) యోజన కింద కోటి 10 లక్షల రూపాయలు ఖర్చు చేసి హాస్టల్ భవనం, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను చేపట్టామని అన్నారు.గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ఉన్న అన్ని మినీ గురుకులాల్లో ప్రభుత్వం పిల్లలు సరదాగా గడిపేందుకు ఆట వస్తువులు, పిల్లలకు సైకిల్స్ పంపిణీ చేస్తుందని అన్నారు. మినీ గురుకులంలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చర్యల వల్ల ఇక్కడ పనిచేసే స్టాఫ్, ఉపాధ్యాయులపై మరింత బాధ్యత రావాలని, ఇక్కడ చదివే పిల్లలందరికీ నాణ్యమైన అందేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. మిగిలిన జిల్లాలతో పోలిస్తే పనులు పెద్దపల్లి జిల్లాలోనే ముందుగా ప్రారంభమవుతున్నాయని, వీటిని నాణ్యతతో త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకుని రావాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం ధర్మారం లోని ప్రభుత్వ స్థలాలను జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో గంగయ్య, తహసిల్దార్ శ్రీనివాస్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్
## పథకం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు




రంగారెడ్డి, (లోకల్ గైడ్ ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రైమ్ మినిస్టర్ ఇంటర్న్ షిప్ స్కీమ్ యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను కల్పించడంలో కీలకంగా మారింది. ఈ పథకం ద్వారా నైపుణ్య శిక్షణ, అప్రెంటిస్‌షిప్, ఇంటర్న్‌షిప్ వంటి కార్యక్రమాలలో పాల్గొనే అవకాశం లభిస్తుంది. ఇప్పటికే నేషనల్ అప్రెంటిస్ షిప్ ట్రైనింగ్ స్కీమ్ (నేషనల్ అప్రెంటిస్‌షిప్ శిక్షణ పథకం), (నేషనల్ అప్రెంటిస్‌షిప్ ప్రోత్సాహక పథకం) కింద శిక్షణ పొందిన వారు కూడా ఈ పథకానికి అర్హులుగా పరిగణించ బడతారు. అయితే, దరఖాస్తు తేదీ నాటికి గత ఆర్థిక సంవత్సరంలో కుటుంబ వార్షిక ఆదాయం రూ.12 లక్షలకు మించకూడదు. అలాగే కుటుంబంలో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి ఉన్నా అర్హత ఉండదు. దరఖాస్తు చేయడానికి అభ్యర్థులు తమ పూర్తి చిరునామా, మొబైల్ నంబర్, ఈమెయిల్, ఆధార్ (బ్యాంక్ ఖాతాతో అనుసంధానం), విద్యార్హతలకు సంబంధించిన మెమోలు (ఎస్ఎస్ సి, ఇంటర్, ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, పీజీ) సిద్ధంగా ఉంచుకోవాలి. చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు గత సెమిస్టర్ మార్కుల మెమోను సమర్పించాలి. అభ్యర్థులు ప్రైమ్ మినిస్టర్ ఇంటర్న్ షిప్ స్కీం పోర్టల్ ద్వారా నమోదు చేసుకుని, ఈ-కేవైసీ పూర్తి చేసి, అవసరమైన పత్రాలను 7ఎంబి లోపు జెపిఈజి/పిడిఎఫ్ ఫార్మాట్‌లో అప్లోడ్ చేయాలి. అనంతరం తమ అర్హతలకు అనుగుణంగా గరిష్టంగా మూడు ఇంటర్న్‌షిప్ అవకాశాలను ఎంపిక చేసి దరఖాస్తు సమర్పించాలి. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని అధికారులు సూచించారు. మరిన్ని వివరాల కోసం టోల్ ఫ్రీ నంబర్ 1800-116-090 ను సంప్రదించవచ్చు లేదా జిల్లా పరిశ్రమల కేంద్రాన్ని సంప్రదించవచ్చు.

## ఆంజనేయ స్వాముల ఇరుముడి కార్యక్రమం



ఖమ్మం జిల్లా,కారేపల్లి:లోకల్ గైడ్, ఏప్రిల్ 1 : భక్తిభావం వెల్లివిరిసింది.. హనుమన్నామ స్మరణతో మారుతీ నిలయం మార్మోగింది. కారేపల్లి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని సామ్య తండా శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం ఆంజనేయ స్వామి దీక్ష విరమణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.గత కొన్ని రోజులుగా కఠిన నియమ నిష్ఠలతో దీక్షను ఆచరించిన స్వాములు, సంప్రదాయబద్ధంగా ఇరుముడి కట్టుకుని స్వామివారిని దర్శించుకున్నారు. మారుతీ నామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక చైతన్యంతో నిండిపోయింది.లోక కళ్యాణం కోసం ప్రత్యేక హోమాలుదీక్ష విరమణ సందర్భంగా ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో విశేష హోమ పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ పూర్ణాహుతి సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో హేమలత బాలాజీ పోలంపల్లి సర్పంచ్ &ఖమ్మం జిల్లా దిశా కమిటీ సభ్యురాలు,గుగులోత్ సర్వన్ ఉప సర్పంచ్, వాంకుడోత్ బన్సీలాల్ (పాత్రికేయులు), భూక్యా రవీందర్, బోడా రవి, హట్కర్ రాంబాబు, అంగోత్ రాములు, వాంకుడోత్ రవికుమార్, దారావత్ కళ్యాణ్, గుగులోత్ నవీన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం కేవలం ఒక మతపరమైన వేడుకగా కాకుండా, గ్రామంలో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందించే వేదికగా నిలిచింది. నిర్వాహకులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడంతో ఉత్సవం దిగ్విజయంగా ముగిసింది.

## మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన చైర్ పర్సన్ దంపతులు..



బెల్లంపల్లి (లోకల్ గైడ్)తెలంగాణ రాష్ట్ర కార్మిక,గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ ను హైదరాబాద్ సోమాజిగూడలోని మంత్రి నివాసంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులకు శుభాకాంక్షలు తెలుపి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## కోటపల్లి మండలం లోని మోత్కుపల్లి గ్రామ పంచాయతీ కి జాతీయ స్థాయి పంచాయతీ అవార్డు




లోకల్ గైడ్ తెలంగాణ వికారాబాద్ :జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామ పంచాయతీలకు ఇచ్చే ప్రతిష్టాత్మక " దీన్ దయళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాల"కు గాను మన తెలంగాణ రాష్ట్రంలోని రెండు గ్రామ పంచాయతీలు, వికారాబాద్ జిల్లా పరిధిలోని కోట్ పల్లి మండలము మోత్కుపల్లి గ్రామ పంచాయతీ మరియు సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి మండలము లోని ఫసల్వాడి గ్రామ పంచాయతీలు ఎన్నిక కాబడ్డాయి. ముఖ్యంగా, మన వికారాబాద్ జిల్లా కోట్ పల్లి మండలము మోత్కుపల్లీ గ్రామ పంచాయతీనకు "గుడ్ గవర్నన్స్" విభాగంలో అవార్డు రావడం జరిగింది. ఇందులో భాగంగా, గ్రామస్థులందరికి ఆన్లైన్ పౌర సేవలు అందించుట, భారత్ నెట్ మరియు జూజ సేవలు అందుబాటులో నుండుట,100% గ్రామ పంచాయతీ ఆదాయ వ్యయాలను, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికను ఆన్లైన్ వెబ్సైట్ (వ-స్త్రతీఖుఎ ంఖుతీఖుయ) లో పొందు పరుచుట. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు , పి ఎం జె డి వై పి ఎం ముద్ర , పీఎం కిసాన్ ఉమంగ్ , ఎంజైరేగ్స్ (వీబీజీ - =ూవీ+) మరియు ాావీ+-఑×ూనూా వంటి పథకాలను డిజిటల్ ప్లాటఫోరమ్ ద్వారా పౌరులకు అందించుట. పారదర్శకంగా మరియు జవాబు దారితనం తో కూడుకున్న గ్రామ సభలు మరియు గ్రామ పంచాయతీ సమావేశాలను సమర్ధవంతంగా నిర్వహించుట తగిన గ్రామ పంచాయతీ రికార్డులను సమర్ధవంతంగా నిర్వహించినందుకు గాను ఈ అవార్డు లభించినందున, తెలంగాణ రాష్ట్ర శాసన సభ గౌరవ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు మరియు వికారాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ. దీపక్ తివారీ గారు హర్షం వ్యక్తం చేశారు మరియు మోత్కుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలకు, ఎంపీవో , ఎంపీడీఓ డి ఎల్ పి ఓ, డిపిఓ (జిల్లా పంచాయతీ అధికారి)లను అభినందించారు.

## యాదవ కురుమ ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమం జయప్రదం చేయండ

-కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో మేకల మల్లిబాబు యాదవ్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 1 : ఈనెల 5వ తారీఖున ఖమ్మం జిల్లా యాదవ కురుమల సర్పంచుల, ఉప సర్పంచుల, మార్కెట్ కమిటీ చైర్మన్ ల, మున్సిపల్ కౌన్సిలర్ల మరియు అధికార కాంగ్రెస్ పార్టీ ఏకైకయాదవ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కి జరిగే సన్మాన కార్యక్రమమును జయప్రదం చేయవలసిందిగా అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. సన్మాన కార్యక్రమం ప్రచారంలో భాగంగా బుధవారం నాడు సన్మాన కరపత్రములను కారేపల్లి మండలంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ బీసీలలో అధిక జనాభా కలిగిన యాదవ కురుమలకు రాజకీయంగా జనాభాకు తగ్గట్లుగా ప్రాధాన్యత లేకపోవడం చాలా దురదృష్టకరమని, ఇంకా కుల వృత్తిని మాత్రమే గౌరవంగా పూజించడం, విద్యాపరంగా వెనుక పడటం, ఐక్యత లోపించడం లాంటి అంశాల వలన రాజకీయంగా సామాజికంగా, వెనుకబడి పోతున్నామని, యాదవ్ కురుమల సంఘటిత లక్ష్యంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, కావున రాజకీయా లతీతంగా, వర్గాల కతీతంగా, పార్టీలకతీతంగా యువకులు మేధావులు, రాజకీయ నాయకులు సన్మాన కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి మాజీ దేవస్థానం చైర్మన్ అడ్డగోడ ఐలయ్య , మారబోయిన రాము దేగల ఉపేందర్ , ఇమ్మడి తిరుపతి రావు ,ఉప సర్పంచ్ నన్నే బోయిన ఉపేందర్ , బచ్చల కూరి నరేష్ , నిజంగా నరేష్ చెవుల లక్ష్మీనారాయణ , ఇమ్మడి సీత , దేగల సైదులు రాబోతు నరసింహ , గోసి రమేష్ , పాలిక వీరస్వామి, ఎనిక రవి, గద్దం వెంకటేశ్వర్లు, బోళ్ల రమేష్ కడారి వెంకట్, మేకల కుమార్, గడ్డమీది శ్రీను తోకల సాయి, మేకల హరీష్, జంగా మధు, ఏర్నాగి సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పారాక్వాట్ పురుగుమందుపై తాత్కాలిక నిషేధం: రైతులకు వ్యవసాయ శాఖ హెచ్చరిక



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) సిద్దిపేట, ఏప్రిల్ 1: రాష్ట్ర ప్రభుత్వం పారాక్వాట్ (ఘుతీఘునభ్) మరియు దాని ఉత్పత్తులపై తాత్కాలిక నిషేధం విధించిన నేపథ్యంలో, జిల్లాలోని రైతులు, ఎరువుల దుకాణదారులు ఈ ఆదేశాలను కచ్చితంగా పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి సూచించారు.ప్రభుత్వ ఉత్తర్వులు +.ా.వీం.చీశీ.24, తేదీ 31.03.2026 ప్రకారం పారాక్వాట్ వాడకం వల్ల మనుషులు, పశువులు మరియు పర్యావరణంపై తీవ్ర ప్రభావాలు ఉన్నట్లు నివేదికలు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ మేరకు పారాక్వాట్ మరియు దాని ఉత్పత్తుల అమ్మకం, పంపిణీ, తయారీ మరియు వినియోగం పూర్తిగా నిషేధించబడింది. ఈ నిషేధం తక్షణ ప్రభావంతో 60 రోజుల పాటు అమల్లో ఉంటుంది.ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. రైతులు ఈ కాలంలో పారాక్వాట్ వాడకాన్ని పూర్తిగా నిలిపివేసి, ప్రత్యామ్నాయ సురక్షిత పురుగుమందులు మరియు సమగ్ర పురుగు నిర్వహణ పద్ధతులు అనుసరించాలని సూచించారు.ఈ నిర్ణయం రైతుల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ మరియు స్థిరమైన వ్యవసాయం కోసం తీసుకున్నదని అధికారులు తెలిపారు.

## బూతు స్థాయి ఏజెంట్ల నియామకానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి




లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా ప్రతినిధి : బుధవారం ప్రత్యేక ఇంటెన్సివ్ పునః పరిశీలన (ఎస్ ఆర్ ఐ)లో భాగంగా బూతు స్థాయి ఏజెంట్ల నియామకం, మ్యాపింగ్ ప్రక్రియ, ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులు, లాజికల్ ఎర్రర్స్ పై (మసక బారిన ఫోటోలు, ఫోటో వెనుక చెట్లు, వేరేవారి ఫోటోలు ఉండడం పై) జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ... ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేనట్లయితే ఎస్ఐఆర్ పారదర్శకంగా ఉంటుందన్నారు. జిల్లాలో 1133 వార్డులు ఉన్నాయని, రాజకీయ పార్టీలు పూర్తిస్థాయిలో బూత్ స్థాయి ఏజెంట్ లను నియమించడం లేదని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ఏప్రిల్ 3 నాటికి బిఎల్ఏ ల జాబితాలను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో బూతు స్థాయి అధికారులను సంప్రదించి బోగస్, డబుల్, మరణించిన ఓటర్ల ను తొలగించే విషయంలో వ స్థానికంగా ఉన్న బిఎల్ఏ ల సహకారం ఎంతో అవసరమని కలెక్టర్ తెలిపారు. పూర్తిస్థాయిలో బిఎల్ఏ ల జాబితాను సమర్పించినట్లయితే వారికి శిక్షణ ఇచ్చి పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. ఓటర్ జాబితాకు సంబంధించి ఏవైనా తప్పులు దొర్లినట్లయితే ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకునే విధంగా ప్రజలకు సూచించాలని వివిధ పార్టీల ప్రతినిధులకు సూచించారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవడం తో పాటు లాజికల్ ఎర్రర్స్ (మసకబారిన, వెనుక భాగంలో చెట్లు ఉన్న, ఇతరుల ఫోటోలు రావడం వంటివి) సరి చేసుకునే విధంగా ప్రజల అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి, డిఆర్వో మంగీలాల్, ఆర్డీవోలు వాసు చంద్ర, కె.అనిత, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నైమత్ అలీ, తహసీల్దారులు లక్ష్మీనారాయణ, వెంకటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ.... ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలి....

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషర్ ఝా బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులపై పోలీసులు తక్షణమే స్పందించి,సమగ్ర విచారణ జరిపి చట్టపరంగా సమస్యలను పరిష్కరించాలని ఆయన ఆదేశించారు.పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదులు చేసే బాధితులకు న్యాయం జరిగేలా పారదర్శకంగా వ్యవహరించాలని ఎసిపి ప్రకాష్,సిఐ ప్రమోద్ రావు లను ఆదేశించారు.ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెంపొందే విధంగా సేవలు అందించాలని,ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యంతో తీసుకొని ఆలస్యం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం రామకృష్ణాపూర్ నుండి మంచిర్యాల వైపు వచ్చే రహదారిలో ఉన్న ఎసిసి సమీపంలోని బ్లాక్ స్పాట్ ప్రాంతాన్ని కమిషనర్ పరిశీలించారు.తరచు జరుగుతున్న రోడ్డు ప్రమాదాల కారణాలను గుర్తించి,నివారణ చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.రోడ్డు భద్రతను మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టి ప్రమాదాల సంఖ్యను తగ్గించాలని ఆదేశించారు.ప్రజల ప్రాణ రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా అమలు చేయాలని కమిషనర్ పేర్కొన్నారు.



## ప్రవేశ పరీక్షా కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలలో ఇంటర్మీడియట్

మొదటి సంవత్సరం, ప్రవేశం కొరకు దరఖాస్తు




లోకల్ గైడ్,వికారాబాద్ : 2026-27 విద్యాసంవత్సరానికి జిల్లాలో వికారాబాద్, ఖ+దీఎ కోడంగల్ మరియు దోమ కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, (ఇంగ్లీషు మీడియం- ప్రవేశము కొరకు తేది.03.05.2026 నాడు జరుగు 2026 ఉమ్మడి ప్రవేశ పరీక్ష కు మార్చి 2026 లో 10వ తరగతి పరీక్షకు హాజరైన విద్యార్థినుల నుండి ఆన్ లైన్ ద్వారా తేది : 16.03.2026 నుండి తేది: 15.04.2026 వరకు కోరబడుచున్నవి. దరఖాస్తు రుసుము రూ.200/- ప్రవేశ పరీక్షలో ప్రతిభ మరియు కె.జి.బి.వి. మార్గదర్శకాల ప్రకారం విద్యార్థుల ఎంపిక జరుగును. ఈ కళాశాలలో ప్రత్యేక ఫ్యాకల్టీ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఉచిత భోజనం, వసతితో పాటు స్టడీ మెటీరియల్, రిఫరెన్స్ బుక్స్ తో గల లైబ్రరీ, సైన్స్ మరియు కంప్యూటర్ లాబ్స్, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ఇతర వివరాల కొరకు లో పొందు పర్చిన బులెటిన్ చూడవచ్చును. వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబరు : 8333958595.

## కస్తూర్బా పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) సిద్దిపేట ఏప్రిల్ 1: జగదేవ్ పూర్ మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించారు.విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, నాణ్యమైన ఆహారం వండాలని, వంటగది పరిశుభ్రత పాటించాలని వంట సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థులకు కూర ముందుగా, తరువాత అన్నం వడ్డించాలని, అవసరమైతే వారి వద్దకే వెళ్లి మరల వడ్డించాలని సూచించారు.అలాగే బాలికలకు కరాటే శిక్షణ తప్పనిసరిగా ఉండాలని, ఇది ఆత్మరక్షణతో పాటు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. విద్యాలయంలో హాజరు, స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించి పలు సూచనలు చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం తీగుల్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారికి సూచించారు. ఆసుపత్రిలో అవసరమైన మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేయించాలని ఆదేశించారు.

## 'మన పోలీస్ మన ఊరు'తో గ్రామాల భద్రతకు నూతన దిశ: సీపీ రష్మీ పెరుమాల్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) సిద్దిపేట, ఏప్రిల్ 1: రాయపోల్ మండలంలోని తిమ్మక్కపల్లి గ్రామాల్లో భద్రతా వాతావరణాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాల్ 'మన పోలీస్ మన ఊరు' అనే వినూత్న సామాజిక పోలీసింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా తిమ్మక్కపల్లి గ్రామాన్ని కమిషనర్ సందర్శించారు. గ్రామస్తులు ఘనస్వాగతం పలికిన అనంతరం హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించారు. 'సిద్దిపేట సురక్ష నేత్ర' కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఏర్పాటు చేసిన 16 సీసీటీవీ కెమెరాలను ప్రారంభించారు. అలాగే గ్రామంలో 100కు పైగా మొక్కలు నాటారు.తదుపరి గ్రామ యువతతో కలిసి వాలీబాల్ మ్యాచ్‌ను ప్రారంభించి, తిమ్మక్కపల్లి పాఠశాల విద్యార్థులతో ముచ్చటించి పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, తల్లిదండ్రులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, యువతను మద్యపానానికి దూరంగా ఉంచాలని గ్రామస్తులను కోరారు. పోలీస్ శాఖ ప్రజలతో కలిసి సమాజ అభివృద్ధికి పనిచేస్తుందని, ఇతర శాఖలతో సమన్వయం ద్వారా సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.రాబోయే 910 నెలల్లో జిల్లాలో 25 నుండి 30 సురక్షిత గ్రామాలను రూపొందించడం లక్ష్యమని పేర్కొన్నారు.కార్యక్రమం అనంతరం గ్రామస్తులతో కలిసి భోజనం చేస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు.

## రేషన్ బియ్యం పంపిణీ పథకం పరిశీలించిన కౌన్సిలర్...



బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి పట్టణంలోని15వ వార్డులో రేషన్ బియ్యం పంపిణీ పథకం కార్యక్రమాన్ని కౌన్సిలర్ చింతల వసంత బుధవారం ప్రారంభించారు.3నెలల పాటు అందించనున్న ఈ రేషన్ బియ్యాన్ని అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేస్తు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతు ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం తీసుకుంటున్న పథకాలను ప్రతి ఇంటికి చేరేలా చేయడం తమ బాధ్యత అని తెలిపారు.అంతేకాకుండా రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని డీలర్ ను ఆదేశించారు.రేషన్ దుకాణాలలో లబ్ధిదారులకు సన్న బియ్యం అందజేస్తుండడంతో ప్రతి కుటుంబం ఆనందంగా సద్వినియోగం చేసుకుంటున్నారని ఆనందం వ్యక్తం చేశారు.3నెలల రేషన్ బియ్యం ఒకేసారి అందించడం తమకు ఎంతో ఉపశమనం కలిగించిందని స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ముఖ్యంగా ఆర్థికంగా బలహీన వర్గాలకు మూడు నెలలకు సరిపడా సన్న బియ్యం పంపిణీ చేయడం పెద్ద మద్దతుగా నిలుస్తుందని ఆనందం వ్యక్తం చేశారు.

## కల్తీ ఐస్ క్రీమ్ కేంద్రాలపై జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసుల మెరుపు దాడులు.

- ఐస్ క్రీమ్ తయారీలో ప్రమాదకర రసాయనాలు స్వాధీనం.
- శ్రీ నందిని ఐస్ క్రీమ్ కేంద్రంలో కల్తీ ముడి సరుకుల కలకలం.
- జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అన్వర్ పాషా.



లోకల్ గైడ్/తాండూర్: తాండూర్ పట్టణంలోనీ వివిధ కేంద్రాల్లో కల్తీ ఐస్ క్రీమ్ తయారీ కలకలం రేపింది.ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతూ, నిబంధనలకు విరుద్ధంగా కల్తీ ఐస్ క్రీమ్స్ తయారు చేస్తున్న కేంద్రాలపై జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అన్వార్ పాషా తన బృందంతో కలిసి తాండూరు పట్టణంలోని పలు తయారీ కేంద్రాలపై మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో భారీగా నిల్వ ఉంచిన కల్తీ ఐస్ క్రీమ్స్‌తో పాటు, తయారీకి ఉపయోగిస్తున్న ప్రమాదకరమైన రసాయనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు,టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తాండూరుకు చెందిన మహ్మద్ అఫ్సర్ (35) అనే వ్యక్తి ఎటువంటి అనుమతులు లేకుండా, ఐస్ క్రీమ్ తయారీలో వాడకూడని పారిశ్రామిక రంగులు, మరియు గడువు ముగిసిన ముడి సరుకులను వాడుతున్నట్లు గుర్తించాము. ఈ నేపథ్యంలో అతని వద్ద ఉన్న కల్తీ సామగ్రిని సీజ్ చేసినట్లు వెల్లడించారు.అదేవిధంగా, తాండూర్ పట్టణ పరిధిలోని ఎస్బిఐ కాలనీకి చెందిన డి. శ్రీనివాస్ (47) సాయిపూర్ రోడ్డులో నిర్వహిస్తున్న 'శ్రీ నందిని ఐస్ క్రీమ్' కేంద్రంలో జరిపిన తనిఖీల్లో నాణ్యత లేని, హానికరమైన పారిశ్రామిక రంగులు, గడువు ముగిసిన ముడి సరుకులను వాడుతున్నట్లు గుర్తించి కల్తీ ముడి సరుకులను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కల్తీ సామాగ్రిని స్వాధీనం చేసుకోవడంతో పాటు, నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, అధిక లాభాల కోసం కొంతమంది వ్యాపారులు... చిన్నారుల, సామాన్య ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అనుమతులు లేకుండా, అపరిశుభ్ర వాతావరణంలో, ప్రమాదకరమైన రంగులు కలిపి తయారు చేసే ఐస్ క్రీమ్స్ వల్ల తీవ్రమైన అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి కల్తీ వ్యాపారాలపై నిరంతరం నిఘా ఉంటుంది. ఆహార పదార్థాల తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించని వారిపై, కల్తీకి పాల్పడే వారిపై అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటాం," అని హెచ్చరించారు.ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా కల్తీ జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని స్పష్టం చేశారు.



## మిడ్జిల్ మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ చెక్కు పంపిణీ

పేదల కోసం ప్రభుత్వం అండగా నిలుస్తోంది: సర్పంచ్, ఉప సర్పంచ్



మిడ్జిల్, ఏప్రిల్ 1: (లోకల్ గైడ్ ):ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని సర్పంచ్ రాజు నాయక్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. బుధవారం మిడ్జిల్ మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ (జవీ=ఖీ) చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్దగుడ్ల గ్రామపంచాయతీకి చెందిన మూడవత్ సక్రికి రూ.60,000 విలువైన చెక్కును సర్పంచ్ రాజు నాయక్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ నాయక్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనారోగ్యం మరియు అత్యవసర పరిస్థితుల్లో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం వల్ల బాధిత కుటుంబాలకు ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కసిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వేములలో అర్ధరాత్రి గొర్రెల దొంగల హల్‌చల్

కారు వచ్చి దొంగతనం.. నాలుగు గొర్రెల అపహరణ గాలింపు ముమ్మరం: ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు

మిడ్జిల్, ఏప్రిల్ 1: (లోకల్ గైడ్ ):మండలంలోని వేముల గ్రామంలో అర్ధరాత్రి సమయంలో గొర్రెల దొంగల హల్‌చల్ కలకలం రేపింది. గ్రామానికి చెందిన బెట్టరి సత్యనారాయణ (తండ్రి: పెద్ద శంకర్) ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.వివరాల ప్రకారం.. మార్చి 31 రాత్రి సత్యనారాయణ తన గొర్రెలను దొడ్డిలో ఉంచి ఇంట్లో నిద్రిస్తున్నారు. రాత్రి సుమారు 11:40 గంటల సమయంలో దొడ్డిలో అనుమానాస్పద శబ్దాలు వినిపించడంతో బయటకు వెళ్లి చూడగా, గుర్తుతెలియని వ్యక్తులు ౨+ 07ాజ 3432 నంబరు గల కారులో వచ్చి గొర్రెలను ఎత్తుకెళ్తున్నట్లు గమనించారు. వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించగా, దొంగలు ఎదురు తిరిగి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటనలో సుమారు నాలుగు గొర్రెలు కనిపించకుండా పోయినట్లు బాధితుడు తెలిపాడు.ఈ విషయమై ఎస్సై శివనాగేశ్వర్ నాయుడు మాట్లాడుతూ, “ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాము. సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరిస్తున్నాము. వాహన నంబరు ఆధారంగా నిందితులను గుర్తించే చర్యలు కొనసాగుతున్నాయి. గ్రామ పరిసరాల్లో నిఘా పెంచి, ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టాం” అని తెలిపారు.అదేవిధంగా, గ్రామస్తులు రాత్రి సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీసు పహారా మరింత బలోపేతం చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

## మొక్క జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్



లోకల్ గైడ్ తెలంగాణ మహబూబాబాద్ :మహబూబాబాద్ నియోజక వర్గం నెల్లికుదురు మండల కేంద్రాలోని మార్క్ ఫెడ్ వారి, సహకార సంఘం వారి ఆధ్వర్యంలో మొక్క జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మురళి నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు పెద్దపీట వేసిందని అంతేకాకుండా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ని కూడా ఇస్తుందని రైతు భరోసా నిధులు కూడా ఇస్తుందని అంతేకాకుండా రైతు సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు కేంద్రనికి తీసుకురావాలని ప్రభుత్వం ఇచ్చిన మద్దతు ధరకే అమ్ముకోవాలని. అలాకాకుండా దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో , ఎంపీడీవో , మార్క్ ఫెడ్ అధికారులు, పిఎసిఎస్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ సర్పంచులు, మండల నాయకులు, జిల్లా నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పాల్గొన్నారు...

## డా. లయన్ కుసుమ భోగరాజు జన్మదినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు

## అన్నదానంతో సామాజిక సేవకు నాంది



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 01 (లోకల్ గైడ్ ప్రతినిధి)ప్రముఖ సామాజిక సేవకుడు డా. లయన్ కుసుమ భోగరాజు 59వ జన్మదినాన్ని పురస్కరించుకొని నివాన్ని ఫౌండేషన్, కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ సంయుక్తంగా, శ్రీనివాస్ సమాజ సేవ చారిటబుల్ ట్రస్ట్ లోపలుసేవాకార్యక్రమాలుఘనంగానిర్వహించబడ్డాయిలయన్స్ కుసుమభోగరాజు గుడ్ షెఫర్డ్ ఫర్ డిసబుల్డ్ ట్రస్ట్ బిక్షపతి ఎంక్లేవ్ చందానగర్ నందు ఈరోజు నుండి 18 తారీకు వరకు 9 గంటలకి అల్పాహారవిందుకుసుమ కమల రత్నం మొబైల్ ట్రస్ట్ 11 లయన్ మెమోరియల్ తరఫున వారు స్పాన్సర్ చేయడం జరిగింది ఈసందర్భంగాఏర్పాటుచేసిన బి.కె గూడా ఎస్ ఆర్ నగర్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సుమారు 350 మంది పేదలు, నిరాశ్రయులు అవసరమైనవారికిభోజనంఅందజేశారు. సేవా భావంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజల ప్రశంసలు అందుకుంది.అదేవిధంగా, స్థానికంగా



ఏర్పాటు చేసిన ప్రకటన ప్రకారం ప్రజలుఅధిక సంఖ్య లోహాజరైఅన్నదానకార్యక్రమంలోపాల్గొన్నారుఅన్నదానంలోపాల్గొన్నప్రజలుకుసుమకమలరత్నంమెమోరియల్ ట్రస్ట్ కుసుమ భోగరాజుకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు నిండు నూరేళ్లు ఆశీర్వాదాలు ప్రసాదనించాలని ప్రజలు దీవించారు.డాక్టర్ ఓగూరి నాగేశ్వరరావు, రిటైర్డ్ ఐఆర్ఎస్ పార్థసారథి, డా. లయన్ కుసుమ భోగరాజు, భాస్కర్ రావు గుంపర్తి, ముప్వ లక్ష్మి, దారుపల్లి అనిల్, ఫిలిం డైరెక్టర్ డోలంకి భీమేశ్వరరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, డా. లయన్ కుసుమ భోగరాజు సమాజ సేవలో ఎప్పుడూ ముందుండి సేవలందిస్తూ అనేక మందికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మెగా సిటీ కుసుమ భోగరాజు2018నుంచికొనసాగుతున్నారు

## మూడు సంవత్సరాల పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు ఆహ్వానం

జిల్లా సంక్షేమ అధికారి ఎం విశ్వజ....వెల్లడి

హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్01(లోకల్ గైడ్ న్యూస్):తెలంగాణ ప్రభుత్వం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దుర్గాబాయ్ దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళా సాంకేతిక శిక్షణా సంస్థ హైదరాబాద్ నందు మూడు సంవత్సరాల పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు అర్హులైన విధ్యార్థినీల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఎం విశ్వజ ఒక ప్రకటనలో తెలిపారు.2026-2027 విద్యా సంవత్సరానికి గాను తల్లిదండ్రులను కోల్పోయిన బాలికలు, తల్లిని లేదా తండ్రిని కోల్పోయిన బాలికలు, ఇతరత్రా కారణాల వలన నిరాశ్రయులైన బాలికలు, చిల్డ్రన్ హెం, మహిళా సంస్థలలోని బాలికలు, అక్రమ రవాణాకు గురైన బాధిత బాలికలు, దివ్యాంగ బాలికల నుండి ఈ క్రింది మూడు సం.ల డిప్లొమా కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.1)డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్ లో60 సీట్లు,2)డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ లో 60 సీట్లు,3) డిప్లొమా ఇన్ కంప్యూటర్ ఇంజనీరింగ్ లో 60 సీట్లు4)డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ లో 60 సీట్లు,5)డిప్లొమా ఇన్ సెమీ కండక్టర్ టెక్నాలజీ (న్యూ) లో 60 సీట్లు6) డిప్లొమా ఇన్ లాండ్ స్కేర్ డిజైన్ (న్యూ)లో 60 సీట్లు.ప్రతి కోర్సులో 60 సీట్లకు గాను మొత్తం 360 సీట్లలో 70% సీట్లు అనాధ బాలికలు, తల్లి లేదా తండ్రి కోల్పోయిన నిరుపేద బాలికలు డెస్టిట్యూట్స్, అక్రమ రవాణా బాధిత బాలికలుకు కేటాయించబడినవి. అంతే కాకుండా ఇట్టి బాలికలు పాలిటెక్నిక్ అర్హత ప్రవేశ పరీక్ష రాయకున్నా కనీసం పదవ తరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలి, 3 శాతం సీట్లు దివ్యాంగులకు కేటాయించడం జరిగిందని తెలిపారు.ఎంపికైన బాలికలకు ఉచిత విద్య తో పాటు వసతిని కూడా కల్పించబడనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు, అర్హులైన బాలికలు దరఖాస్తుతో పాటు ఆదాయ ధ్రువ పత్రం(అనాధ బాలికలకు అవసరం లేదు)తల్లిదండ్రుల మరణ ధృవీకరణ పత్రం, హాస్టల్ , హోమ్ నుండి డిక్లరేషన్/బోనఫైడ్ సర్టిఫికేట్, సంబంధిత సూపరింటెండెంట్, అధికారిచే ధృవీకరించిన సర్టిఫికెట్, బదిలీ సర్టిఫికేట్, స్టడీ సర్టిఫికేట్, ఎస్సెస్సీ మార్క్స్ మెమో (కౌన్సెలింగ్ సమయంలో సమర్పించాలి)దరఖాస్తు ఫారం కొరకుడైరెక్టర్, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ,8-3- 222, మధురానగర్,సారధి స్టూడియో దగ్గర,యూసఫ్ గూడ, అమీర్ పేట, హైదరాబాద్ సంప్రదించాలని, పూర్తి చేసిన దరఖాస్తు ఫారంను ధృవీకరణ పత్రాలతో జత చేసి, మే 25 వ 2026 సాయంత్రం గం 4.00 లోగా సమర్పించాలని, మరిన్ని వివరాలకు, దరఖాస్తు ఫారం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం హనుమకొండ జిల్లా జి1, జి2 లలో సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి ఎం విశ్వజ తెలియచేసారు.జిల్లా సంక్షేమ అధికారి, మహిళలు,పిల్లలు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, హనుమకొండ జిల్లా.

## అరుదైన ఈసోఫేగస్ వ్యాధితో బాధపడుతున్న 12 ఏళ్ల బాలుడికి యశోదా ఆసుపత్రిలో అత్యాధునిక చికిత్స

- కేసు తాలూకు వివరాలు మీడియాకు వెల్లడించిన ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ కిషన్
- ఇతర ఆసుపత్రులతో పోలిస్తే తమ వద్ద అత్యాధునిక వైద్య చికిత్సలు ఉన్నాయని వెల్లడి



మహబూబ్ నగర్ ఏప్రిల్ ఒకటి (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)అత్యాధునిక వైద్య సాంకేతికత, అనుభవజ్ఞులైన బహుళ వైద్య నిపుణుల సమన్వయం కలిసివచ్చి, అరుదైన మరియు క్లిష్టమైన ఈసోఫేగస్ వ్యాధి ఆకలేషియా కార్డియాతో బాధపడుతున్న మహబూబ్ నగర్ రూరల్ మండలం కోడూరు కు చెందిన మంగరి వంశీకృష్ణ 12 ఏళ్ల బాలుడికి యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్పేట్లో విజయవంతమైన చికిత్స అందించామన్నారు. సమయానికి గుర్తించి చికిత్స అందించకపోతే ఈ వ్యాధి ఆహారం మింగడంలో తీవ్రమైన ఇబ్బందులు, గణనీయమైన బరువు తగ్గడం, ఏషికాహార లోపం వంటి సమస్యలకు దారి తీసే ప్రమాదం ఉంటుందన్నారు.వైద్య రంగంలో ఉన్నత ప్రమాణాలను ప్రతిబింబిస్తూ యశోదా హాస్పిటల్స్ వైద్య బృందం ఒక క్లిష్టమైన కేసును సమర్థవంతంగా నిర్వహించింది. ఆహారం మింగడంలో ఇబ్బంది (డిస్ఫాజియా) మరియు క్రమంగా బరువు తగ్గడం సమస్యలతో వచ్చిన 12 ఏళ్ల బాలుడి పరిస్థితిని సీరియస్గా పరిగణించి, నిపుణులు సమగ్ర మరియు పద్ధతి ప్రకారం నిర్ధారణ ప్రక్రియను ప్రారంభించామన్నారు.రోగికి యూపర్ ఐ ఎండోస్కోపీ,బేరియం స్వాలో మరియు హై-రిజల్యూషన్ ఈనిఫిజియల్ మానోమెట్రీ వంటి అత్యాధునిక పరీక్షలు నిర్వహించారు.ఈ పరీక్షల ద్వారా టైప్-1 ఆకలేషియా కార్డియాగా నిర్ధారణ అయింది. ఈ వ్యాధిలో ఆహారం కడుపులోకి వెళ్లే మార్గంలోని కింది ఈసోఫేజియల్ స్పింక్టర్ సరిగా సడలకపోవడం వల్ల ఆహారం దిగడం కష్టమవుతుంది. కచ్చితత్వం మరియు మినిమల్ ఇన్వేసివ్ చికిత్సకు ప్రాధాన్యం ఇస్తూ, యశోదా హాస్పిటల్స్ గ్యాస్ట్రోఎంటరాలజీ నిపుణుల బృందం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన అత్యాధునిక ూాజువీ (గ్రవతీశీతీఱశ్రీ జుఅసశింఎశీజూఱఛ వీఅశీశీఎం) విధానాన్ని ఎంపిక చేసింది. ఈ అదునాతన ఎండోస్కోపిక్ చికిత్సను అత్యున్నత నైపుణ్యంతో విజయవంతంగా నిర్వహించామన్నారు. కేసు వివరాలను ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ కిషన్, వీఆర్వోలు వాసు కిరణ్ రెడ్డి రామాంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చేయూత అందిస్తుంది

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రభుత్వం మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక అభివృద్ధికి చేయూత అందిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం పెర్కపల్లి గ్రామ రైతు వేదికలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమానికి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్,అలీప్ సంస్థ ప్రతినిధులతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ప్రభుత్వం మహిళల సంక్షేమంతో పాటు వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు.రాష్ట్రంలో రాంప్ ప్రాజెక్టు క్రింద స్వయం సహాయక సంఘాలు,స్టార్టప్ లను ఎంఎస్ఎంఈ లుగా మార్చి అభివృద్ధి పథంలో నడిపించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.మహిళల సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించి మహిళలకు లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు.అదేవిధంగా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు వివిధ వ్యాపారాలు చేసేందుకు గాను రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.ఈ క్రమంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ అందించి స్వయం ఉపాధి పొందేలా తోడ్పాటు అందించనున్నామని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెంది కుటుంబ



పోషణకు కృషి చేయాలని తెలిపారు.ఎంచుకున్న రంగంలో రాణించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని తెలిపారు.అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలల అభివృద్ధి కొరకు చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు విద్యార్థుల దుస్తుల తయారీకి అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో అందించారని తెలిపారు.ఎంఎస్ఎంఈ కార్యక్రమంలో భాగంగా సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహకంలో భాగంగా రాంప్ పథకంలో ఎంఎస్ఎంఈ,గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ,అలీప్ సంయుక్తంగా రాష్ట్రంలోని మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి చేస్తున్నాయని తెలిపారు.1వేయి 500 స్వయం సహాయక సంఘాల మహిళలు,మహిళల నేతృత్వంలో ఉన్న 500అంకుర సంస్థల అభ్యున్నతి సాధించాలనే సంకల్పంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ క్రమంలో పరిశ్రమల నిర్వహణ,ఉత్పత్తుల మార్కెటింగ్,నైపుణ్యాభివృద్ధి శిక్షణ 15రోజుల పాటు అందించనున్నామని ఈ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.వఅఎ

## నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిలకు జాతీయ స్థాయిలో స్కోచ్ అవార్డ్, మహిళల రక్షణలో ఘన కృషి : కూచాడి శ్రీహరిరావు




నిర్మల్ జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్) . ఏప్రిల్ 1.నిర్మల్: రాష్ట్రంలోనే మొదటిసారిగా ‘నారిశక్తి’ (పోలీస్ అక్క) కార్యక్రమానికి శ్రీకారం చుట్టి, మహిళల భద్రతను కాపాడటంలో ప్రతిష్టాత్మక సేవలు అందించిన నిర్మల్ జిల్లా పోలీస్ యస్. పి. జానకి షర్మిలకు జాతీయ స్థాయిలో స్కోచ్ అవార్డ్ లభించడం ఎంతో సంతోషకరమని కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జ్ కూచాడి శ్రీహరిరావు తెలిపారు.ఈ సందర్భంలో అవార్డ్ గ్రహీతను క్యాంపు కార్యాలయంలో శాలువాతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు. శాంతి, భద్రతల పరిరక్షణలో పోలీసుల కృషిని ప్రశంసిస్తూ, నిర్మల్ జిల్లా పేరు రాష్ట్రస్థాయిలో గర్వప్రదంగా నిలిచేలా కొనసాగించాలని ఆకాంక్షించారు.యస్. పి. జానకి షర్మిలను సన్మానించిన వారిలో నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటి అధికార ప్రతినిధి కొట్టె శేఖర్ గార్లు ఉన్నారు.ఈ ఘనత స్థానికులకు గర్వాన్నిచ్చేలా, మహిళా భద్రతకు మరింత ఉత్సాహం కలిగించే సంఘటనగా నిలిచింది.

## ఆధునిక యంత్రాలతో వ్యవసాయ పనులు సులువు

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్). ఏప్రిల్.1 వ్యవసాయ పనుల్లో ఆధునిక యంత్రాల వాడకం వల్ల వ్యవసాయ పనులు సులభతరం అవుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం కలెక్టరేట్ ప్రాంగణంలో, సారంగాపూర్ మండలం కౌట్ల (బి) రైతు సంఘానికి 3 లక్షల 85 వేల సబ్సిడీతో మంజూరైన డ్రోన్, పనిముట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ పనుల్లో ఆధునిక వ్యవసాయ పనిముట్లు భాగస్వామ్యం చేయడం వల్ల రైతులు ఎంతో లాభం పొందుతారని, పనులు అన్ని తక్కువ కాలంలో, తక్కువ శ్రమతో పూర్తవుతాయని పేర్కొన్నారు. దీనివల్ల రైతుకు సమయం, డబ్బు ఆదా అవుతాయని అన్నారు. మరింతమంది రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, ఇతర అధికారులు, రైతులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ అభివృద్ధి,మహిళల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ...

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రభుత్వం విద్యా,వైద్య రంగాలను అభివృద్ధి పరుస్తు,మహిళల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బెల్లంపల్లి మండల



కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం సందర్శించి పాఠశాల అభివృద్ధి పనులు,తరగతి గదులు,మూత్రశాలలు,పాఠశాల పరిసరాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు అన్ని ప్రభుత్వ పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక ఆహారం,శుద్ధమైన త్రాగునీటిని అందించాలని,విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన చేయాలని,తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.తరగతి గదిలో విద్యార్థులను పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను ఆయన స్వయంగా



పరిశీలించారు.అనంతరం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ తో కలిసి రిజిస్టర్లు,రికార్డులను పరిశీలించారు.రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని,ఆ ప్రక్రియ వేగవంతం చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అధికారులు,సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని,వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.కార్యాలయ హాజరు పట్టిక పరిశీలించి సమయపాలన పాటించని11మందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు,ఆసుపత్రిలోని వార్డులు,మందుల నిల్వలు,రిజిస్టర్లను పరిశీలించారు.ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,అవసరమైన మందుల నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని,పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.వైద్యులు,సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని తెలిపారు.అనంతరం మండలంలోని బట్వాన్పల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని సందర్శించి వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు.ప్రభుత్వం చేపట్టిన 99రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 15రోజుల కార్యచరణలో భాగంగా వైద్య శిబిరం నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.శిబిరానికి వచ్చే ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్య సేవలు అందించాలని,అవసరమైన మందులు ఉచితంగా అందించాలని తెలిపారు.

## జిల్లా మహిళా సంఘాలకు అవార్డులు లభించడం గర్వకారణం

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్). ఏప్రిల్ 1. జిల్లా మహిళా సంఘాలకు ఇటీవలి రాష్ట్ర స్థాయి అవార్డులు లభించినందుకు కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కలెక్టర్ ను ఆ శాఖ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులను, సిబ్బందిని శాలువాలతో సన్మానించి, అభినందించారు. అధికారులు, సిబ్బంది చేసిన కృషి గొప్పదని హర్షం వ్యక్తం చేశారు. ముమ్మందు రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ, జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నడపాలని అన్నారు. అవార్డులు సాధించేలా ప్రోత్సహించినందుకు కలెక్టర్ కు అధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\